తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 102, పేజీలు : 12 వెల : 6.50





శుక్రవారం కావలిలో జరిగిన సిఎం బహిరంగసభకు హాజరైన ప్రజానీకం

# చుక్కల భూములకు శాశ్వత విముక్తి

≫ చేశారు. కావలి ట్రంకురోడ్డు ఆధునీకరణకు ఇప్పటికే 56 కోట్లు నిధులు మంజూరు చేయడం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. మరో 15 కోట్ల రూపాయలు కావాలని ప్రతాపన్న కోరడంతో ఈ నిధులు కూడా మంజూరు చేస్తున్నానని తెలిపారు. తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో కావలి 16వ వార్డులో ఆనాడు నిర్మించిన ఇందిరమ్మ కాలనీలకు అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు కల్పించేందుకు మరో 80కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నానన్నారు. ఈ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని సిఎం చెప్పారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధ్యక్ష వహిస్తూ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సభలో మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ధర్మాన ప్రసాదరావు, అంబటి రాంబాబు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు, ప్రకాశంజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్లు ఆనం అరుణమ్మ, బూచేపల్లి వెంకాయమ్మ, శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణచక్రవరి, తూమాటి మాధవరావు, మేరిగ మురళీధర్, చంద్రశేఖర్‌రెడ్డి, శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, కిలివేటి సంజీవయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డిలు పాల్గొన్నారు. కావలి పట్టణ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో హెలికాప్టర్ నుంచి ఉదయం 11 గంటలకు సిఎం దిగారు. నేతలు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. తిరిగి సిఎం 2.18 గంటకు హెలికాప్టర్‌లో తాడేపల్లికి వెళ్లారు.

# ప్రపంచ ఆహార భాండాగారం భారత్

≫న్నారు. తమవిభాగాలలో ప్రతిభ కనబరచిన డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, విద్యార్థులకు అవార్డులు, బంగారు పతకాలను గవర్నర్ అందించారు. స్నాతకోత్సవంలో డిగ్రీలు పొందిన విద్యార్థులందరినీ ఛాన్సలర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ యస్.అబ్దుల్ నజీర్ అభినందించారు. ఉద్యానరంగాన్ని కెరియర్‌గా ఎంచుకున్నందుకు వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నీతి అయోగ్ సభ్యుడు, ప్రఖ్యాత వ్యవసాయ ఆర్థిక ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ తొలుత స్నాతకోపన్యాసం చేసారు. హార్టికల్చరల్ విద్యలో ఉత్తమ ఫలితాలు పొంది డిగ్రీలు సాధించిన విద్యార్థులు జాతీయ స్థాయిలో రైతులకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణలుచేయాలని సూచించారు. అన్నిరకాల వాతావరణాలకు తట్టుకునే విధంగా రైతులకు ఉపయోగపడే మేలైన వ్యవసాయ, ఉద్యాన వంగడాలను సృష్టించేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపుఇచ్చారు. యూనివర్శిటీ ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్ మాట్లాడుతూ స్వాగతోపన్యాసం చేసారు. స్నాతకోత్సవానికి విచ్చేసిన ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ యస్.అబ్దుల్ నజీర్, ముఖ్య అతిథి డాక్టర్ రమేష్ చంద్, యూనివర్శిటీ అధికారులకు, బోర్డు ఆఫ్ డైరెక్టర్లుకు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులకు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసారు. విశ్వ విద్యాలయం సాధించిన విజయాలు గర్వకారణమన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు వందన సమర్పణ చేసారు. స్నాతకోత్సవానికి హాజరైన గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

# జన సంక్షేమం కోసం యజ్ఞం

≫ అత్యంత ప్రాధాన్యత నిస్తోందని సీఎం జగన్ ఆయా పీఠాధిపతులకు తెలిపారు. ఆరు రోజుల పాటు మహాయజ్ఞం కొనసాగుతుంది. వైఖానసం. పాంచరాత్రం, శైవం, వైదిక స్మార్తం ఆగమాలతో పాటు ఏర్పాటు చేసిన నాలుగు ప్రధాన యాగశాలల్లో యజ్ఞాలు జరుగుతాయి. ఒక్కొక్క యాగశాలలో 27 కుండాల చొప్పున మొత్తం 108 కుండాలతో రుత్వికులు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొలి రోజు ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు కొనసాగుతాయి. పవిత్ర సప్తనదీ, త్రి సముద్ర జలాలతో నిండిన కలశాలలో విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. ఆరు రోజుల పాటు 1008 మంది మహా విష్ణు సహస్రనామ పారయణం నిర్వహిస్తారు. ఈ మహా క్రతువుకోసం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తన సతీమణి సాధని కుమారితో కలిసి యజ్ఞకంకణధారణను స్వీకరించారు. ఆయన సతీసమేతంగా ప్రతి క్రతువులోను పాల్గొంటారు. సనాతన సంప్రదాయం ఆయా క్రతువుల నిర్వహణ తదితరంశాలను వివరిస్తూ యాగశాల ప్రాంగణానికి సమీపంలో కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠాదిపతులు పరమహంస పరివ్రాజకాచార్యులు, సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి. తిరుపతి శ్రీశక్తి పీఠాధీశ్వరులు రమ్యానంద భారతీ మహాస్వామి అనుగ్రహ భాషణం ఉంటుంది. సాయంత్ర 6గంటలకు భూమాత స్తోత్ర పారాయణం, మృత్స్ంగ్రహణం, అంకురారోహణం, అగ్ని ప్రతిష్ట జరుగుతాయి. మరో వైపు సాయంత్రం 5.30గంటల నుంచి 6.30 గంటల నుంచి 7.30గంటల ఆముక్త మాల్యద, శ్రీగోదారంగనాథుల కల్యాణం కూచిపూడి నృత్య రూపకాన్ని ప్రదర్శిస్తారు. రాత్రి 7.30గంటల నుంచి 9 గంటల వరకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తారు. ఈ మహా యజ్ఞం తొలిరోజున శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి, 13న ద్వారకా తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి, 14న అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామి, 15న శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి, 16న శ్రీవరాహలక్ష్మి నరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు జరుగుతాయి. 17వ తేదిన చివరి రోజు సీఎం జగన్ చేతుల మీదుగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర, పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర అన్వయంతో మహా పూర్ణాహుతి యజ్ఞ కార్యక్రమాలు ముగుస్తాయి. రాజ శ్యామలయాగం కారణంగా ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ప్రభుత్వం భారీగా బందోబస్తు ఏర్పాటు చేసారు. రోజుకు 10వేల మంది వరకు ఈ యాగానికి హాజరవుతారని భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా భక్తుల సౌకర్యార్థం, యజ్ఞ కార్యక్రమాలను భక్తులు వీక్షించేలా ఉమ్మడి యాగశాలలు చుట్టూ నాలుగు క్యూలైన్లు ఏర్పాటు చేసారు. యాగ కార్యక్రమాలను వీక్షిస్తునే ఆ యజ్ఞశాల చుట్టూ ప్రదక్షిణ చేసేలా వీటిని తీర్చిదిద్దారు. వాటిలో ఒకటి వీఐపీల కోసం కేటాయించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల ఆధ్వర్యంలో భక్తులకు రోజుకు ఒక ఆలయం చొప్పున ప్రసాదాలు పంపిణీ చేపడుతున్నాయి. తొలి రోజు విజయవాడ దుర్గగుడి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోరా, చక్రపొంగలి పంపిణీ చేస్తారు. అష్టోత్తర శత కుండాత్మక చండీ. రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం జరుగుతున్న క్రీడా మైదాన ప్రాంతం వేదమంత్ర ఘోషలతో మారు మ్రోగుతుంది. యాగశాల సందర్శనంతో సమస్త పాపాలు ప్రక్షాళనమవుతాయని, ఇతి బాధలు తొలుగుతాయనే నమ్మకం తో భక్తులు భారీగానే తరలివస్తున్నారు. మైదాన ప్రాంతంలో భక్తులను ఆధ్యాత్మిక, తాత్వికాలోచనలు కలిగించే పలు ఇతర కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అమ్మవారల, బేతాళ వేషధారణలో సంప్రదాయక సాంస్కృతిక కళాకారులు ఈ ప్రాంగణంలో కన్పించి, కనువిందు చేస్తున్నారు. తొలి రోజు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, మహాపండితులు ఈ కార్యక్రమానికి తొలి రోజు హాజరయ్యారు. ఈ యాగశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై సాయంత్రం 5.30గంటల నుంచి 6.30 గంటల వరకు తాత్వికులు చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవచనాలు చేస్తారు. యాగం సందర్భంగా విజయవాడతంటా ఆధ్మాతిక శోభ కన్పిస్తోంది.

# ఓట్లు వేయండి..సిఎం అవుతా

≫ చంపేస్తున్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న వైకాంగ్రెస్ పార్టీని గద్దె దించేయాల్సిందేనన్నారు. అనుకూల, ప్రతికూల పరిస్థితులను తట్టుకున్న వారే నాయకులన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను సీఎం చేసేందుకు జనసేన లేదన్నారు. మనకు ఎంతబలం ఉందో బేరీజు వేసుకోవాలన్నారు. 134స్థానాల్లో పోటీ చేస్తే, కనీసం 40 గెలిచినా సీఎం అయ్యే వాళ్ళమని పవన్ పునరుద్ఘాటించారు. రాజకీయాల్లో వ్యూహాలు మాత్రమే ఉంటాయన్నారు. బేషజాలు ఉండవన్నారు. వ్యూహాలు నాకువదిలి పార్టీ బాధ్యతలు మీరు తీసుకోండన్నారు. జూన్ నుంచికార్యాచరణ రూపొందించిముందుకెళ్థామన్నారు. వచ్చేఎన్నికల్లో కచ్చితంగా జనసేన, తెలుగుదేశం, బిజెపిల పొత్తు ఉంటుందన్నారు. ఏం చేసినా చెప్పి చేసానన్నారు. మొదటి అడుగు వైకాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి తప్పించడమన్నారు. పొత్తు కచ్చితమనేది ప్రకటించానన్నారు. ఇంకా ఆ స్థాయిలో చర్చలు జరుగలేదన్నారు. విధి విధానాలను ఇంకా ప్రకటించలేదన్నారు. పొత్తుపై కొలిక్కి వచ్చాక ప్రజలు మధ్య ఒప్పందం చేసుకుంటామన్నారు. నాయకులు అవ్వాలంటే వ్యూహమే కావాలన్నారు. అది తాను అమలు చేస్తానన్నారు. జగన్ మరో సారి సీఎం అయితే ఏపీ కొలుకోలేదన్నారు. పొత్తుల ప్రభుత్వాన్ని గద్దెను ఎక్కిన తరువాత బలాబలాలను చూసి సీఎం అభ్యర్ధిని నిర్ణయించుకోవాలన్నారు.



శుక్రవారం విజయవాడలో మహాయజ్ఞం ప్రారంభంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం జగన్

# కర్ణాటక ఫలితాలపై తెలంగాణ నేతల్లో ఉత్కంఠ

## మెజారిటీ వస్తే సరే, లేకున్నా అధికారం...

## బి ప్లాన్‌పై బిజెపి,కాంగ్రెస్ సిద్దమవుతున్నవేళ

## కింగ్ మేకర్ కాదు కింగే అంటున్న జెడిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే12:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడుతున్న వేళ...తెలంగాణలో రాజకీయ పరిణామాలపైన చర్చలు ఊపందుకున్నాయి. కర్ణాటక గెలుపోటములపై ఎవరి లెక్కలు వారేసుకుంటున్నారు. ఎక్కువ శాతం ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపగా, మరికొన్ని హంగ్ వస్తుందని తేల్చేశాయి. వీటి వల్ల ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో గందరగోళం నెలకొంది. అక్కడ ఫలితాలు ఎలా ఉన్నా... ఆ ప్రభావం రాష్ట్ర రాజకీయాలపైన ప్రభావితం చూపుతుందనే చర్చ జరుగుతోంది. సాధారణంగా ఏ రాష్ట్ర రాజకీయాలు ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితమవుతాయి. కానీ తెలంగాణలో ఈ ఏడాది చివరలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటం ఒక కారణమైతే, పొరుగునే ఉన్న కర్ణాటకలో తెలుగు ఓటర్లు ఫలితాలను శాసించే స్థాయిలో ఉండటం మరో కారణం. కర్ణాటకలో కమలం వికసిస్తే... తమకు కలిసి వస్తుందని తెలంగాణ బిజెపి నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో అక్కడ ఎన్నికలు ముగిసిన వెంటనే... తెలంగాణపైనే తమ తదుపరి గురి పెడుతామని పార్టీ అగ్రనేతలు గత కొంతకాలంగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణాదిన సెకండ్ గేట్ వేగా తెలంగాణ కాబోతోందని, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పలు సందర్భాలలో చెప్పుకొచ్చారు. అయితే రాష్ట్రంలో బిజెపి బలోపేతం చేరికలపైనే ఆధారపడి ఉందని, కర్ణాటకలోకమలం గెలిస్తే చేరికలు సైతం ఊపందుకుంటాయని తెలంగాణ నాయకత్వం భావిస్తోంది. ఇప్పటికే అనేక మంది నేతలతో చర్చలు జరిపిన కాషాయదళం... ఇప్పుడు ఈఫలితాలపైనే...వీరందరి రాక ఆధారపడి ఉందని చెబుతున్నారు. కర్ణాటకలో బిజెపి అధికార పగ్గాలు చేపడితే... నేతలంతా పార్టీలో చేరేందుకు క్యూ కడతారని యోచిస్తున్నారు. అక్కడ కమలం అధికారంలోకి వస్తే ఇక్కడ కాంగ్రెస్‌కు గడ్డు పరిస్థితులు ఎదురుకావడం ఖాయమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇక బిజెపి కర్ణాటకలో ఓడిపోతే ఏంటి పరిస్థితి అన్న దానిపైనా రాష్ట్ర నాయకుల్లో చర్చ జరుగుతోంది. అక్కడ హంగ్ వచ్చినా... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా తెలంగాణలో బిజెపి వేగం తగ్గే అవకాశం ఉంటుందని అంచనా. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే కొద్దిరోజుల పాటు రాష్ట్ర బిజెపిలోకి చేరికలు ఆగిపోయే పరిస్థితి ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఆ ప్రభావం ఎక్కువ రోజులు ఏమీ ఉండదని, రెండు,మూడు నెలల పాటు పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దత నెలకొంటుందని చెబుతున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నందున రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటికి తిరిగి పుంజుకునేందుకు అవకాశం ఉంటుందని కమలనాథులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపడితే... రాష్ట్రంలో హస్తం పార్టీ కొంత మేరకు బలోపేతం అయ్యే అవకాశం ఉందని, పార్టీని వీడే వారి సంఖ్య తగ్గుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవేళ హంగ్ వస్తే జెడిఎస్ కీలకం కానుంది. ఈ సందర్భంగా ప్లాన్ బీని బిజెపి ప్రయోగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కర్నాటకలో ఎవరు అధికారంలోకి రానున్నారనే విషయం కొద్ది గంటల్లో తేలిపోనుండగా, అన్ని పార్టీలు తమదైన వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. ఫలితం తమకు అనుకూలంగా వస్తే ఏం చేయాలి? ప్రతికూలంగా వస్తేఏం చేయాలో ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాయి. మెజారిటీ తమకే వస్తుందని కాంగ్రెస్ విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, కింగ్ మేకర్ కాదు కింగ్ అవ్వాలని జెడిఎస్ ఉవ్విళ్లూరుతోంది. ఇక బిజెపి ప్లాన్స్ ఎప్పటిలాగే అంచనాలకు అందకుండా సాగుతున్నట్లు తెలుస్తోంది.

# జిఒ-1ను కొట్టి వేసిన హైకోర్టు

≫ఏపీహైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై హైకోర్టునే ఏపీ ప్రభుత్వం రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేసేందుకు సిద్ధమగుతున్నట్లు సమాచారం.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:12/05/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:186 | DAY - KUIL SERIES Dr No:186 |
| 1st Prize Rs.100000/- 845214 | 1st Prize Rs.100000/- 247956 |
| 2nd Prize Rs.7000/- 13039 | 2nd Prize Rs.7000/- 45480 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01687 14884 28670 40997 42611 | 12695 16545 31939 43977 58482 |
| 43867 50245 56926 82888 94213 | 61456 64321 74032 93996 98775 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0556 0719 1460 1466 4242 4291 4326 | 0412 1781 3247 5167 5542 7053 7119 |
| 4832 9386 9993 | 7442 9252 9897 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0168 1896 3705 5651 5889 5939 6005 | 0972 1681 1940 4973 5741 5880 6522 |
| 6157 6897 6988 | 7756 8052 9422 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1541 2562 3967 5698 7281 8868 | 0053 1624 3431 4651 6076 7385 9418 |
| 0074 1584 2655 4107 5746 7506 9066 | 0151 1714 3473 4760 6308 7597 9427 |
| 0230 1619 2714 4115 5849 7507 9210 | 0215 1937 3491 4824 6473 7666 9508 |
| 0248 1706 2745 4295 5863 7521 9352 | 0256 2060 3535 4853 6570 7883 9549 |
| 0297 1790 2809 4395 6153 7543 9412 | 0300 2067 3819 4986 6605 8028 9573 |
| 0306 1805 2836 4510 6385 7680 9446 | 0447 2525 3921 5058 6690 8112 9580 |
| 0536 1865 3303 4600 6567 7932 9546 | 0562 2549 3933 5176 6712 8119 9585 |
| 0576 2023 3350 4684 6632 7962 9615 | 0584 2578 4197 5253 6754 8221 9634 |
| 0653 2084 3365 4704 6634 7981 9711 | 0793 2673 4270 5361 6896 8498 9891 |
| 0694 2174 3502 4712 6703 8242 9715 | 0959 2816 4338 5499 7011 8629 9941 |
| 0807 2225 3531 5082 6785 8395 | 0977 2937 4360 5667 7245 8812 |
| 0834 2326 3696 5243 6843 8408 | 1435 3067 4432 5714 7257 8997 |
| 0901 2347 3733 5384 6856 8652 | 1489 3166 4469 5796 7318 9020 |
| 1348 2352 3857 5535 7089 8658 | 1491 3172 4479 6008 7360 9239 |
| 1383 2536 3924 5609 7142 8706 | 1577 3202 4503 6017 7379 9375 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:12/05/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:186 | DAY - DEAR SERIES Dr No:186 |
| 1st Prize Rs.100000/- 329528 | 1st Prize Rs.100000/- 115835 |
| 2nd Prize Rs.7000/- 25206 | 2nd Prize Rs.7000/- 71419 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07743 08973 12408 15771 32555 | 14944 14984 21453 33666 44167 |
| 36149 37663 37963 65987 86413 | 55003 72831 82547 88153 92506 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3719 3942 4052 4127 4676 5018 5124 | 1317 1529 1606 2660 2699 3209 4013 |
| 6649 7934 8557 | 4354 5127 7915 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0880 1245 1646 2931 3391 3544 5386 | 0176 0484 0801 4062 6488 7610 8891 |
| 7295 8789 9559 | 9093 9409 9933 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1361 2423 3872 5957 7375 8873 | 0140 1863 3269 4327 5291 6843 9061 |
| 0125 1374 2493 3939 5967 7541 8971 | 0195 2102 3297 4343 5312 7002 9313 |
| 0184 1428 2585 4122 6161 7569 9017 | 0370 2249 3318 4557 5322 7006 9330 |
| 0225 1432 2788 4236 6288 7582 9051 | 0578 2271 3354 4608 5477 7319 9363 |
| 0312 1433 2830 4361 6294 7647 9186 | 0752 2480 3543 4616 5533 7547 9398 |
| 0494 1443 2883 4451 6404 7666 9392 | 0838 2575 3552 4642 5739 7564 9560 |
| 0536 1471 3000 4773 6522 7783 9393 | 0938 2622 3554 4660 5777 7879 9648 |
| 0709 1585 3088 4792 6590 7856 9849 | 0939 2664 3879 4702 5890 7890 9805 |
| 0787 1658 3325 4870 6630 7904 9873 | 1072 2676 4079 4787 5938 7948 9819 |
| 0953 1710 3428 4959 6673 8542 9877 | 1140 2696 4201 4842 5994 8058 9901 |
| 0995 1914 3460 4985 6723 8582 | 1276 2703 4235 4884 6217 8136 |
| 1071 2147 3562 4995 6813 8717 | 1279 2844 4249 4991 6228 8187 |
| 1136 2151 3618 5014 6903 8755 | 1345 2942 4281 5102 6389 8215 |
| 1209 2166 3713 5331 6962 8818 | 1614 3032 4282 5114 6504 8705 |
| 1266 2390 3752 5445 7267 8866 | 1749 3135 4295 5180 6755 8910 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:12/05/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:186 | DAY - VAIRAM SERIES Dr No:45 |
| 1st Prize Rs.100000/- 541263 | 1st Prize Rs.50000/- 173487 |
| 2nd Prize Rs.7000/- 57828 | 2nd Prize Rs.7000/- 13219 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08786 27448 46087 46190 47117 | 01824 14195 19659 30633 30650 |
| 54517 61661 83350 97360 99943 | 34022 39078 63159 68225 88666 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0053 0489 1129 1227 2077 2488 3669 | 0109 0142 0247 2713 2839 4169 6699 |
| 3835 5551 8314 | 7625 7844 9394 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1175 1199 3267 5034 5840 6917 7909 | 0470 0954 0955 3068 3234 4344 4964 |
| 8053 8667 9663 | 6663 7639 8117 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0167 1081 2943 4694 6409 7816 9416 | 0024 2213 3421 4899 6867 7927 9225 |
| 0202 1160 2956 4696 6498 7826 9423 | 0051 2286 3453 4943 6893 7942 9252 |
| 0329 1349 3040 4738 6609 7905 9617 | 0186 2318 3484 5006 7164 7994 9282 |
| 0346 1575 3096 4797 6657 7944 9636 | 0296 2345 3532 5020 7198 8047 9317 |
| 0388 1699 3184 4881 6663 8128 9677 | 0397 2499 3793 5041 7210 8433 9578 |
| 0431 1937 3459 5095 6885 8198 9770 | 0455 2819 3869 5414 7239 8448 9605 |
| 0488 2063 3463 5397 7041 8286 9775 | 0558 2876 3886 5425 7351 8506 9607 |
| 0497 2087 3495 5416 7071 8396 9791 | 0959 2907 3892 5659 7596 8511 9649 |
| 0566 2386 3651 5435 7073 8399 9806 | 1164 3084 3918 5666 7634 8522 9762 |
| 0575 2403 3746 5455 7116 8727 9927 | 1267 3168 3936 5834 7643 8583 9785 |
| 0590 2595 3847 5486 7342 9203 | 1532 3254 3948 6029 7746 8731 |
| 0688 2652 3881 5546 7372 9205 | 1562 3261 3987 6274 7764 8899 |
| 0900 2768 3999 5793 7513 9277 | 1574 3318 4153 6400 7776 8921 |
| 0907 2870 4241 6100 7639 9309 | 2110 3333 4330 6482 7787 8959 |
| 0979 2901 4263 6184 7802 9381 | 2122 3343 4533 6608 7893 9095 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:12/05/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:186 | DAY - MANI SERIES Dr No:45 |
| 1st Prize Rs.50000/- 866426 | 1st Prize Rs.50000/- 781918 |
| 2nd Prize Rs.7000/- 84031 | 2nd Prize Rs.7000/- 35333 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09467 10105 19680 35472 37171 | 14461 18741 32700 39427 46205 |
| 53637 69201 72542 78167 83568 | 59563 79071 91298 91645 98558 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2395 2664 4110 4931 5377 6112 6770 | 0316 1591 4009 4507 4794 5510 6591 |
| 6794 7412 7433 | 7239 8626 8672 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0007 0786 2166 3520 4657 5930 6595 | 1745 4104 4271 6715 6755 6900 7630 |
| 7739 8664 9559 | 8584 8798 8947 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0159 1545 2630 3934 5825 6877 8689 | 0025 1073 2809 3883 5331 6844 8004 |
| 0353 1568 2729 4114 6064 7047 8987 | 0057 1087 2861 3995 5355 6884 8255 |
| 0484 1670 2815 4362 6103 7146 9216 | 0135 1543 2907 4126 5544 7032 8300 |
| 0766 1700 2922 4611 6117 7225 9308 | 0330 1580 2922 4147 5771 7074 8530 |
| 0960 1713 3027 4635 6276 7273 9427 | 0401 1595 2951 4266 5835 7131 8806 |
| 1069 1720 3070 4975 6391 7274 9620 | 0402 1641 2958 4328 5843 7255 9119 |
| 1187 1723 3326 5089 6447 7706 9622 | 0418 1761 3000 4606 5973 7321 9238 |
| 1192 1989 3500 5138 6573 7862 9830 | 0442 1780 3172 4639 5982 7432 9273 |
| 1206 1990 3724 5151 6575 7905 9904 | 0491 2014 3274 4834 5997 7458 9729 |
| 1318 2098 3738 5308 6607 8174 9948 | 0517 2318 3310 4862 6246 7483 9897 |
| 1336 2110 3773 5395 6642 8176 | 0706 2338 3689 4914 6329 7604 |
| 1401 2182 3784 5562 6667 8219 | 0819 2460 3737 5004 6455 7663 |
| 1422 2412 3795 5658 6692 8375 | 0848 2585 3740 5105 6519 7680 |
| 1476 2439 3910 5711 6752 8501 | 0858 2596 3766 5213 6690 7851 |
| 1515 2490 3915 5808 6845 8521 | 0966 2661 3843 5261 6795 7945 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:12/05/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:186 | DAY - VISHNU SERIES Dr No:186 |
| 1st Prize Rs.50000/- 743728 | 1st Prize Rs.50000/- 945124 |
| 2nd Prize Rs.7000/- 34344 | 2nd Prize Rs.7000/- 35819 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 35342 47048 53278 57188 66181 | 01954 18731 22738 34672 46354 |
| 74763 89210 94217 95962 96786 | 52624 72469 77629 88205 96630 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0219 2820 2829 5421 5632 5641 8116 | 1645 1983 2191 2557 4741 6611 7545 |
| 8603 9158 9212 | 7725 7936 8532 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1291 2392 2809 3833 3961 5268 5408 | 1418 1834 2583 4086 4692 4979 6079 |
| 6384 8169 8618 | 7041 8904 9055 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0530 1908 3653 5068 6780 7895 9514 | 0031 1699 2881 4467 5987 7057 8784 |
| 0559 1911 3690 5086 6828 7900 9552 | 0129 1729 2991 4703 6098 7136 8803 |
| 0646 1920 3822 5104 6867 7994 9562 | 0269 1835 3016 4707 6255 7279 8946 |
| 1057 2178 3847 5359 7024 8027 9591 | 0616 1847 3140 4880 6407 7281 9065 |
| 1068 2290 3937 5548 7205 8296 9639 | 0620 1849 3143 5085 6489 7283 9199 |
| 1351 2413 3992 5571 7208 8351 9752 | 0776 2168 3456 5173 6572 7307 9281 |
| 1355 2485 4117 5640 7301 8520 9800 | 0790 2230 3750 5230 6579 7467 9440 |
| 1390 2674 4282 5829 7361 8747 9910 | 0791 2459 3825 5259 6624 7692 9480 |
| 1426 2933 4295 5922 7375 8892 9987 | 0851 2534 3828 5274 6681 8023 9831 |
| 1513 3063 4466 6031 7384 8999 9995 | 0861 2566 3868 5300 6682 8095 9927 |
| 1523 3104 4606 6117 7421 9137 | 1142 2660 4071 5380 6688 8202 |
| 1545 3228 4681 6146 7456 9341 | 1245 2665 4148 5452 6738 8249 |
| 1577 3255 4760 6209 7777 9378 | 1425 2721 4244 5541 6761 8371 |
| 1785 3333 4853 6403 7835 9391 | 1428 2825 4394 5556 6931 8514 |
| 1885 3574 4973 6472 7844 9500 | 1534 2833 4464 5587 6941 8739 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:12/05/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:186 | DAY - LION SERIES Dr No:45 |
| 1st Prize Rs.50000/- 638841 | 1st Prize Rs.50000/- 315918 |
| 2nd Prize Rs.7000/- 51183 | 2nd Prize Rs.7000/- 59713 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16606 27101 27519 38116 49247 | 15523 26539 37739 48188 59158 |
| 51914 62705 73310 84690 95436 | 61956 72611 83665 94242 94872 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0363 1346 1987 2702 3850 5303 6228 | 0260 0637 1082 3204 4936 5623 7607 |
| 6562 6629 7743 | 8578 9049 9435 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0249 1696 2195 2801 2955 3361 4042 | 0500 3043 3329 3740 3809 4291 4593 |
| 5284 6715 7266 | 6819 7966 8416 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 1347 3111 4954 6114 7272 8445 | 0011 1523 2920 4455 6170 8176 9421 |
| 0216 1447 3133 5098 6138 7318 8539 | 0071 1752 3037 4494 6604 8325 9429 |
| 0359 1459 3440 5132 6142 7354 8540 | 0144 1820 3046 4689 6642 8559 9519 |
| 0388 1835 3537 5197 6244 7415 9026 | 0251 1822 3124 4960 6678 8630 9599 |
| 0415 1984 3628 5391 6267 7665 9082 | 0521 1858 3149 5122 6681 8721 9614 |
| 0479 2015 4004 5473 6336 7794 9186 | 0567 1939 3185 5184 6735 8735 9615 |
| 0737 2062 4074 5479 6370 7884 9225 | 0671 2065 3259 5243 6967 8886 9654 |
| 0927 2074 4089 5675 6508 7977 9281 | 0754 2215 3378 5259 6978 8917 9705 |
| 0961 2236 4140 5754 6642 8076 9353 | 0758 2242 3438 5343 6989 8920 9741 |
| 0992 2274 4177 5767 6674 8101 9607 | 0770 2248 3586 5432 7091 9113 9865 |
| 1006 2403 4305 5820 6703 8134 | 1006 2375 3835 5498 7529 9233 |
| 1033 2490 4603 5880 6787 8355 | 1009 2672 3870 5592 7636 9247 |
| 1049 2503 4619 5957 7127 8383 | 1066 2736 3972 5608 7824 9339 |
| 1103 2644 4850 5991 7205 8392 | 1178 2783 4059 5618 7835 9350 |
| 1193 2856 4863 6006 7229 8422 | 1248 2880 4203 6038 8023 9391 |

# వివేకా లేఖకు నిన్ హైడ్రేట్ పరీక్షకు సిబిఐ కసరత్తులు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీమంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక ప్రక్రియ నిర్వహించేందుకు సిబిఐ సన్నద్దమవుతోంది. హత్యకు ముందు వివేకానంద రెడ్డి రాసినట్లుగా వున్న లేఖపై ఎవరెవరి వేలి ముద్రలు వున్నాయో...?గుర్తించేందుకు సిబిఐ కసరత్తులు చేయసాగింది. ఇందుకు సంబంధిం చిన నిన్ హైడ్రేట్ పరీక్ష నిర్వహించేందుకు సిబిఐ సన్నాహాలు మొదలు పెట్టింది. ఇందుకు సంబంధించి అనుమతించాలని కోరుతూ సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై నిందితులు అభిప్రాయాలను తెలపాలని కోర్టు ఆదేశించింది. వివేకానంద రెడ్డి హత్య జరిగిన ఆయన ఇంట్లో లభించిన లేఖను సిబిఐ అధికారులు 2022 ఫిబ్రవరి 11వ తేదీన సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపడం తెలిసిందే. ఇదే సమయంలో దీనిపై రెండు అంశాలపై వివరాలు తెలియచేయాలని కోరడం విదితమే.

# 2 వారాల బెయిల్

≫ణంలో మంగళవారం ఇమ్రాన్‌ఖాన్‌ను పాక్ రేంజర్లు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇమ్రాన్ అరెస్ట్‌కు నిరసనగా ఆయన అభిమానులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ఆయన్ని అరెస్ట్ చేయడం అక్రమమని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన్ని విడుదల చేయాలని ఆదేశించింది. ఇస్లామాబాద్ హైకోర్టును ఆశ్రయించి..అక్కడ జరిగే నిర్ణయానికి అనుగుణంగా వ్యవహరించాల్సిందిగా ఖాన్‌కు సుప్రీంకోర్టు సూచించింది. ఈ క్రమంలోనే హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు మరో కేసులోనూ ఉగ్రవాద నిరోధక కోర్టు మే 23 వరకూ ఖాన్‌కు బెయిల్ ఇచ్చింది.

**హత్యకు కుట్రలు, గుండెపోటు తెప్పించే ఇంజెక్షన్లిచ్చారు**

ఇమ్రాన్‌ఖాన్ విషయంలో జరుగుతున్న పరిణామాలపై ఆయన తరఫు న్యాయవాదులు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అక్కడి ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. జైలులోనే ఖాన్‌ను హత్యగావించడానికి కుట్రలు జరిగాయన్నారు. 'తనను జైలులో నిద్రపోనివ్వట్లేదని ఇమ్రాన్ చెప్పారు. టాయిలెట్, బెడ్ లేని ఒక గదిలో ఆయన్ని ఉంచారు. వాష్‌రూమ్ వాడుకోవడానికి అనుమతించలేదు. చిత్రహింసలు పెట్టారు. నెమ్మదిగా గుండెపోటును ప్రేరేపించే ఆహారం, ఇంజెక్షన్లు ఇచ్చారు. ఛాతిలో అసౌకర్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇక ఇస్లామాబాద్‌లోని పోలీస్ లైన్స్‌కు తీసుకువచ్చిన తర్వాత ఆహారం కూడా ఇవ్వడంలేదు అని ఖాన్ తరఫు న్యాయవాదులు వెల్లడించారు.

# కింగ్ మేకర్ ఎవరో?

≫ అధికారంలోని బిజెపి పక్షం మాత్రం 150 సీట్లకుపైగా సాధిస్తామని చెపుతోంది. మెజార్టీమార్కు 113 స్థానాలు సాధిస్తేనే ఏపార్టీ అయినా నేరుగా సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేసే సత్తా ఉంటుంది. లేనిపక్షంలో జెడిఎస్ పాత్ర ఇపుడు రాష్ట్రంలోమళ్లీ కీలకం అవుతుంది. హంగ్ అసెంబ్లీకి తావులేదని స్పష్టమైన మెజార్టీతో వస్తామని కాంగ్రెస్, బిజెపిలు రెండూకూడా ధీమాతోఉన్నాయి. పోలింగ్‌శాతం కూడా భారీ ఎత్తున నమోదయింది. 73.19 శాతంగా ఉంది. పోలింగ్‌పరంగా త్రిముఖపోటీ ఉందని నిపుణులుసైతం అంచనావేసారు. శనివారం సాయంత్రానికే మొత్తం నియోజకవర్గాలన్నింటా ఫలితాలు వెల్లడించేవిధంగా ఏర్పాట్లుచేసారు. రాష్ట్రవ్యాప్తంగా 36కేంద్రాల్లో ఓట్లలెక్కింపు జరుగుతుంది. ప్రతినియోజకవర్గం వారీగా రౌండ్లవారీగా ఓట్ల లెక్కింపు వివరాలను అందించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లుచేసింది. కర్ణాటకలో మళ్లీ బిజెపి ప్రభుత్వమే ఖాయం అన్న రీతిలో ప్రస్తుత సిఎం బసవరాజ్‌బొమ్మై, యెడియూరప్పలు ధీమాగా ఉన్నారు. ప్రధానిమోడీ నుంచి కేంద్ర మంత్రి అమిత్‌షాసైతం మళ్లీ అధికారం మాదేనని, 150సీట్లకు తగ్గకుండా వస్తాయని వెల్లడించారు. ఇదేక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ వ్యతిరేకత తమకు భారీ మెజార్టీని తెచ్చిపెడుతుందని ఆశిస్తోంది. 40శాతం కమీషన్ల ప్రభుత్వంఅంటూ ఎన్నికల్లోప్రచారంచేసి కొంతమేర ఆదరణను పెంచుకోగలిగిన ప్రధానప్రతిపక్షం రాహుల్‌గాంధీకి గుజరాత్‌కోర్టు శిక్షవిధించిన వైనం కూడా పార్టీపట్ల ప్రజల్లో సానుభూతిని పెంచిందని నిపుణులఅంచనా. అందువల్లనే తమకు 141స్థానాలకు మించి విజయం చేకూరుతుందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని చెపుతున్నారు.

# 'టైఅప్' లేదు.. ఖర్గే

≫ జరపబోమని, భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తున్నట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే చెప్పారు. తాముసాధించే సీట్ల సంఖ్య ఆధారంగా తామే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఖర్గే చెప్పారు. అయితే ఆపరేషన్ లోటస్‌కు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి అధికారం చేపట్టడం అనేది బిజెపికి అలవాటేనని ఖర్గేచెప్పారు. ఫలితాల తర్వాత తాము ఒక నిర్ణయానికి వస్తామని ఆయన చెప్పారు. జెడిఎస్‌తో టైఅప్‌కోసం చర్చలు జరిపామన్నది అవాస్తవమని తాము ఇప్పటివరకూ ఎలాంటి చర్చలుజరపలేద న్నారు. కాంగ్రెస్‌పార్టీకే ఎగ్జిట్‌పోల్ సర్వేలుకూడా భారీ మొత్తంలో వస్తాయని చెప్పిన అంశాన్ని గుర్తుచేసారు. సంకీర్ణ కూటమి అవకాశాలను ఎగ్జిట్‌పోల్స్ తేల్చిచెప్పాయని అందువల్ల జెడిఎస్ కింగ్‌మేకర్ అయ్యే ఛాన్స్ తక్కువేనన్నారు. 2018లో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చినా మెజార్టీకి తక్కువగా వచ్చింది. కాంగ్రెస్, జెడిఎస్ రెండూ కలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పాటుచేస్తే 14 నెలల తర్వాత బిజెపికి పార్టీలు ఫిరాయించడంతో కుప్పకూలిందని ఆయన గుర్తుచేసారు. అయితే జెడిఎస్ అధినేత ఇటు కాంగ్రెస్, అటు బిజెపి రెండువైపులనుంచి తమకు సంప్రదింపులు వస్తున్నట్లు సంకేతాలున్నాయని చెపుతున్నారు. బిజెపి జెడిఎస్ టైఅప్ అవుతాయన్న పుకార్లు ఎక్కువవినిపిస్తు న్నాయి. కాంగ్రెస్ నాయకులు మాత్రం తమకు 150 స్థానాలు వస్తాయని, మెజార్టీమార్కు 113ను దాటేస్తామని చెపుతోంది. కెపిసిసి చీఫ్ డికెశివకకుమార్ రాష్ట్రంలో తామే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. జెడిఎస్, బిజెపిచర్చల పుకార్లపై ఆయన స్పందిస్తూ వారిని చేసుకోనివ్వడం తామే ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చి ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని చెప్పారు.

## వారం - వర్జ్యం

13-5-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
అష్టమి ఉ.08-05; తదుపరి నవమి తె.05-40
ధనిష్ఠ మ.12-55
వర్జ్యం రా.07-38 ల 09-07
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మిథునం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. క్రయ-విక్రయాలు లాభం.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. శుభ కార్య చర్చలు వాయిదా.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభాలుంటాయి. మానసిక ఒత్తిడి ఉంటుంది.

**మకరం:** వాహన యోగం. ఉద్యోగులకు ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి.

**కుంభం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు విషయాలు సానుకూలం.

**మీనం:** ఉన్నతాధికారం లభిస్తుంది. వ్యాపారులకు పోటీ ఎక్కువవుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 102, పేజీలు : 12 వెల : 6.50


## 68మంది న్యాయాధికారుల పదోన్నతులపై సుప్రీం స్టే

5లో

## రూ.30వేల ఉద్యోగిని అక్రమాస్తులు ఏడు కోట్లు!

# జిఓ-1ను కొట్టి వేసిన హైకోర్టు

**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సభలు,రోడ్‌షోల సందర్భంలో శాంతి భద్రతల పరిరక్షణ భంగం కలుగకూడదనే భావనతో అమలులోకి తీసుకుని వచ్చిన జీవో నెంబరు ఒకటి ప్రజా హక్కులకు విఘాతం కలిగించేదిగా ఉందని ఏపీ హైకోర్టుఅభిప్రాయపడింది,ఈ జీవోను శుక్రవారం ఏపీ హైకోర్టు కొట్టివేసింది,రాష్ట్రంలో ప్రధాన విపక్ష నిర్వహించిన రెండు రోడ్‌షోలు,అనంతర కూడళ్ళ సమావేశాల సందర్భంలో 11మందివరకు మృత్యువాత పడ్డారు. ఈ పరిణామాల క్రమంలో ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో సభలు, రోడ్‌షోలు, ర్యాలీలపై ఆంక్షలు విధిస్తూ జీవో నెంబరు1ని తీసుకుని వచ్చింది.దీనిపై విపక్షాలు పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేసాయి.సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ,మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.రామకృష్ణ తరపున లాయర్ అశ్వినీకుమార్ వాదనలు వినిపించారు.రోడ్‌షోలను కట్టడి చేసేలా జీవో ఉందని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. ప్రతి పక్షాలు గొంతు నొక్కేందుకు జీవో తెచ్చారని, పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా జీవో నెంబరు1 జారీ చేసారని న్యాయవది వాదనలు విన్పిం చారు.ఇరు వైపుల వాదనల విన్నత అనంతరం మూడు నెలల కితమే తీర్పు ప్రకటనలో జాప్యం తీసు కుంది. ఈ కేసులో రామకృష్ణతోపాటు ఇతర పార్టీలకు చెందిన వారు ఇంప్లీడ్ అయ్యారు.హైకోర్టు తీర్పులో జాప్యం చేస్తుదంటూ పిటిషనర్లు సుప్రీంను ఆదేశించారు. విషయాన్ని ఆ హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు పిటిషనర్లుకు తెలిచ్చి చెప్పింది. ఈ నేపథ్యంలో జీవో నెంబరు1ని కొట్టి వేస్తూ ≫2



# కింగ్ ఎవరో! కింగ్ మేకర్ ఎవరో?

## కన్నడ నేతల భవిష్యత్తు తేలేది నేడే

## 36 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు

## సాయంత్రానికే మొత్తం ఫలితాలు వెల్లడి

**బెంగళూరు,మే 12:** ఓట్లపోలింగ్ పూర్తయిన కర్ణాటక అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లలెక్కింపునకు సర్వం సిద్ధం అయింది. మొత్తం 224 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థుల జాతకాలన్నీ ఇవిఎంలలో నిక్షిప్తం అయ్యాయి. ప్రచారంలో పోటాపోటీగా నిలిచిన కాంగ్రెస్, బిజెపిలమధ్యనే పోటీ నెలకొంటూంటే జెడిఎస్ కింగ్‌మేకర్ అవుతామన్న ధీమాతో ఉంది. కింగ్‌మేకర్‌కాదు మేం కింగ్‌లుగానే ఉంటామని జెడిఎస్ అధినేతలుచెపుతున్నా వాస్తవానికి అంతగా లేదని తెలుస్తోంది. ప్రధానపోటీ అంతా కూడా కాంగ్రెస్ బిజెపిల మధ్యనే కొనసాగుతోంది. 140 స్థానాలకుపైబడి తమకు వస్తాయని కాంగ్రెస్ అధినేతలు ఘంటాపథంగా చెపుతున్నారు. ఎగ్జిట్‌పోల్ సర్వేలు తప్పని మాకు అంతకంటే ఎక్కువ సర్వేలు వస్తాయని కెపిసిసి చీఫ్ డికెశివకుమార్ చెపుతుంటే ≫2

### జెడిఎస్‌తో ఎలాంటి 'టైఅప్' లేదు.. ఖర్గే



**న్యూఢిల్లీ, మే 12:** కర్ణాటక ఎన్నికల ఫలి తాలువెలువడటానికి ఒక రోజు ముందే కాంగ్రెస్ తనపంథానుస్పష్టం చేసింది. జెడిఎస్ మరే ఇతర పార్టీతోను చర్చలు ≫2

# చుక్కల భూములకు శాశ్వత విముక్తి

## 22ఎ నిషేధిత భూముల జాబితా నుంచి ఈ భూములకు పరిష్కారం

## 97,271 మందికి శాశ్వత భూహక్కు

## కావలి బహిరంగ సభలో సిఎం జగన్



శుక్రవారం కావలి బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

**కావలి(నెల్లూరు), మే 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతన్నల పక్షపాతిగా జగనన్న ప్రభుత్వ పరిపాలన సాగిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలిలో మున్సిపల్ మినీ స్టేడియంలో శుక్రవారం కిక్కిరిసిన ప్రజల సమక్షంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా చుక్కల భూముల సమస్యలతో రైతన్నలు తల్లిడిల్లిపోతున్నారన్నారు. ఈ చుక్కల భూములు ఎటువంటి అవసరాలకు పనికి రాకపోవడంతో రైతన్నల బాధలు వర్ణణాతీతంగా మారాయన్నారు. వారి బాధలను గమనించి చుక్కల భూముల సమస్యని పరిష్కరించి రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో కావలిని వేదికగా చేసుకొని ఈ సమస్యని ఇక్కడే పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 22ఎ నిషేధిత భూముల జాబితా నుంచి ఈ భూములకు విముక్తి కలిగించి రైతులకు శాశ్వత భూహక్కును కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ రాష్ట్రంలో 97 వేల 271 మంది రైతులకు 2 లక్షల 6 వేల ఎకరాలు చుక్కల భూముల జాబితా నుంచి తొలగించి శాశ్వత భూహక్కు పట్టాలను ఇస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులకు మంచి జరగాలని కోరుకుంటున్న మనసున్న ప్రభుత్వమన్నారు. వంద సంవత్సరాల క్రితం భూసర్వే జరిగిందన్నారు. అప్పటి నుంచి గ్రామాలలో విభేధాలు, కేసులు, కొట్లాటలు, కోర్టు కేసులు వున్నాయన్నారు. రైతులకు మంచి చేసి ఆదుకోవాలన్న సంకల్పంతో రాష్ట్రంలో తొలి సారిగా జగనన్న ప్రభుత్వం భూసర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నెలాఖరుకు 2 వేల గ్రామాలలో భూసర్వే పూర్తయి విభేదాలకు, వివాదాలకు తావులేకుండా పూర్తిస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న భావనతో చుక్కల భూముల సమస్యకు చారిత్రాత్మక పరి ష్కారం చేసి చూపించామన్నారు. రైతుల భూము లకు ఎక్కువ ధరలు పలికే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో 2016 సంవత్సరంలో 22ఎ నిషేధిత జాబితా కింద రైతుల్ని ఇబ్బందులు పెడుతూ చర్యలు చేపట్టాడన్నారు. రైతన్నలకు ద్రోహం చేశాడన్నారు. తాను చేపట్టిన పాదయాత్రలో నేనున్నాను, నేను విన్నాను, నేను అండగా వుంటాను అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఒక్క రూపాయిలంచం లేకుండా చుక్కల భూముల సమస్యలు పరిష్కరించి రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలు అందించే బృహత్తర కార్యక్రమానికి కావలిని వేదికగా చేసుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. దశాబ్దాల సమస్యకు చెరమగీతం పాడుతూ చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం చేశామన్నారు. రైతన్నలు ఇక శాశ్వితంగా సర్వహక్కులతో భూముల్ని మీకు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకోవచ్చునని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రైతులకు రైతు భరోసా కేంద్రాలను, వైఎస్‌ఆర్ రైతు భరోస పంటల బీమా, భూరక్ష పథకం, జీరో వడ్డీకే రుణాలు, దళారుల ప్రమేయం లేకుండా రైతులకు మద్దతు ధర కల్పిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు.

**కావలికి వరాల జల్లులు:** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరిక మేరకు కావలి నియోజకవర్గానికి 150కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నానని హామీ ఇచ్చారు.కావలి పెద్దచెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కోసం 35 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నానని సిఎం ప్రకటించారు. సంగం నుంచి హైలెవల్ కెనాల్ నిర్మాణానికి 20కోట్లరూపాయలు సిఎం మంజూరు ≫2

## కర్ణాటక ఫలితాలపై తెలంగాణ నేతల్లో ఉత్కంఠ!

2లో

## కింగ్‌మేకర్‌కాదు, కింగే అంటున్న జెడిఎస్

## విద్యుద్ఘాతంతో 4 గజరాజులు మృతి

6లో



# ఇమ్రాన్‌ఖాన్‌కు 2 వారాల బెయిల్

## ఇస్లామాబాద్ హైకోర్టు ఆదేశం

**ఇస్లామాబాద్, మే 12:** అల్ ఖదీర్ ట్రస్ట్ కేసులో పాకిస్థాన్ మాజీప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్(పిటిఐ) పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్‌కు ఊరట లభించింది. ఈ కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం ఆయనకు రెండు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా కోర్టు వద్దకు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. భారీ బందోబస్తు మధ్య ఆయన్ని కోర్టులో హాజరుపరిచారు. ద్విసభ్య ధర్మాసనం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇదేకేసులో ఇదేకోర్టు ప్రాంగ ≫2

# ప్రపంచ ఆహార భాండాగారం భారత్

## ఉద్యాన రంగంలో 14 శాతం ఉపాధి అవకాశాలు, దానిలో 42శాతం మహిళలే

## ఉద్యాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్



శుక్రవారం డాక్టర్ వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో డిగ్రీలు ప్రదానం చేస్తున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

**తాడేపల్లిగూడెం,మే12,ప్రభాతవార్త:** భారతదేశాన్ని ప్రపంచానికి ఆహార భాండాగారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అభివర్ణించారు. పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంగ్రామంలో గల డాక్టర్ వై.ఎస్.ఆర్. హార్టికల్చర్ యూనివర్శిటీ 5వ స్నాతకోత్స వం ఛాన్సలర్,రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సూపర్ పవర్ గా భారతదేశం ఎదుగుతోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న జనాభాకు అనుగుణంగా వారి మనుగడను కొనసాగించడానికి వ్యవసాయం, హార్టికల్చర్ పంటలు ఎన్నో సవాళ్ల విసురుతున్నాయన్నారు. భవిష్యత్‌లో పోషకాహార భద్రత మరింత ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకోనుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యాన ఉత్పత్తి ఇప్పటికే దేశంలోని వ్యవసాయోత్పత్తిని అధిగమించిందని, ఇది స్థూల జాతీయోత్పత్తిలో 6శాతంగా ఉండడం శుభ పరిణామం అని గవర్నర్ పేర్కొన్నారు. ఉద్యానపరంగా 14 శాతం ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని, అందులో 42శాతం మహిళలే కావడం గొప్ప విషయమన్నారు. ఆహారం, పోషకాహార భద్రత సవాళ్ల మన జాతీయ భద్రతలో అంతర్భాగంగా ఇమిడి ఉన్నాయన్నారు. ఎన్నో తరాలుగా మన దేశం జాతీయ ఆహార భాండాగారిన్న ఆచరాణాత మార్గంలో సమృద్ధిగా నిర్వహించిందన్నారు. ఇది మాన్‌సూన్‌ల మార్పులపై భారతీయ వ్యవసాయంపై ఆధారపడకుండా వాటికి అతీతంగా కావడం భారతదేశ ప్రత్యేకత అని గవర్నర్ అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన ఉద్యానవన వృద్ధిని సాధించామని, ఉద్యానవనాన్ని రాష్ట్రంలో సూర్యోదయ రంగంగా గుర్తించామని, 17.84 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 312.34 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితె దేశంలోనే రెండోస్థానంలో ఉందని ఆయన స్పష్టం చేసారు. ఉద్యానవన ఉత్పత్తిలో ఇన్‌పుట్ వినియోగ సామర్థ్యాన్ని పెంచడానికి రోబోటెక్ టెక్నాలజీలు, డ్రోన్‌ల రూపకల్పన,ఉపయోగం వంటి సరిహద్దుసాంకేతికతలతోవిశ్వవిద్యాలయం కూడా ముందుకు సాగడం హర్షణీయమ ≫2



## సిఎంను నిద్ర లేపడానికే టిడిపి రైతు పోరుబాట

### చంద్రబాబు

**తణుకు-ప్రభాతవార్త:** ఇరగవరం నుండి తణుకు వరకు జరిగిన 12 కిలో మీటర్ల పోరుబాట కార్యక్రమం మూడు రోజులు పాటు ఈ ప్రాంతంలో పర్యటించడం రైతు సమస్యలపై పని చేయడం నిద్ర పోతున్న ముఖ్యమంత్రిని లేపటమే ప్రధాన లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం రాత్రి తణుకులో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రావలసిన బాధ్యత లేదా రైతు కన్నీళ్ల తుడవాలిమ్స న అవసరం లేదా అని ప్రశ్నించారు. రైతులకు న్యాయం జరగాలన్నా, యువతకు న్యాయం జరగాలన్నా రాష్ట్రం పురోగతి సాధించాలన్నా సైకో పాలన పోవాలన్నారు. ముఖ్యమంత్రికి ఏ వ్యవస్థ మీద నమ్మకం లేదని అందుకు పదేపదే కోర్టు గుమ్మం ఎక్కవలసి వస్తుందన్నారు. ముఖ్యమంత్రిని గొంతెమ్మకోర్కెలు ఎవరుకోరలేదని స్పష్టం చేసారు.

మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ, తెలుగుదేశం నాయకులు జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, పీతల సుజాత, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీష్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ నాణ్యతను మెరుగుపరచండి

6లో

# సుకుమాలో ఎదురుకాల్పులు

## మావోయిస్టు మృతి

**చర్ల ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతిచెందగా భారీ ఎత్తున మావో సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సిర్సేటి గ్రామ సమీపంలో కొడెల పారా అటవి ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ ముగించుకొని తిరుగు ప్రయాణం భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో మావోయిస్టు దాడి నుంది తేరుకున్న భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరపగా ఈ కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందగా మరో నలుగురు గాయపడినట్లు తెలిసింది. ఈ ఎదురుకాల్పులో డిఆర్‌జిఎస్, టిఎఫ్‌సిఆర్‌పిఎఫ్ బలగాలు సంయుక్తంగా పాల్గొన్నాయి.

కాల్పుల అనం తరం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకొని కూబింగ్‌ను ముమ్మరం చేసారు. ఎదురు కాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు మృత దేహం గురించి అరా తీస్తున్నట్లు సుకుమా జిల్లా ఎస్‌పి తెలిపారు.

# ఓట్లు వేయండి.. సిఎం అవుతా

## ఎన్నికల్లో త్రిముఖ పోటీకి దిగి బలికాలేను

## వ్యూహం నేను వేస్తా, పార్టీ బాధ్యత మీది


### మండల, డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్



**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** ఓట్లు వేయకుండా సీఎం ఎలా అవుతానని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తన పార్టీ శ్రేణులను ప్రశ్నించారు.సీఎం,సీఎం అని కేకలు వేస్తే ముఖ్యమంత్రిని కాలేనన్నారు.రాష్ట్రంలో డిసెంబరులో ఎన్నికలు పెట్టే అవకాశముందని, జూలై నుంచి రాష్ట్రంలోనే ఉంటానని స్పష్టం చేసారు.పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన జనసేన మండల, డివిజన్ అధ్యక్షుల సమావేశంలో పవన్ కల్యాణ్ తీవ్ర ఉద్వేగంతో మాట్లాడుతూ క్రేన్లతో గజమాలలు వేసేకన్నా,ఓట్లువేయాలని, అలా చేస్తేనే తాను సీఎం అవుతానన్నారు.తాను మరోసారి ఎన్నికల్లో త్రిముఖ పోటీకి దిగి ఓడిపోవడానికి సిద్దం లేనన్నారు.తనకు కనీసం ఎంఐఎంకిచ్చినట్లో, తమిళనాడులో విజయ్‌కాంత్ పార్టీకి ఇచ్చినట్లు కనీస సీట్లు ఇవ్వనిదే,సీఎం అభ్యర్థిత్వం ఏవిధంగా అడగగలనని ప్రశ్నించారు. జనం ఓట్లు వేయాలన్నారు. ప్రజాశక్తిని ఓట్లు కింద మార్చుకోవాలంటే నా అంత బలీయంగా తిరగాలన్నారు.ఒక్కొక్కరు వంద ఓట్లు వేయించగలిగే సత్తా ఉండాలన్నారు.ఏంచేసినా నిర్మాణాత్మకంగా చేయాలన్నారు,సీఎం అనే పదవి రావాలంటే సముచిత స్థానంలో గెలిపించాలన్నారు.తాను మానవతావాదిని, దేశభక్తుడిని,ఏటా కార్యకర్తల ఆరోగ్యం కోసం రూ.కోటి ఖర్చు చేస్తున్నానన్నారు.నేను సర్వస్వాన్ని వదిలి మీ కోసం 2014 మద్దతిచ్చామన్నారు. తప్పులు ఎండగట్టామన్నారు. ఫ్యాడలిస్టిక్ సిద్దాంతాలతో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్ పార్టీ నలిపేస్తోందన్నారు.ఎన్నికల్లో మనకు జగన్ ప్రత్యర్థి అని గుర్తుపెట్టుకోవాలన్నారు.ఆయన పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసింది. రాష్ట్రంలో గుండాయిజాన్ని పెంచి పోషించిందన్నారు.రైతులు,నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.వైకాంగ్రెస్‌పార్టీనేనన్నారు. నిరుద్యోగులను మోసగించిన వైకాంగ్రెస్‌ను ప్రత్యర్థిగా భావించాలా అన్నారు. హెలికాప్టర్ వెళ్తుంటే పచ్చనిచెట్లు కొట్టేస్తారా?...ప్రజల్లో పచ్చదనాన్ని చంపేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ≫2

# జన సంక్షేమం కోసం యజ్ఞం

- సిఎం జగన్ మహాసంకల్పం స్వీకరణతో యాగం ప్రారంభం
- వేదఘోషతో శోభిల్లుతున్న విజయవాడ



శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌ను యాగశాలకు ఆహ్వానిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మ పరిరక్షణ. సమస్త జన స ంక్షేమం, రాష్ట్ర సస్యశ్యామలమై. సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు ఏపీ ప్రభుత్వం అష్టోత్తర శత కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం శుక్రవారం ప్రారంభమైంది. విజయవాడ నగరంలో ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో వేదమంత్ర ఘోష నడుమ దేవాదాయశాఖ ఏర్పాటు చేసిన ఈ మహాయజ్ఞాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి యజ్ఞసంకల్పం తీసుకోవడం,నాంది ప్రస్తానం, కపిలగోపూజలతో ప్రారంభించారు. సంప్రదాయక దుస్తులు ధరించి సీఎం జగన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన మహాసంకల్పం స్వీకరించిన తరువాత మహియజ్ఞం ఆరంభమైంది.యాగశాల ప్రాంగణంలో నేడు ఉదయం 5గంటలకు మహామంగళ వాయిద్య, హృద్యనాదం, భగవత్ ప్రీతిగా వేదస్వస్తి, గోపూజ.విఘ్నేశ్వర,విష్వక్సేన పూజలు, పుణ్యావాహవచనం, దీక్షాధారణ,అఖండ దీపారాధన తదితర కార్యక్రమాలు మొదలయ్యాయి.సీఎం జగన్ యాగనియమావళిని అనుసరించి నిర్దేశిత సమయానికి యజ్ఞ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆయనకు దేవాదాయశాఖా మంత్రిత్వశాఖను చూస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,మంత్రి జోగిరమేష్,ఎండోమెంట్ కమీషనర్, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తదితరులంతా ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితులు ఆయన వేదమంత్రోచ ్ఛరణ నడుమ సీఎం జగన్‌ను ఆహ్వానించారు. సీఎం జగన్ యజ్ఞ సంకల్పం తీసుకున్న అనంతరం మహాయజ్ఞం ప్రారంభమైంది.గోశాల వద్ద ప్రత్యేక పూజలు సీఎం జగన్ చేసారు. కపిలగోవుకు సీఎం జగన్ భక్తి శ్రద్ధలతో హారతిని ఇచ్చారు.అఖండ దీపారధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్‌కు తాత్వికులు, మహాపండితులు, ఋత్వికులు మహాదాశ్వీస్సులు అందించారు.ప్రభుత్వాదినేత స్వయంగా ధార్మిక కార్యక్రమాలకు హాజరై, ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆర్షధర్మం నిర్వహించడం బాధ్యతన్నారు.ఇది గ్రహించడం ప్రతి ప్రభుత్వాదినేతకు కీలకంగా గుర్తుంచుకోవాల్సిన అవసరమన్నారు. ప్రజాభిష్టానికి తమ ప్రభుత్వం ≫2

వార్త

మార్పు చెందడానికి మార్గాలు లేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.

-ఎడ్మండ్ బర్క్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

ప్రజాసంక్షేమమని పదేపదే చెప్పుకునే పాలక పెద్దలు కల్తీ వల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దేశవ్యాప్తంగా కేవలం ఈకల్తీ కారణంగానే కోట్లాదిమంది రోగపీడితులు అవుతున్నారు. యేడాదికి లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. ఇంకొందరు ఏళ్ల తరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా ఎందుకోఏమోకానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలు ఏనాటినుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయస్థితి నుండి కాపాడే మందుల్లో కల్తీ. అదేకాదు పౌష్టికా హారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ ఇదీఅది అనకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. రానురాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదంవాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. మరొకపక్క దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వ్యయంచేసి పెద్దసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, అధికారులు కానీ ఈకల్తీని నిరోధించలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారేతప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మక పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఇది ఎక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ చివరకు కేంద్రమంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం కల్తీ నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. క్షయ, కేన్సర్ వంటి రోగాలకుగురై కోలుకోలేక ఆర్థికంగా చితికిపోయి కృంగికృశించిపోతున్నారు. వ్యవసాయానికి మూలమైన నకిలీ నాసిరకం విత్తనాలు ఆ రంగాన్నే అతలాకుతలం చేస్తున్నాయి. పోలీసులు పట్టుకొని కేసులు పెడుతున్నారు. అయినా ఇది ఆగడం లేదు. ఇక నకిలీ మందులు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ముప్పైశాతం వరకు డిస్కౌంట్ పేరుతో పెద్దపెద్ద బోర్డులు పెట్టి నాసిరకం మందులు అమ్మే కార్యక్రమం దక్షిణభారతదేశంలో విపరీతంగా పెరిగిపోయినట్లు వార్తలు అందుతున్నాయి. అప్పుడప్పుడు ఈ నాసిరకం నకిలీ మందులు పట్టుబడుతున్నా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అంతేకాదు విదేశాలకు ఎగుమతి చేస్తున్న మందుల్లో కూడా నాణ్యతాలోపాలు బయటపడడంతో దేశప్రతిష్ట మసకబారిపోతున్నది. ఇక నిరుపేదల నుండి కోటీశ్వరుల వరకు నిత్యం వాడే టీ, కాఫీపొడుల్లో కూడా కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా దాదాపు నలభైకోట్ల కిలోలకు పైగా టీ, కాఫీ పొడులు వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడు, నాలుగు కోట్ల కిలోలు ఉన్నట్లు అధికారవర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇందులో భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా వాడేసిన టీపొడిని సేకరించి తూకం బాగా వచ్చేందుకు ఏకంగా ఇనుపరజను కలుపుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇవేమీ కొత్త విషయాలు కాదు. అప్పుడప్పుడు దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. ఇక చిన్నపిల్లలు ఇష్టపడే చాక్లెట్లు, బిస్కెట్లల్లో కూడా ఎప్పటికప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. అన్నింటికంటే మించి నూనెల్లో కల్తీ తారాస్థాయికి చేరింది. ఆ మధ్య జంతు కళేబరాలను లారీల్లో తీసుకువెళ్తూ కొందరు పట్టుబడ్డారు. వాటి నుంచి నూనె తీసేందుకు తీసుకువెళ్తున్నట్లు వెలుగుచూసింది. నూనెల్లో కల్తీ కోట్లాది మంది ఆరోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇక పాలల్లో జరుగుతున్న కల్తీమానవ జీవనాన్నే ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. యూరియా లాంటి రసాయనిక ఎరువులు కలిపి పాలను తయారు చేసి అమ్ముతున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో అర్థంచేసుకోవచ్చు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది ఒకసమస్యగా మారిపోయింది. కల్తీ గురించి ఎవరికి ఫిర్యాదు చేయాలో? ఎవరు చర్యలు తీసుకుంటారో సామాన్యులకు తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. సిబ్బంది కొరత, సాంకేతిక పరికరాలు అవసరం మేరకు లేకపోవడం లాంటి కారణాలతో సకాలంలో పరీక్షలు నిర్వహించలేక కల్తీ నిర్ధారణ చేయలేకపోతున్నారు. ఆహార నాణ్యతా సూచీలో దేశంలోని ప్రథమస్థానంలో ఉన్న తమిళనాడులో కొంతమేరకు నియంత్రించగలుగుతున్నారు. ఆ ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. నాణ్య తాపరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. అన్నింటి కంటే మించి నాణ్యతాప్రమాణాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడమేకాక అవసరం మేరకు సిబ్బందిని యుద్ధప్రాతిపదికపై నియమించాల్సిన అవసరం ఉంది. ఇందులో ఎలాంటిజాప్యం చేసినా ప్రజారోగ్యాన్ని కల్తీ కాటు వేయకతప్పదు.

# ఒత్తిళ్ల బలిపీఠంపై విద్యార్థిలోకం!

**తలతాకట్టు పెట్టి, అప్పోసొప్పోచేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలోచెల్లించడం వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకు ఎక్కకపోవ డం, మరోపక్క ఈ వాస్తవ పరిస్థితులను తల్లిదండ్రులకు వివరిం చలేక, ఒప్పించలేక ఇటుబోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలు చెప్పుకోలేక తమలోతాము మానసిక సంఘర్షణకు గురై తనువు చాలిస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. ఈ విద్యావ్యాపారంలో ప్రభుత్వంలోఉన్న కొందరు పెద్దలు కూడా భాగస్వాములు కావడంతో ఫిర్యాదులు చేసినా ఫలితాలు ఉండడం లేదు. పిల్లుల తప్పులను ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతుందే తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఉజ్వల భవిష్యత్ ఉన్న భావిభారత పౌరులు అర్థాంతరంగా తనువులు చాలించడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా నేతలు, మేధావులు, ప్రజా స్వామ్య వాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

మేధస్సును పంచేవారు మనిషి, మనసును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పెంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎందరో విద్యార్థినీవిద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. మొన్న తెలంగాణలో ఇంటర్మీడియేట్ ఫలితాలు ప్రకటించిన తర్వాత ఎనిమిది మందికిపైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అన్నింటికంటే మొన్న మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పీక్లాతండా శివారులోని బోడగుట్టతండాకు చెందిన గుగులోత్ కృష్ణ ఆత్మహత్య సంఘటన ఆయన తల్లిదండ్రులనే కాదు అందరిని కలచివేసింది. కూలీనాలీ చేసుకొని జీవనం గడిపే ఆ తల్లిదండ్రులు తమ కొడుకును ఎలాగైనా ఉన్నత చదువు చదివించి డాక్టర్ చేయాలనే ఆశలు కన్నారు. కృష్ణకూడా శక్తివంచన లేకుండా రాత్రింబవళ్లు కష్టపడ్డాడు. ఏటూరునాగరంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియేట్ (బైపిసి) పరీక్షలు రాసి ఇంటికొచ్చాడు. ఎందుకోఏమో ఆయనలో ఒక సబ్జెక్టులో ప్రశ్నలకు సమగ్ర జవాబులు రాయలేకపోయాయనే అనుమానం తలెత్తింది. అదే పెనుభూతంగా మారి తల్లిదండ్రుల ఆశలు తాను నెరవేర్చలేకపోతున్నానేమోననే సందేహంతో గతనెల పదకొండు తేదీన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. 'అమ్మా, నాన్న నన్ను క్షమించండి, నాకు ఎంబిబిఎస్‌లో సీటు రాదు. అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నానని సుసైడ్ నోట్ రాసి ప్రాణాలు వదిలాడు. కానీ ఇంటర్మీడియేట్ ఫలితాలు మొన్న మంగళవారం రావడంతో అందులో కృష్ణకు 892 మార్కులతో డిస్టింక్షన్‌తో పాస్‌కావడంతో ఆ తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. అన్ని మార్కులు సాధించాడని సంతోషించాల్సిన సమయంలో కుమారుడే లేకపోవడంతో ఈ మార్కులు ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? 'బతికి ఉంటే బాగుండేది కొడుకా' అంటూ కుమారుడి ఫొటోను ముందుపెట్టుకొని కన్నీరుమున్నీరవుతున్న దృశ్యాలు బండరాతి గుండెలను కూడా కరిగించాయి. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. భారత్‌లో 1995–2019 మధ్యకాలంలో లక్షాడెబ్భైరెండువేల అరవై మంది వివిధ కారణాలతో విద్యార్థినీవిద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం (ఎన్‌సిఆర్‌బి) లెక్కలు కలవరపరుస్తున్నాయి. దేశంలో ప్రతిగంటకు ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని జాతీయ నేరగణాంకాల విభాగం పార్లమెంటులో ఇటీవల వెల్లడించింది. పద్నాలుగు, పెద్దనిమిదేళ్ల వయస్సువారు 2017లో ఎనిమిదివేల మంది, 2018లో ఎనిమిదివేల నూటఅరవై రెండు మంది, 2019లో ఎనిమిదివేల మూడువందల డెబ్భైఏడు మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి రికార్డులు వెల్లడిస్తున్నాయి. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయామనే ఒకే ఒక కారణంతో ఆ మూడేళ్లలో నాలుగు వేల నలభై మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2007లో దేశంలో ప్రతిరోజూ సగటున పదిహేడు మంది విద్యార్థినీ విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటుంటే 2016 నాటికి ఆ సంఖ్య ఇరవైఆరుకు చేరుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది. చదువుల ఒత్తిడిని తట్టుకోలేక సతమతమవుతున్నవారికి మరో చిన్న సమస్య ఎదురైనా ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతుండడం ఆందోళనకర అంశం. మూడు, నాలుగు దశాబ్దాలక్రితం ఈ పరిస్థితి లేదు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుంచి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. విద్యార్థులకు జరుగుతున్న కష్టనష్టాలపై అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షణాయంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. పాఠశాలస్థాయి నుండే ఒత్తిడులు పెరిగిపోతున్నాయి. 'అమ్మా' అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీస్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలుచేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ గదులు, బస్సులు, తదితర ఆకర్షణలు చూపి మధ్యతరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువులకే లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. కొవిడ్ తర్వాత స్కూళ్ల ప్రారంభం కావడంతో ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు అదనపు ఫీజులు వసూలు చేసే పాఠశాలలు కూడా లేకపోలేదు. పాఠశాల చదువుల నుంచే ఇంజినీరింగ్, మెడిసిన్, చదువులకు పునాదులు వేస్తున్నట్లు నమ్మించి విద్యావ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియేట్ విద్య ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు వారధిగా ఉంటుంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఈ దశలో పాలకులకు కూడా ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన విధానం ఉండాలి. కానీ గత రెండు మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో ఉన్నప్పుడే కాదు ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దీనిని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రెండువేల కేంద్రాల్లోపైగా ఇంటర్ పరీక్షలు నిర్వహించి ఎంసెట్ మూడువందలకే పరిమితం చేసి పకడ్బందీ పర్యవేక్షణతో అవకతవకలకు అవకాశం లేకుండా నిర్వహించాలని నిర్దేశించారు. కానీ ఇందులో కూడా ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. తప్పులతో ప్రశ్నపత్రాలు రూపొందించడం, లీకులు లాంటి ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులు కలిపే విధానానికి శ్రీకారం చుట్టారు. దీంతో కొన్ని ప్రైవేట్ కాలేజీలు విజృంభించాయి. ఈ వేయిటేజ్ ఇవ్వడం వల్ల అరకొర వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని, ఎన్ని అభ్యంతరాలు వచ్చినా పాలక పెద్దలకు చెవికెక్కలేదు. ఈ యేడాది ఉన్నట్టుండి ఏమైందోఏమోకానీ వెయిటేజ్ కలిపే విధానానికి మంగళం పాడారు. ఈ విధానం ఎంతకాలం ఉంటుందో ఏమో చెప్పలేం. ఆ సంగతి అలావదిలి పెడితే ఈ పిల్లల ఒత్తిడికి తల్లిదండ్రులు కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. తమ పిల్లలను ఇంజినీరో, డాక్టరో చేయాలనే ఆరాటం, ఆసక్తి తల్లిదండ్రుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసమే ఉన్న ఊరును, వ్యవసాయాన్ని పక్కకుబెట్టి పల్లెల నుండి పట్టణాలకు వలసవచ్చి దొరికిన చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చే కొద్దిపాటి జీతంలో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కేవలం కార్పొరేట్ కాలేజీలో చదివితేనే తాము కోరుకున్న కాలేజీల్లో నచ్చిన కోర్సు దొరుకుతుందని నమ్మకం రానురాను పెరిగిపోతున్నది. కొన్ని కార్పొరేట్ కాలేజీలు కూడా ఎన్నివేలమంది తమకాలేజీలో చదివితే ఎన్ని ర్యాంకులు వచ్చాయో స్పష్టంగా చెప్పరు. కేవలం పదుల సంఖ్యలో వచ్చిన ర్యాంకుల గూర్చి కొన్ని యాజమాన్యాలు పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ప్రొఫెషనల్ విద్యను అభ్యసించిన పిల్లలకువెంటనే ఉద్యోగాలు దొరకడమో లేకవిదేశాల్లో జీవనోపాధి దొరకడంచూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి జీవన సుఖం పొందాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని కార్పొరేట్ కాలేజీలు తమవంతు ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. పిల్లలపై పెరుగుతున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఈ మానసిక ఒత్తిడికి, అశాంతిని భరించలేక అటుతల్లిదండ్రులను ఒప్పించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తలతాకట్టు పెట్టి, అప్పోసొప్పోచేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలోచెల్లించడం వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకు ఎక్కకపోవడం, మరోపక్క ఈ వాస్తవ పరిస్థితులను తల్లిదండ్రులకు వివరించలేక, ఒప్పించలేక ఇటుబోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలు చెప్పుకోలేక తమలోతాము మానసిక సంఘర్షణకు గురై తనువు చాలిస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. ఈ విద్యావ్యాపారంలో ప్రభుత్వంలోఉన్న కొందరు పెద్దలు కూడా భాగస్వాములు కావడంతో ఫిర్యాదులు చేసినా ఫలితాలు ఉండడం లేదు. పిల్లుల తప్పులను ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతుందే తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఉజ్వల భవిష్యత్ ఉన్న భావిభారత పౌరులు అర్థాంతరంగా తనువులు చాలించడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా నేతలు, మేధావులు, ప్రజా స్వామ్య వాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ●


## ఒక్క మాట

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.




ఇలియెట్

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### విద్యార్థుల ఆత్మహత్యలు విషాదకరం

తెలుగురాష్ట్రాల్లో వెలువడిన ఇంటర్మీడియేట్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయామనికొందరు, తోటి స్నేహితులు పాసై, తాము ఫేల్ అయ్యామని మరికొందరు బలవన్మరణానికి పాల్పడడంవిషాదాకరం. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు పదిమంది మరణించడం జీర్ణించుకోలేనిది. క్షణికావేశంలో వారు తీసుకున్న నిర్ణయాలు తల్లిదండ్రులకు తీరని కడుపుశోకం మిగిలిస్తోంది. పరీక్షల్లో తప్పినంత మాత్రాన జీవితం అయిపోయినట్టు చదువు అంతటితో ఆగినట్టు కాదని గ్రహించి పిల్లలు ధైర్యంగా ఉండాలి. మరోసారి అవకాశంలో ఉత్తీర్ణత సాధించవచ్చనే మనోస్థైర్యంతో సంసిద్ధులవ్వాలి. ఒకసారి ఫెయిల్ అయినంత మాత్రాన విద్యాజీవితం ముగిసినట్టు కాదని, మరోసారి ప్రయత్నించి విజయం సాధించవచ్చని, తల్లిదండ్రులు, స్నేహితులు సమాజం వారిని వెన్నుతట్టాలి. అదే విధంగా ఇలాంటి సమయంలో వాళ్ల కదలికలను నిత్యం ఓ కంట కనిపెడుతూ ఉండాలి. వారి మనసును బాధించేలా ఇరుగుపొరుగు, తల్లిదండ్రులు ఉత్తీర్ణ సాధించనవాళ్లు హేళన చేసేలా ప్రవర్తించవద్దు. మాట్లాడొద్దు.

*-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా*

### ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన అవసరం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలోని ఎస్సీ ఎస్టీ ఆర్టికల్స్, ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా రూపొందించిన చట్టాలను, జీవోలను ఆయా వర్గాలలోని విద్యావంతులకు శిక్షణ తరగతులు నిర్వహించి వారి ద్వారాఎస్సీ, ఎస్టీ కాలనీలలోని ప్రజలకు ప్రతినెల 30వ తేదీన నిర్వహించే సివిల్ రైట్స్ డే రోజున చట్టాలపై అవగాహన కల్పించాలి. ఎస్సీ, ఎస్టీలపైదాడులు దౌర్జన్యాలు వివక్షత చూపిన వారిపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం చర్య తీసుకునే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి.

*-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా*

### పరిశుభ్రత పాటించని సినిమా హాళ్లు

సినిమా హాళ్లల్లో టికెట్ ధరకు సరిపడా సేవలు అందుబాటులో ఉండడంలేదు. మూత్రశాలలు, మరుగుదొడ్లలో అపరిశుభ్రత తాండవిస్తుంది. కనీసం మంచినీరు ఉచితంగా అందించడం లేదు. లోపంఉండే దుకాణాల్లో గరిష్ట చిల్లర ధరకంటే అధిక ధరకు తినుబండారాలు, మంచినీరు సీసాలు, బిస్కెట్లు, విక్రయిస్తున్నారు. ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

*-డి.జె మోహన్ రావు, శ్రీకాకుళంజిల్లా*

### జగనన్నా !వినండి

ముఖ్యమంత్రిగారూ ప్రతిపక్ష నేతగా మీపాదయాత్రలో ఎన్నికల వాగ్దాన పత్రంలోఎన్నికల సభల్లో మీరుచెప్పినవి కొన్ని. కేంద్రం నిధులివ్వకపోతే పోలవరం మనం కట్టుకోలేమా? అమరావతి రాజధానితోపాటు గుంటూరు, విజయవాడ నగరాలను కూడా బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తాం అన్నారు. అమ్మఒడి ఎంతమంది పిల్లలు బడికి వెళితేఅందరికీ ఇస్తామనిచెప్పి ఒక్కరికే కుదించి రకరకాల ఆంక్షలు పెట్టారు. సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి అందుకు భిన్నంగా మద్యం అమ్మకాలు పెంచి తాగుబోతులు భవిష్యత్తులో తాగే దాని మీద కూడా అప్పు తీసుకు వచ్చారు. అందరికీ ఉచితంగా ఇళ్లకట్టిస్తామని కొండ గుట్టలపై వాగుల్లో, వంకల్లో సెంటుస్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రైతులకు చెప్పిన ఏ వాగ్దానం సమగ్రంగా అమలుపరిచింది లేదు.

*-ఉప్పలపాటి రాజా, ఏలూరు జిల్లా*

### తలసరి ఆదాయం ఎలా పెరిగింది?

రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందంటూ పాలకులు యధావిధిగా ప్రజల ముందుకు దొంగ లెక్కలు తీసుకువచ్చారు. పలు కారణాలతో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలు అయింది. 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. మరోవైపు కొత్తగా ఉద్యోగాలు వచ్చిందిలేదు. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బతుకుతెరువుకోసం ప్రజలు పెద్దసంఖ్యలో రాష్ట్రం వదిలిపోతున్నారు. ఉన్నఉద్యోగుల వేతనాలు పెరగలేదు. దేశమంతా ద్విచక్ర వవాహనాల కొనుగోళ్లు పెరుగుతుంటే మనరాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. మరి తలసరి ఆదాయం ఎలా పెరిగింది. తలసరి ఆదాయం అంటే మంత్రుల ఆదాయమా?

*-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా*

### పనుల్లో జాప్యం

ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు, కల్వర్టులపై వంతెనల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు చాలానిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్మాణపు పనులకు సంబంధించి సంబంధిత అధికారుల నుంచి పనుల వివరాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలి. గుత్తేదారు ఆలసత్వం వీడే విధంగా చూడాలి. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, వంతెనలు సాధ్యమైనంతత్వరగా అందుబాటులోకివచ్చేటట్లు ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలి.

*-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్*

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగనభట్ల

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధనం వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇష్టారాజ్యంగా, ఇబ్బడిముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యంకాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నో రకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మన ఇంట్లో వాడుకునే లైట్లు, ఫ్యాన్లు, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీగ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు బైక్, విమానం, రాకెట్ ప్రతీది ఇంధనంపై ఆధారపడే ఇలా నడుస్తుంది. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్ కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు మనకు నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందుముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడిముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలతోపాటే పెట్రోల్, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోని



క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒకరకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేది ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మనదేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకుపోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షించడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తుతం మనం చేస్తున్న వృధా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుంది. దీనికి మనమే బాధ్యతవహించాలి. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్, విద్యుత్ వనరులపై ఆధారపడాలి. పెట్రోల్, డీజిల్‌గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను బయోడీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తుతరాలకు మేలు చేసినవారం అవుతామని ఇకనైనా గ్రహించాలి. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషిచేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యంఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూతఅందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా అన్ని మంత్రిత్వశాఖల్లో ప్రాజెక్టు అభివృద్ధి విభాగాలను విదేశ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటుచేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజఇంధనాలను పర్యావరణహితమైన ఇంధనాలను తగినపరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశం చేస్తున్నది. స్వచ్ఛంగాశిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వదృష్టి కేంద్రీకృతమై ఉంది. ●

# మూసీ ప్రక్షాళన నేటి తక్షణ కర్తవ్యం!

డా.పి.నారాయణ

హైదరాబాద్ నగరం నడి మధ్య నుండి పాత, కొత్త నగరాలను వేరు చేస్తూ ఆహ్లాదంగా పారే ఒకప్పటి ముచుకుందా నది నేటి మూసీ నది రసాయన, వ్యర్థాల నిలయంగా మారింది. కృష్ణా నదికి ఉపనదైన మూసీ నది వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో 2,168 అడుగుల ఎత్తులో పుట్టి భాగ్యనగర వాసుల దాహార్తిని తీర్చిన జలాశయం. హుస్సేన్ సాగర్ సరస్సును మూసీ ఉపనదిపై నిర్మించారు. అంటేనే మూసీ నీరు ఎంత స్వచ్ఛంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. మూసీ నదిపై హైదరాబాద్ నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. వీటిలో పురానాపూల్ అత్యంత పాత వంతెన. హైదరాబాద్ గుండా సుడుల సయ్యాటలు ఆడుతూ సందర్శకులను అలరిస్తూ వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన మూసీ నదిపట్ల అప్పటి ఉమ్మడి పాలకుల స్వార్థపూరిత వైఖరి వలన ప్రజల ఆరోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఏ ప్రభుత్వం వచ్చినా మాటలతో కాలం వెళ్లబుచ్చడమే కానీ మూసీ శుద్ధి కార్యాచరణకి నడుము కట్టలేదు. విపరీతమైన పారిశ్రామిక కారిడార్లకు అనుమతులు ఇచ్చి వాటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలకు డంపింగ్ యార్డ్ లాగా మారింది. 1908 సెప్టెంబర్ 28న వచ్చిన వరదల వలన మూసీ ఉగ్ర రూపాన్ని జంట నగరాల ప్రజలు చవిచూశారు. అప్పటి అనుభవాల నుండి కొంత మేరకు ఆధునీకరణ చేసినా ఎక్కడా కూడా ఈ నది ప్రక్షాళన కార్యక్రమం ఎంచుకోలేదు. ఫలితంగా ఇప్పటికీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్వార్థమే పరమావధిగా భావిస్తున్న రాజకీయ నాయకులకు ప్రజల ఆరోగ్యం, ప్రకృతి గమనం గురించిన ధ్యాస ఉండదు అనేది కాలం నిరూపిస్తున్నది. ఈ నది పరివాహక ప్రాంతంలో ప్రజలు, పశుపక్ష్యాదులు అనేక అవస్థలు పడుతున్నారు. విషపు నీళ్లతో, విషపుగాలితో పండిన పంటలు తినడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. జీవవైవిధ్యం దెబ్బతింటున్నది. గత పాలకుల వలనే స్వరాష్ట్ర పాలకులు కూడా మూసీ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. తెలంగాణ వస్తే మూసీకి మునుపటి కళ వస్తుంది అనుకున్న వాళ్లకు నిరాశే మిగిలింది.



మూసీ అంటేనే దుర్గంధాలకు నెలవు అనే భావన నెలకొన్నది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో మన చరిత్ర సంస్కృతి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఉపన్యసించిన వారికి మూసీ నదీ హైదరాబాద్ చరిత్ర, సంస్కృతిలో విడదీయలేని అనుబంధం అనేది మరిచి గత పాలకుల వలనే పాలన కొనసాగిస్తున్నారు. 68 శాతం ప్రజలు ఆర్థరైటిస్, 79 శాతం ప్రజలు చర్మ వ్యాధులతో, 44 శాతం ప్రజలు డయేరియా బారినపడి అవస్థలు పడుతున్నారు. నవయవ్వనంతో ఉరకలెత్తే మునుపటి మూసీనది లాగా జలకళ ఉట్టిపడేలా ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన గాలి, నీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నది. ఉమ్మడి నల్గొండ ప్రజల బాధలు వర్ణనాతీతం. ఫ్లోరిన్ భూతం పట్టిపీడిస్తున్నది. భూగర్భజలాలు విషపూరితమై స్వచ్ఛమైన జలాలకు బదులు విషపుజలాలుటల ఊయాలలోనే ఊపిరి వదులుతున్నారు. ఈ విషాలన్నింటి మూలంగా పర్యావరణ కాలుష్యం పెరిగిపోయి శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బందిపడుతున్నారు. కిడ్నీ సమస్యలతో సతమతమై ఆర్థిక బాధలకు తాళలేక అటు అనారోగ్యం ఇటు ఆర్థిక కష్టాలతో తట్టుకోలేక ఆత్మహత్యల పాలవుతున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజ అభివృద్ధి పురోగమిస్తోంది. ఆరోగ్యవంతమైన మానవుడు ఉత్పత్తిలో భాగం అయినప్పుడు ఉత్పాదకత పెరుగుతుంది. సగటు దేశ, వ్యక్తి ఆదాయం పెరుగుతుంది. ఆర్థికవృద్ధిరేటు దూసుకెళ్తుంది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. ఒకప్రొఫెసర్ ముందుగానే మూసీనది ద్వారా వస్తున్న ప్రమాదాన్ని గుర్తించి, ప్రజలు పడుతున్న అవస్థలు చూసి ప్రభుత్వాలు తాము ఇచ్చిన హామీల్లో ఒక్కటైన మూసీ సుందరీకరణను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు సుదీర్ఘ పాదయాత్ర ప్రారంభించారు. అడుగుఅడుగు కదుపుతూ హైదరాబాద్ మహానగరం గుండా సాగుతున్న ఈ పాదయాత్ర చరిత్రలో లిఖించదగినది. తన వ్యక్తి గత పనులకు వెచ్చించే సమయాన్ని ప్రజాప్రయోజనం కోసం వినియోగిస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ ప్రభుత్వానికి తన బాధ్య తను గుర్తు చేస్తూ సాగుతున్న ఈ పాదయాత్రలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, సామాజిక కార్యక్రమాలు భాగస్వామ్యం అవుతున్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. ప్రజలను, ఇతర జీవజాతిని, ప్రకృతిని బతికించుకో వడం ఇప్పుడు మన ముందున్న తక్షణ కర్తవ్యం. మూసీని శుద్ధిచేసి పర్యావరణపరిరక్షణ, ప్రజల ఆరోగ్యాలు కాపాడాల్సిన బాధ్యత గుర్తెరిగి ప్రభుత్వం మూసీ నది సుందరీకరణ కార్యాచరణకు పూనుకోవాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నార్కోటిక్స్‌బ్యూరో ముంబయిజోన్‌చీఫ్‌పై సిబిఐ కేసు



**న్యూఢిల్లీ, మే 12:** బాలివుడ్ బాద్‌షా షారుక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ఖాన్ కేసును పర్యవేక్షించిన యాంటి నార్కోటిక్స్ అధికారి సమీర్ వాంఖడేపై సిబిఐ అధికారులు శుక్రవారం అవినీతికేసును నమోదుచేసారు. షారుక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ను అరెస్టుచేసిన కేసులో ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వాంఖడే నివాసం ఇతర కార్యాలయాల్లోనూ సిబిఐ సోదాలు నిర్వహించింది. వాంఖడే ముంబయి జోన్ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సిబి)కి జోనల్ చీఫ్‌గా ఉన్నారు. వాంఖడేతో పాటు మరి కొందరు అధికారులే 2021లో నగర కోస్తా తీరంలో ఉన్న వాణిజ్య నౌకపై దాడిచేసి షారుక్ కుమారుడు మరికొందరిని అరెస్టుచేసారు. సరైన ఆధారాలు లేవని నార్కోటిక్ అధి కారులు నమోదుచేసిన అభియోగాలు న్యాయస్థానంలో కోర్టు కొట్టివేసింది. దీనితో ఆర్యన్‌ఖాన్ నాలుగు వారాల జైలు జీవితం నుంచి విముక్తి పొందారు. గత ఏడాది మేనెలలోనే కోర్టు ఆర్యన్‌ఖాన్‌పై నమోదుచేసిన అభి యోగాలన్నింటినీ సాక్ష్యాధారాలు లేనందున కొట్టివేసింది.

# 68మంది న్యాయాధికారుల పదోన్నతులపై సుప్రీం స్టే!




**న్యూఢిల్లీ, మే 12:** గుజరాత్‌లో 68మంది జ్యుడీషియల్ అధికారులకు కల్పించిన పదోన్నతులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ పదోన్నతులు సీనియారిటీ, నిబంధనలకు అనుగుణంగాను ప్రతిభ ఆధారంగాను జరగలేదని సుప్రీం బెంచ్ అభిప్రాయపడింది. జస్టిస్ ఎంఆర్‌షా, జస్టిస్ సిటిరవికుమార్‌లతోకూడిన బెంచ్ ప్రస్తుతం గుజరాత్ హైకోర్టు సిఫారసుల ప్రకారం ఇచ్చిన పదోన్నతులపై స్టేవిధించింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్‌పైనా స్టే అమలవుతుందని వెల్లడించింది. ప్రస్తుతం హైకోర్టు సిఫారసులపై సుప్రీంకోర్టులో అప్పీలు విచారణ అనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని బెంచ్ వెల్లడించింది. పదోన్నతులు పొందిన 68 మంది అధికారుల్లో రాహుల్‌గాంధీకి క్రిమినల్‌పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన సూరత్‌మేజిస్ట్రేట్ హరీష్ హస్ముఖ్‌భాయ్ వర్మకూడా ఉన్నారు. ఆయన్ను జిల్లాజడ్జికేడర్‌కు పదోన్నతి కల్పించారు. ఆయనకు రాజ్‌కోట్‌లో పోస్టింగ్‌కూడా ఇచ్చారు. నియామకాల నిబంధనలు, జిల్లాజడ్జిల పోస్టులు భర్తీ 65శాతం ప్రతిభ సీనియారిటీ ఆధారంగా జరుగుతాయని, అంతేకాకుండా అభ్యర్థులు అర్హత పరీక్షలను కూడా పూర్తిచేయాల్సి ఉంటుందని, వాటిప్రకారం మాత్రమే పదోన్నతులు జరుగుతాయని వాదించారు. ఈఏడాది ఏప్రిల్ 13వ తేదీ ఇందుకు సంబంధించి నోటీసు జారీచేసింది. ఆ తర్వాత మళ్లీ 28వ తేదీ నోటీసులు జారీచేసింది. జస్టిస్ షా, జెబి పార్దీవాలాలు ఈకేసులో రాష్ట్రం పదోన్నతుల ఉత్తర్వులు క్రమబద్ధమైన పద్ధతిలో జరగలేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రప్రభుత్వం తన ఉత్తర్వుల జారీలో నిబంధనలు అతిక్రమించిందని వెల్లడించారు. నోటీసులు జారీచేసిన తర్వాతనే రాష్ట్రప్రభుత్వం పదోన్నతుల ఉత్తర్వులు జారీచేయడం గర్హనీయమని అన్నారు. ఈపదోన్నతులు కోర్టుప్రొసీడింగ్స్‌కు లోబడి ఇవ్వడంజరిగిందని బెంచ్ గతనెల 28వ తేదీనే స్పష్టంచేసింది. ఉత్తర్వులు జారీచేసేలోపే హడావిడిగా పదోన్నతులు ఉత్తర్వులు జారీచేయడంపట్ల గుజరాత్‌ప్రభుత్వం నిబంధనలు అతిక్రమించిందని సుప్రీం న్యాయమూర్తులు పేర్కొన్నారు. 28వ తేదీ ఇచ్చిన ఉత్తర్వుల్లో సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వివరణకోరింది. రాష్ట్రం అంత హడావిడిగా పదోన్నతులు జారీచేయడంలో కలుగజేసుకోవాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించింది. ఈనెల 15వ తేదీ జస్టిస్ షా రిటైర్ అవుతుండటంతో సుప్రీం ప్రధాన న్యాయమూర్తి డివైచంద్రచూడ్ మరొక న్యాయమూర్తిని ఈ బెంచ్‌కు కేటాయించాల్సి ఉంటుంది. సీనియర్‌సివిల్‌జడ్జికేడర్‌లో ఉన్న ఇద్దరు న్యాయాధికారులు ఈపిటిషన్ దాఖలుచేసారు. ప్రతివాదులుగా గుజరాత్‌హైకోర్టు ప్రతినిధిగా రిజిస్ట్రార్‌జనరల్, గుజరాత్‌ప్రభుత్వం తరపున న్యాయశాఖ కార్యదర్శిలను చేర్చారు. రవికుమార్, సచిన్‌లు ఇద్దరూ కూడా అర్హత పరీక్షకు హాజరయ్యారు. వాస్తవానికి సచిన్‌కు అందరికంటే ఎక్కువ మార్కులు వచ్చినా వీరిద్దరికీ పదోన్నతులు కల్పించకపోవడంపై తీవ్ర అన్యాయం జరిగిందని వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# అమెరికాలో పెను భూకంపం

**వాషింగ్టన్, మే 12:** అమెరికాలో పెను భూకంపం సంభవించింది. కాలిఫోర్నియాను వణికించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.5గా రికార్డయింది. ఈ భూకంపం వల్ల ప్రాణ హాని సంభవించినట్లు ఇప్పటి వరకు తెలియలేదు. కొంత మేర ఆస్తి నష్టం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. భూకంపం ధాటికి కొన్ని భవనాలు బీటలు వారినట్లు యుఎస్ మీడియా వెల్లడించింది. కాలిఫోర్నియా ఉత్తరప్రాంతంలో ఆ దేశ కాలమానం ప్రకారం సాయంత్రం 4.19 నిమిషాలకు భూమి కంపించింది. కాలిఫోర్నియా ఉత్తర ప్రాంతంలోని సియారా నెవెడా, ప్లూమాస్ కంట్రీ, లేక్ అల్మనార్, లాస్సెన్ నేషనల్ పార్క్ సమీపంలోని సుసాన్ విల్లె టౌన్‌ను భూకంప కేంద్రంగా గుర్తించారు. ఉపరితలం నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల లోతున ఫలకాల్లో చోటు చేసుకున్న కదలికల వల్ల భూమి ప్రకంపించినట్లు యుఎస్ జియాలాజికల్ సర్వే తెలిపింది. దీని తీవ్రత సుమారు 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న సాక్రమెంటో సిటీలో కనిపించింది. భూకంపం సంభవించిందంటూ సాక్రమెంటోల నివాసులు ట్వీట్ల ద్వారా తెలియచేశారు. వస్తువుల కదలికలకు సంబంధించిన విడియో క్లిప్పింగ్స్‌ను ట్వీట్ చేశారు. భూమి కంపించిన వెంటనే స్థానికులు రోడ్డు మీదికి పరుగులు తీశారు. ప్రధాన భూకంపం తర్వాత కూడా స్వల్పంగా భూ ప్రకంపనలు సంభవించాయి. వాటి తీవ్రత రిక్టర్ స్కేలుపై గరిష్టంగా 3.1గా రికార్డయినట్లు యుఎస్ జియాలాజికల్ సర్వే పేర్కొంది. భూకంప ప్రభావం సాక్రమెంటో సిటీ, ప్లేసర్, ఎల్ డొరాడో, సాన్ సొవాక్విన్, సొలానో, కొలుస, నెవడా, యోలో, రెనో వంటి ప్రాంతాల్లో కంపించినట్లు తెలిపింది. దీంతో స్థానికులు ఇళ్లల్లోకి వెళ్లడానికి భయపడ్డారు. చాలాసేపటి వరకు రోడ్ల మీదే కాలం గడిపారు.

### లక్షల్లో వ్యూస్ కోసం

# విమానం కూల్చివేస్తూ యూట్యూబర్ సెల్ఫీ

**కాలిఫోర్నియా, మే 12:** యూట్యూబ్‌లో మిలియన్లకొద్దీ వ్యూస్ ఉండాలన్న పిచ్చితో ఒక యువ యూట్యూబర్ తన సింగిల్ ఇంజన్ విమానాన్ని అడవుల్లో కూల్చివేసిన వైనం అధికారుల దృష్టికి వచ్చింది. అంతేకాకుండా చేతిలో సెల్ఫీస్టిక్, పారాచూట్‌డ్రెస్‌తో ఇంజన్‌డ్రైవింగ్‌సీటులోనే కనిపించిన యూట్యూబర్ ట్రెవర్‌జాకబ్ అమెరికా పౌరవిమానయాన నిబంధనలను ఉల్లంఘించాడని, ఆరోపణలు రుజువైతే గరిష్టంగా 20ఏళ్లపాటు జైలుశిక్షపడుతుందని అధికారులు వెల్లడించారు. తన విమానం కూలిపోతున్న విడియోను సుమారు 30 లక్షలమంది వీక్షించారని జాకబ్ విచారణలో అధికారులకుసైతం వెల్లడించిన వైనం చూసి దర్యాప్తుబృందం విస్తుపోయింది. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రైవేటు పైలట్ సర్టిఫికేట్‌ను రద్దుచేసింది. 29 ఏళ్ల ట్రెవర్‌జాకబ్ యూట్యూబర్‌గా చేస్తున్న సాహసాలు ఒక్కోసారి ప్రాణాపాయానికి దారితీసినా వెనుకాడటంలేదు. ఈ సింగిల్ ఇంజిన్ విమానం కూల్చివేస్తూ తీసుకున్న సెల్ఫీ 2న021 డిసెంబరు నాటిదని తేలింది. తన విమానాన్ని కాలిఫోర్నియాలోని లాస్‌పాడ్రెస్ నేషనల్ ఫారెస్టులో కూల్చివేసాడని తేలింది. ఈ విడియోకు నేను నావిమానాన్ని కూల్చేసా అన్న టైటిల్‌తో విడుదలచేసాడు. అయితే విచారణలో విమానంలో సాంకేతిక లోపాలున్నాయని అందువల్లనే కూలిపోయిందని చెప్పాడు. ముందు ప్రమాదవశాత్తూ కూలిపోయిందనే భావించిన ఏవియేషన్ అధికారులు నిబంధనల ప్రకారం ముందు సాంకేతికలోపం ఏర్పడితే ఎయిర్‌కంట్రోల్ సిబ్బందిని సంప్రదించాలి, ఇంజన్ రీస్టార్ట్‌కు కృషిచేయాలని, గ్లైడింగ్ రేంజిలో మరికొన్ని సురక్షిత ప్రాంతాలున్నా అటవీప్రాంతంలోనే కూల్చివేసినట్లు తేల్చారు. విమానం కూలిపోయిన తర్వాత యూట్యూబర్ విమానశకలాలను కూడా అక్కడినుంచి తరలించినట్లు వైమానిక అధికారులు గుర్తించారు. యూట్యూబర్ తాను అనుభవజ్ఞుడైన పైలట్, స్కైడైవర్‌నని చెప్పాడు,. తన ఏకైక సింగిల్‌విమానాన్ని దక్షణ కాలిఫోర్నియాలోని లాంపాక్ ఎయిర్‌పోర్టునుంచి సియర్రా నెవాడా పర్వతాల్లోని మామ్మూత్ సరస్సులవేపు ఎప్పుడూ వెళ్లలేదన్నాడు. లాస్‌ఏంజెల్స్ కోర్టులో తన అభ్యర్థనలను దాఖలుచేయాలనినిర్ణయించాడు. అయితే నేరం రుజువైతే ఆతనికి 20 ఏళ్ల జైలుశిక్ష ఖాయం అని వైమానిక అధికారులు చెపుతున్నారు.



# మూడునెలలపాటు ఎయిర్ఇండియా పైలట్ లైసెన్సు రద్దు

**న్యూఢిల్లీ, మే 12:** పౌరవిమానయానశాఖ డైరెక్టర్‌జనరల్ ఎయిర్ ఇండియా పైలట్ లెసెన్సునుమూడునెలలపాటు సస్పెండ్‌చేసింది. కాక్‌పిట్‌లోకి మిత్రుల్ని అనుమతించినందుకు నిబంధనలు ఉల్లంఘించాడని లైసెన్సును సస్పెండ్‌చేసింది. గత ఫిబ్రవరి 27వ తేదీ ఢిల్లీ దుబాయి విమానంలో పైలట్ తన మిత్రడిని కాక్‌పిట్‌లోకి తీసుకెళ్లాడు. పైలట్ లైసెన్సు సస్పెండ్‌చేయడమేకాకుండా ఎయిర్‌ఇండియాకు సరైన చర్యలు తీసుకోనందుకుగాను 30 లక్షల జరిమానా విధించింది. పాలనాపరమైన చర్యలు తీసుకోవాలని కోప్యాసింజర్‌పైనా చర్యలు తీసుకోవాలని డిజిసిఎ ఆదేశించింది. అలాగే నిర్దిష్టకాలం పాటు ఆమె మేనేజిరియల్ విధులను కూడా సస్పెండ్‌చేయాలని ఆదేశించింది. ఢిల్లీ దుబాయిరూటులో ఎఐ915 విమ3ఆనంలో ఈసంఘటన జరిగింది. విమానం క్రూసిబ్బందిలో ఒకరినుంచి ఎయిర్ ఇండియా సిఇఒకు ఫిర్యాదుకూడా అందింది. అయితే ఇప్పటిఈరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఎయిర్‌ఇండియాకు సైతం జరిమానా విధించింది. చర్యలు తీసుకోవడంలో జాప్యంచేసినందుకుగాను డిజిసిఎకు ఫిర్యాదుచేసారు. దీనిపై స్పందించిన డిజిసిఎ వెంటనే చర్యలుచేపట్టింది.

# రూ.30 వేల ఉద్యోగిని.. రూ.30 లక్షల టివి

### 10 లగ్జరీ కార్లు, 100 పెంపుడు కుక్కలు

### ఒక్క రోజు తనిఖీల్లోనే రూ.7 కోట్ల ఆస్తులు బట్టబయలు

### మధ్యప్రదేశ్‌లో ఓ చిరు అధికారిణి అవినీతి చిట్టా

**భోపాల్, మే 12:** మధ్యప్రదేశ్‌లో ఓ ప్రభుత్వ అధికారిణి(ఒప్పంద ఉద్యోగిణి) భారీ మొత్తంలో అవినీతికి పాల్పడినట్లు అవినీతి నిరోధకశాఖ అధికారులు గుర్తించారు. ప్రభుత్వశాఖలో చిరు ఉద్యోగిగా చేరిన ఆమె దశాబ్దకాలంలోనే కోట్లాది రూపాయాలు అక్రమంగా కూడబెట్టింది. ఆమె ఇంట్లో 20 వాహనాలుండగా, వాటిలో 10వరకూ లగ్జరీ కార్లు. రూ.30 లక్షల విలువచేసే 98 అంగుళాల అత్యాధునిక టివి సెట్‌తోపాటు ఇతర ఆస్తులు, 100 వరకూ పెంపుడు కుక్కల్ని అధికారులు కనుగొన్నారు. ఒక్కరోజు తనిఖీల్లోనే దాదాపు రూ.7 కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించారు. భోపాల్‌కు చెందిన హేమామీనా(36) మధ్యప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌లో 2011లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగంలో చేరారు. ప్రస్తుతం ఆమె ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నెలకు రూ.30 వేల జీతం తీసుకునే మీనా..ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారని అవినీతి నిరోధకశాఖకు 2020లో ఫిర్యాదు అందింది. ఈ క్రమంలోనే లోకాయుక్త స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగానికి చెందిన బృందం గురువారం సాధారణ దుస్తుల్లో మీనా ఇంటికి వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడికి చేరుకోగానే గేట్ దగ్గర అధికారులను వాచ్‌మెన్ తొలుత అడ్డుకోగా..సోలార్ ప్యానెల్స్ రిపేర్ చేసేందుకు వచ్చామని చెప్పి లోపలికి వెళ్లారు. ఇంట్లోకి వెళ్లగానే మీనాను తమ కస్టడీలోకి తీసుకొని తనిఖీలు ప్రారంభించారు. మీనాకు వచ్చే ఆదాయంకన్నా ఆమె ఆస్తుల విలువ 232 శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఆమె తొలుత 20 వేల చదరపు అడుగుల వ్యవసాయ భూమిని ఆమె తండ్రి పేరుమీద కొనుగోలు చేశారు. ఆ తర్వాత ఆ స్థలంలో రూ.కోటితో లగ్జరీ విల్లాను నిర్మించారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చేపట్టే ప్రాజెక్టుల కోసం తీసుకొచ్చిన నిర్మాణ మెటీరియల్‌ను మీనా తన ఇంటి కోసం వినియోగించినట్లు అధికారులు గుర్తించారు. ఆమె ఇంట్లో 100 పెంపుడు కుక్కలు, 20కి పైగా మేలుజాతి పశువులు, అత్యంత ఖరీదైన ఆధునిక వ్యవసాయ పరికరాలువంటి వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కుక్కలకు రొట్టెలు తయారు చేయడానికి ఓ రోటీ మిషన్ ఆమె ఇంట్లో ఉంది. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన విలువైన పరికరాలను ఆమె ఇంట్లో గుర్తించారు. రైసెన్, విదిశ జిల్లాల్లోనూ ఆమెకు వ్యవసాయ భూములు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె ఆస్తులపై తనిఖీలు ఇంకా కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

# ది కేరళ స్టోరీ ప్రదర్శన నిలిపివేతపై బెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు




**న్యూఢిల్లీ, మే 12:** ది కేరళ స్టోర్ణీ సినిమా ప్రదర్శనను నిలిపివేసిన విషయంలో సుప్రీంకోర్టు పశ్చిమబెంగాల్‌తోపాటు తమిళనాడు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. బెంగాల్‌లో ఈ సినిమాపై అక్కడి టిఎంసి ప్రభుత్వం నిషేధం విధించింది. కాగా, తమిళనాడులో మాత్రం అక్కడి స్టాలిన్(డిఎంకె) ప్రభుత్వం ఈ సినిమాపై నిషేధం విధించలేదు. కానీ, శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదమున్నదని భావించిన అక్కడి థియేటర్ యజమానులు ఈ సినిమాను ప్రదర్శించొద్దని నిర్ణయించారు. దాంతో, ఈ సినిమా నిర్మాతలు ఈ రెండు రాష్ట్రాల్లో తమ సినిమా ప్రదర్శనపై ఉన్న ఆంక్షల్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఈ సినిమా దేశవ్యాప్తంగా ప్రదర్శితమవుతోంది. అలాంటపుడు మీ ప్రభుత్వం దీనిని ఎందుకు నిషేధించింది..? దాని వెనుక ఉన్న హేతుబద్ధత ఏమిటి..? అని బెంగాల్ ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఈ నెల 16 వరకెల్లా ఆ రెండు ప్రభుత్వాలు తమ స్పందన తెలియజేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన బాధితులు

### 68.73 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 12:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ సుడులు తిరుగుతూనే ఉంది. చిన్నచిన్నదేశాలు ఈవైరస్ తాకిడికి ఆందోళన చెందుతున్నాయి. శుక్రవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.73 లక్షలమందిచనిపోయారు. మరో 39,052 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికికరోనా సోకి వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6329 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా ఉంటే మరో 20.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా సోకివారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6310 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకపైగా నమోదుకాగా మరో 25.50 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.70కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,651 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,489 మందిపరిస్థితి మరింత ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకు పైగాబాధితులుంటే వారిలో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,194 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 27,611 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,722 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది.

# మోడీ మన్ కీ బాత్ వినలేదని 36 మంది నర్సింగ్ స్టూడెంట్లపై చర్యలు

**ఛండీగఢ్, మే 12:** ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ వందో ఎపిసోడ్ వినలేదని కాబోయే నర్సులపై కాలేజ్ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకుంది హాస్టల్‌లో ఉంటున్న సదరు విద్యార్థులు వారం పాటు బయటకు వెళ్లేందుకు వీల్లేదంటూ ఆదేశాలు జారీచేసింది. పదే పదే చెప్పినా, మన్ కీ బాత్ వినకుంటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా సదరు విద్యార్థులు వినలేదని ఆరోపించింది. దీంతో చర్యలు తీసుకోక తప్పట్లేదని 36 మంది నర్సింగ్ స్టూడెంట్లకు నోటీసులు పంపించింది. ఛండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ ఈ చర్యలు తీసుకుంది. ఏప్రిల్ 30న ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమం వినేందుకు మెడికల్ కాలేజీ ఏర్పాట్లు చేసింది. విద్యార్థులంతా తప్పకుండా ఈ కార్యక్రమం వినాలని ఆదేశించింది. కాలేజ్ సెమినార్ హాలులో ఏర్పాట్లు చేశామని, తప్పకుండా హాజరుకావాలని పదే పదే సూచించింది. హాజరుకాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు కాలేజ్ హాస్టల్‌లోనూ వార్డెన్ స్టూడెంట్లకు తెలిపారు. అయినప్పటికీ, నర్సింగ్ స్టూడెంట్లు 36 మంది మన్ కీ బాత్ వినే కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. దీంతో తాజాగా వారిపై చర్యలు తీసుకుంటూ కాలేజ్ మేనేజ్‌మెంట్ నోటీసులు పంపించింది. వారం పాటు కాలేజ్ హాస్టల్ నుంచి బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని అందులో పేర్కొంది. మరోపక్క మెడికల్ కాలేజ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎంపీ మహువా





మొయిత్రా ఈ ఘటనపై స్పందిస్తూ, మోడీ మన్ కీ బాత్‌ను తాను కూడా ఎప్పుడూ వినలేదని, మరి తనపైనా చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించారు.

తాను కూడా తన ఇంట్లో నుంచి వారం పాటు బయటకు వెళ్లకుండా నిషేధిస్తారా? అని ఆలోచిస్తుంటే భయమేస్తోందని వ్యంగ్యంగా ట్వీట్ చేశారు.

ఛండీగఢ్ మెడికల్ కాలేజీ తీరుపై సోషల్ మీడియాలోనూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# సుడులు తిరుగుతున్న మోఖా తుఫాన్ చిత్రీకరించిన ఇన్ శాట్ ఉపగ్రహం

**న్యూఢిల్లీ, మే 12:** బంగాళాఖాతంలో ఏర్పడిన మోఖా తుఫాన్ మరింత బలపడి శుక్రవారం ఉదయం అతి తీవ్ర తుఫాన్‌గా మారింది. మధ్య ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న మోఖా తుఫాన్



ఉత్తర దిశగా గంటకు 13 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. కాగా మోఖా తుఫాన్‌ను అంతరిక్షం నుంచి భారత వాతావరణ ఉపగ్రహం ఇన్ శాట్-3 డిఆర్ చిత్రీకరించింది. వందల కిలోమీటర్ల దూరం నుంచి గాలులను, మేఘాలను బలంగా ఆకర్షిస్తూ, సుడులు తిరుగుతున్న మోఖా తుఫాన్ వలయాన్ని ఇన్ శాట్ ఉపగ్రహంలోని అత్యాధునిక కెమెరాలు బంధించాయి. ఇందులో సైక్లోన్‌ఐ స్పష్టంగా ఏర్పడిన వైనం వెల్లడవుతోంది. ఇక మోఖా తుఫాన్‌పై భారత వాతావరణ సంస్థ (ఐఎండి) తాజా బులెటిన్ విడుదల చేసింది. పోర్టుబ్లెయిర్‌కు పశ్చిమ వాయవ్య దిశగా 530 కిలోమీటర్ల దూరంలోనూ, బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్‌కు దక్షిణ నైరుతి దిశగా 950 కిలోమీటర్ల దూరంలోనూ, మయన్మార్‌లోని సిట్వే తీరానికి దక్షిణ నైరుతి దిశగా 870 కిలోమీటర్ల దూరంలోనూ కేంద్రీకృతమై ఉంది. ఇది మరింత బలపడి ఉత్తర ఈశాన్య దిశగా పయనిస్తుందని, మే 14 మధ్యాహ్నం నాటికి కాక్స్ బజార్ (బంగ్లాదేశ్), క్యాక్ ప్యు (మయన్మార్) మధ్య తీరం దాటనుందని ఐఎండి అంచనా వేసింది. దీని ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు, ఎపి, తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మోఖా తీరం చేరితే బంగ్లాదేశ్, మయన్మార్‌లో విలయం తప్పదని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు. భూభాగంపైకి చేరే సమయానికి మోఖా తీవ్ర తుఫాన్‌గానే ఉంటుందని, గంటకు 75 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులకు, కుంభవృష్టి వర్షాలకు పేద దేశాలైన బంగ్లాదేశ్, మయన్మార్ అల్లకల్లోలం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1575, మృతులు 12

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,78,179


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1575 కేసులు నమోదయ్యాయి. మృతి 12 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,78,179కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,28, 417మంది కోలుకోగా 18 ,009మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,753చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,096కి చేరగా,80,18,345మంది వరకు కోలుకున్నారు.1,48,541మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,02,618కి చేరింది.అందులో 68,25,613మంది కోలుకున్నారు. 71,890 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,604కి చేరింది.అందులో 40,46,794మంది కోలుకున్నారు. 40,353 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,177కి చేరింది. అందులో 35,71,463మంది కోలుకున్నారు. 38, 075మంది మరణించారు.

# కోర్టు ఆదేశాలను కేంద్రం ధిక్కరిస్తోంది: సుప్రీంకు కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, మే 12:** కేంద్రం కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తీర్పు ప్రకారం తాను తీసుకుంటోన్న చర్యలకు అడ్డుతగులుతోందని, ఢిల్లీ ప్రభుత్వ సేవల విభాగం కార్యదర్శి ఆశీషన మోరె బదలీని అమలు చేయడం లేదంటూ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఐఎఎస్‌లు సహా ఇతర అధికారుల బదలీలు, నియామకాలపై ఢిల్లీ ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని గురువారం సుప్రీం తీర్పు వెలువరించిన విషయం విదితమే. దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చర్యలు ప్రారంభించారు. అభివృద్ధికి ఆటంకం కలిగించే అధికారుల భరతం పడతానని హెచ్చరించిన ఆయన, ఆశీష్‌ను విధుల నుంచి తప్పించారు. ఇదే ప్రస్తుత వివాదానికి కారణమైంది. ఈ విషయాన్ని ఢిల్లీ ప్రభుత్వం తరపున ఏఎమ్ సింఘ్వీ సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. మేం ఎవరిని బదలీ చేయమని వారు చెబుతున్నారు. కోర్టు తీర్పు ప్రకారం నేను ధిక్కరణ పిటిషన్ వేయొచ్చే. కానీ దానికి సమయం పడుతుంది. అందుకే మీరు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను అని సింఘ్వీ కోర్టుకు వెల్లడించారు. వచ్చే వారం దీనిపై వాదనలు వినేందుకు ప్రధాన న్యాయమూర్తి అంగీకరించారు. అందుకే ఓ బెంచ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే ఆప్ ప్రభుత్వం ఆశీష్ మోరెను బదలీ చేసి, ఆయన స్థానంలో ఢిల్లీ జల్ బోర్డు మాజీ సిఇం ఎ.కె.సింగ్‌ను నియమించింది.

# అవసరమైతే మళ్లీ సుప్రీంకు వెళ్తా: ఉద్ధవ్



**ముంబై, మే 12:** శివసేన వర్సెస్ శివసేన వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సిఎం ఏక్ నాథ్ షిండే, బిజెపికి మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే సవాలు విసిరారు. ఎన్నికలకు వెళ్దాం రమ్మంటూ ఛాలెంజ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలకు వెళ్దాం రండి. ప్రజలే అంతిమ నిర్ణయం తీసుకుంటారు. నేను రాజీనామా ఇచ్చినట్టే, నైతిక బాధ్యత వహించి సిఎం కూడా రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. గత యేడాది తిరుగుబాటు చేసి, తన ప్రభుత్వం పడిపోవడానికి కారణమైన శివసేన ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీనిపై నిర్ణీత సమయంలోగా తగిన నిర్ణయం తీసుకోకుంటే మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం స్పీకర్ విదేశాల్లో ఉన్నారు. ఆయన తిరిగి రాగానే ఎమ్మెల్యేపై అనర్హత వేటుపై నిర్ణయం తీసుకోవాలి అని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. దేశంలో నిస్సిగ్గు వ్యవహారాలు జరుగుతన్నాయని, వాటిని ఆపాలని ప్రధాన మంత్రితని కోరుతున్నా. మహారాష్ట్ర పేరు ప్రతిష్టలను దిగజార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటివి జరగడానికి వీల్లేదు అని అన్నారు. గతేడాది మహారాష్ట్రలో రాజకీయ సంక్షోభం సమయంలో మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టిన విషయం విదితమే. ఈ నేథప్యంలో కోష్యారీపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. ఒకరిపై చర్యలు తీసుకుంటే, ఇంకెవరూ ఇలాంటి చట్టవిరుద్ధమైన పనులు చేయరని అన్నారు.

# ఎన్ఆర్ఐ అకాడమీపై ఇడి నజర్ - రూ.306 కోట్ల ఆస్తుల జప్తు

**న్యూఢిల్లీ, మే 12:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక వైద్యకళాశాల పాలకవర్గ ప్రతినిదుల కార్యాలయంకు చెందిన 307 కోట్లరూపాయల ఆస్తులను ఇడి జప్తుచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలో కేసులునమోదుచేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఈ ఆస్తులను జప్తుచేసినట్లుప్రకటించారు. కొవిడ్‌రోగులనుంచిమాత్రమేకాకుండా కళాశాలల్లోప్రవేశం పొందగోరే విద్యార్థులనుంచి కూడా భారీ మొత్తాలువసూలుచేసి వాటిని మొత్తం ఇతర ఖాతాలకు బదలాయిస్తున్నట్లు ఇడి ఆరోపించింది. గుంటూరుజిల్లాలోని ఎన్ఆరః అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్‌లు నిమ్మగడ్డ ఉపేంద్రనాద్, మణి అక్కినేని అనే వారిపైనా చర్యలు తీసుకుంటున్నట్లుప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 15.61 కోట్ల బ్యాంకు ఖాతాల నగదును కూడా స్తంభింపచేసినట్లు ఇడి వివరించింది. భూములు,భవనాలు ఈ సంస్థకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లలోకూడా ఉన్నాయని ఇడి వివరించింది. మొత్తం జప్తుచేసిన ఆస్తుల విలువ మనీలాండరింగ్ నిరోధకచట్టం కింద మదింపుచేస్తే రూ.307.61 కోట్లవరకూ ఉన్నట్లు ఇడి ప్రకటించింది. ఎన్ఆర్ఐఅకాడమి అధికారులు, సభ్యులు అక్రమపద్ధతుల్లో సొసైటీ భారీ మొత్తాలను వారి వ్యక్తిగతలబ్దికోసం మళ్లించారని ఆరోపించింది. కొవిడ్‌రోగులకు భారీ మొత్తాలు ఛార్జిచేసారని, ప్రభుత్వం సిఫారసుచేసిన రేట్లకు రెట్టింపు వసూలుచేసినట్లు ఇడి ఆరోపించింది. అయితే వీటిని ఎక్కడా రికార్డుల్లోచూపించలేదని, అలాగే ఎంబిబిఎస్, పిజి విద్యార్థులనుంచి మేనేజ్‌మెంట్ కోటా కింద భారీ మొత్తం నగదు వసూలుచేసారని ఇడి వెల్లడించింది. విద్యార్థులనుంచి విదేశీ కరెన్సీరూపంలో ఫీజులు వసూలుచేసిందని, అమెరికాలో వారికున్న కొన్ని సొసైటీలకు ఈ ఫీజులు చెల్లించినట్లు విదేశీ కరెన్సీని చూపించిందన్నారు. ఒక ప్రైవేటు లిమిటెడ్‌కంపెనీని స్థాపించారని, ప్రభుత్వపరిధిలోని ఎపిఎంఎస్‌ఐడిసినుంచి అనుచిత లబ్ధినిపొందారని, కొన్ని ప్రాజెక్టులను సాకుగా చూపి నిధులను డిపాజిట్‌చేసారని బ్యాంకు ఖాతాలకు బదులుగా ప్రైవేట్ లిమిటెడ్‌కంపెనీ ఖాతాలకు మళ్లించినట్లు ఇడి ఆరోపించింది. ఈ నిధులు సంస్థ అనుబంధ విభాగాలకుసైతం పన్నులు చెల్లించామన్న సాకుతో బదలాయించిందని, నిర్మాణరంగ కార్యకలాపాలకు బదిలీచేసిందని ఇడి వెల్లడించింది. సొసైటీ, సభ్యులపేరున మనీలాండరింగ్ కేసు నమోదుచేసామని, కేసుల ఆధారంగా ఇడి మనీలాండరింగ్‌కేసులు నమోదుచేసినట్లు తెలిపారు.

రైతు పోరుబాటలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పిల్లి

## దంపతులు

9 లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

### బంగారు కొండ కింద

# స్వీయ పర్యవేక్షణ

- పిల్లల ఆరోగ్య స్థితిని మెరుగుపరిచే దిశలో అడుగులు..
- జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రజలు అధికారులు, భాగస్వామ్యంతో ఆలోచన చేపట్టనున్నాం..
- మండల స్థాయిలో సోమవారం సమావేశం
- కలెక్టరు మాధవీలత, జేసీ తేజ్ భరత్

**రాజమండ్రి బ్యూరో మే 12 (ప్రభాతవార్త):** జిల్లాలో పౌష్టికాహారం లోపం, రక్తహీనత లోపం ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక బాధ్యత చేపట్టే దిశలో "బంగారుకొండ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా రూపొందిస్తు న్నామని జిల్లాలో కలెక్టర్ డా. కే. మాధవీ లత పేర్కొన్నారు. శు క్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశమందిరంలో జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో సమన్వయం శాఖల అధికారులతో బంగారు కొండ కార్యక్రమ అమలు పర్యవేక్షణ విధివిధానాల పై జిల్లా కలెక్టరు అధ్యక్షతన సమీక్షించడం జరిగింది.




- తరువాయి 7లో..



### "చంద్రన్న రైతు పోరుబాట" లో నియోజకవర్గ

# రైతు సమస్యలు

- ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే గానీ ధాన్యం కానుగోలు చేయని స్థితిలో ప్రభుత్వం
- తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆకుల రామకృష్ణ

**రావులపాలెం, మే 12 ( ప్రభాతవార్త) :** కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో అకాల వర్షాలవల్ల పంటనష్టపోయిన రైతుల సమస్యలను తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వివరించినట్లు టిడిపి తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆకుల రామకృష్ణ తెలిపారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గంలో జరుగుతున్న "చంద్రన్న రైతు పోరుబాట"లో చంద్రబాబును కలిసి రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆకుల మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో సీయం జగన్ మొద్దు నిద్రలో ఉన్నారని, వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకే తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు "చంద్రన్న రైతు పోరుబాట" పాదయాత్ర

- తరువాయి 7లో..

### కన్నుల పండుగగా వెంకటేశ్వర

# స్వామి కళ్యాణం

**వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ వేడుక**



**శంఖవరం మే12. ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ వేడుక శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. శంకవరం గ్రామంలో వేంచేసి ఉన్న ఆలయ ఆవరణలో సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ఉంచి పిఠాపురం కుంతి మాధవ స్వామి దేవస్థానం యజ్ఞకులు శ్రీ చక్రవర్తుల వెంకట మాధవ గోపాల కృష్ణమాచార్యులు పండిత బృందం కళ్యాణ వేడుక నిర్వహించారు . కళ్యాణ మహోత్సవంలో భాగంగా తెల్లవారుజామున స్వామివారికి పంచామృత అభిషేకం రజిత భరణ అలంకారం రజిత పుష్పాలతో అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. సాయంత్రం కళ్యాణ మహోత్సవం లో భాగంగా విగ్నేశ్వర పూజ పుణ్యా వచనం దీక్షాధారణ దజారోహణ. కన్యాదానం సుముహూర్తం తలంబ్రాలు వంటి కార్యక్రమాలను పలువురు దంపతుల చే పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. లోక శాంతి నిమిత్తం స్వామి అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రాల అర్థం పరమార్థం భక్తులు తెలియజేశారు. కళ్యాణం అనంతరం ప్రసాదం తలంబ్రాలను భక్తులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పర్వత కృష్ణ, అశోక్, గంగ అధిక సంఖ్యలోభక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



### పంట నష్టపోకుండా

# చర్యలు

- జెసి తేజ్ భరత్

**రాజమండ్రి బ్యూరో మే 12 (ప్రభాతవార్త):** వర్షాలు పడినప్పుడు రైతు నష్టపోకుండా ఎక్కడికక్కడ తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎన్ . తేజ్ భరత్ అన్నారు . కళ్ళాం వద్ద ఉన్న ధాన్యం దగ్గరలో గల మిల్లర్లకు తరలించేలా ప్రభుత్వం అఫ్ లైన్ సౌకర్యం కల్పించిందని రైతులు ఆ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. శు క్రవారం రబీ ధాన్యం

- మిగతా 7లో..

### 60 బస్తాల పిడిఎస్

# బియ్యం ఆటో సీజ్

**రాజమండ్రి బ్యూరో మే 12 (ప్రభాతవార్త) :** రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని కాతేరు సమీపములో ఒక్క అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం నెం. **AP 39 TH** 7141 లో పి.డి.ఎస్(చౌక బియ్యం) తో వెళ్ళుతుంది అన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులతో సదరు అశోక్ లేలాండ్ దోస్త్ వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, సదరు వాహనం నందు 60 బస్తాలలో సుమారు 3.000 మెట్రిక్ టన్నుల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించటమైనది. కాకినాడ జిల్లా లోని పిఠాపురం మండలంలోని బి.ప్రత్తిపాడు గ్రామమునకు చెందిన శ్రీ ఊట మణికంఠ వారి ఆదేశాల మేరకు బి.ప్రత్తిపాడు గ్రామమునకు చెందిన వాహన డ్రైవర్ శ్రీ ఊట అది విష్ణు వారు ఏలూరు జిల్లాలోని పెదపాడు మండలంలోని కొక్కిరపాడు గ్రామములోని మూడు ప్రాంతాల నుంచి బియ్యం బస్తాలను ఎక్కించుకుని బి.ప్రత్తిపాడు గ్రామమునకు తరలిస్తున్నాడు. సదరు బియ్యం రవాణాకు సంబంధించి సరైన బిల్లులు లేనందున సివిల్ సప్లయ్స్ అధికారులు, రాజమహేంద్రవరం రూరల్ వారు సుమారు రూ 6,20,000/- లు విలువ గల వాహనంను అందులో గల 3.000



మెట్రిక్ టన్నుల పి.డి.ఎస్(చౌక బియ్యం)ను సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి, పిడిఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న వాహన డ్రైవరు, ఓనర్, బియ్యం ఓనర్, సంబందిత వ్యక్తుల పై క్రిమినల్ కేసు నమోదు కొరకు రాజమహేంద్రవరం-%×××% టౌన్ పోలీసు స్టేషన్ కు సిఫారసు చేసియున్నారు.ఈ సందర్భముగా ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ %ంి% ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె కుమార్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ %ంి% ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో

- తరువాయి 7లో..

# అగ్నిప్రమాదంలో రెండు లారీలు దగ్ధం..



- భారీగా ఆస్తి నష్టం
- మంటలను అదుపు చేసిన అమలాపురం, కొత్తపేట అగ్నిమాపక సిబ్బంది

**అంబాజీపేట, మే 12, ప్రభాతవార్త :** అంబాజీపేటలో గురువారం అర్ధరాత్రి దాటిన సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు లారీలు దగ్ధంకాగా రూ.1 కోటి ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. దీనికి సంబంధించి లారీ ట్రాన్స్పోర్ట్ యజమాని పేరిచర్ల

7 లో..

### పర్యావరణహిత జీవన విధానంపై

# అవగాహన కల్పించాలి

**వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కృతికా శుక్లా**



**కాకినాడ బ్యూరో మే 12, ప్రభాత వార్త :** పర్యావరణహిత జీవన విధానంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ డా. కృతికా శుక్లా.. శుక్రవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ (లైఫ్) కార్యక్రమంపై రెవెన్యూ, కాలుష్యం, మునిసిపల్, కార్మిక, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ గ్లాస్గోలో జరిగిన కాప్-26 సదస్సు సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- మిగతా 7లో..

## "చంద్రన్న రైతు పోరుబాట"లో నియోజకవర్గ రైతు సమస్యలు

చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద రైతులందరూ అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయి రోడ్డున పడుతుంటే ఆదుకోవలిసిన ప్రభుత్వమే మొద్దునిద్ర వ్యవహరించడం రైతుల పట్ల ప్రభుత్వ వైఖరేమిటనేది తేటతెల్లమవుతుందన్నారు. చంద్రబాబు పర్యటన తో దిగొచ్చిన ప్రభుత్వం ఎక్కడికక్కడ ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు కదిలితేనే గాని ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటని ఆరోపించారు.

## 60 బస్తాల పిడిఎస్ బియ్యం ఆటో సీజ్

పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని, ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖిలలో కార్యాల య ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, కానిస్టేబుల్స్ వలీ, వీరబాబు మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణహిత జీవన విధానంపై అవగాహన కల్పించాలి

లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ (లైఫ్)ను ప్రవేశపెట్టారని.. ఈ మిషన్‌ను విజయవంతంగా అమలుచేసేందుకు వివిధ శాఖలు సమన్వయంతో, ప్రణాళికాయుతంగా కృషిచేయాలని సూచించారు. పర్యావరణ స్పృహతో కూడిన జీవనశైలిని ప్రజలు అవలంబించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని.. ఈ అంశంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యకర, సుస్థిర జీవితం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని.. మన జీవన విధానాన్ని అందుకు తగిన విధంగా మార్చుకోవాలన్నారు. పర్యావరణ అనుకూల అలవాట్ల ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకునేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఇంధనం, జల వనరుల సంరక్షణబీ ఈ-వ్యర్థాలను తగ్గించడం, సుస్థిర ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం వంటివాటిపై ఈ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఈ మిషన్‌ను విజయవంతంగా అమలుచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇన్‌ఛార్జ్ డీఆర్‌వో కె.శ్రీరమణి, సీపీవో పి.త్రినాథ్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎన్.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను జూన్ 12 నాటికి పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా**

**కాకినాడ బ్యూరో మే 12, ప్రభాత వార్త** : కాకినాడ జిల్లాలో మన బడి-నాడు నేడు కింద చేపట్టిన రెండో దశ పనులను జూన్ 12 నాటికి పూర్తిచేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని కలెక్టర్ డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ డా. కృతికా శుక్లా.. పాఠశాల విద్య, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో కలిసి మండల విద్య, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సెలవులతో పాటు నిర్మాణాలకు అనువైన వాతావరణం ఉన్నందున నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మరుగుదొడ్లు, విద్యుదీకరణ, తాగునీరు తదితర పది రకాల పనులను పూర్తిచేయాలని.. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో నాడు నేడు రెండో దశ కింద సుమారు 882 అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. పనుల పురోగతిపై మండల స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఎంపీడీవోలు, ఎంఈవోలు ప్రాధాన్య పనులపై దృష్టిసారించాలని స్పష్టం చేశారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పనులను శతశాతం పూర్తిచేయాలని ఆదేశించారు. జగనన్న విద్యా కానుక (జేవీకే) కిట్లను ప్రణాళికాయుతంగా పంపిణీకి సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో అయిదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ సీడింగ్, ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్), ఇంటర్ విద్యార్థులకు రెమెడియల్ తరగతులు తదితర అంశాలపైనా చర్చించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కేవన్‌వీఎస్ అన్నపూర్ణ, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.



## బంగారు కొండ కింద స్వీయ పర్యవేక్షణ

ఈ సందర్భంగా కలెక్టరు డా. కే.మాట్లాడుతూ జిల్లాలో పౌష్టికాహార లోపం, రక్తహీనత, వయస్సు తగ్గ - ఎత్తుకు తగ్గ బరువు తదితర అంశాల ప్రాతిపధికన ఆయా కేటగిరిల్లోని పిల్లలను గుర్తించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దే క్రమంలో "బంగారుకొండ" అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా కార్యక్రమం అమలు తీరుపై కూలకుషంగా చర్చించి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ఆయా కేటగిల్లోని పిల్లలను గుర్తించి దత్తత తీసుకోవాడం ద్వారా వారిని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యం అన్నారు. జిల్లాలో 85,667 మంది చిన్నారులుండగా వీరిలో పౌష్టికాహార లోపం బలహీనంగా ఉన్న కేటగిరిలో 1733 మంది పిల్లలను గుర్తించామన్నారు. జిల్లాలోని సచివాలయ వారీగా పిల్లలను గుర్తించి వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే విధానంలో అడుగులు వేస్తున్నామన్నారు. ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, పారిశ్రామిక వేత్తలను, అధికారులను, ప్రభుత్వ ఉద్యోగులను ఇందులో భాగస్వామ్యం చేసే ఆలోచన చేస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. బంగారుకొండ కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోనికి తీసుకు వెళ్లడానికి ఒక పేరును సూచించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాల సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఆదిశలో మరింత పోషక విలువలతో కూడిన సమతుల్యమైన ఆహారాన్ని అదనంగా అందించేందుకు జిల్లాలో బంగారు కొండ కార్యక్రమం కింద ఔత్సాహుకులను భాగస్వామ్యులు చేస్తున్నామని కలెక్టరు మాధవీలత తెలిపారు. అటువంటి చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు స్వీకరించేవారు తగిన సమయం, ఆసక్తి, ఆప్యాయత, శ్రమ, పోషకాహారం కొరకు సహకరించడం కూడా ముఖ్యమైన అంశంగా కలెక్టరు పేర్కొన్నారు. జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగాత్మకంగా జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని అధికమిచడం, రక్తహీనతను, పెరుగుదలకు సంబంధించి విన్నూత్న ఆవిష్కరణ చేయడంతో మరింత ముందడుగు వేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలోని సచివాలయాలు వారీగా అటువంటి పిల్లలను గుర్తించి స్వీయ పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఈదిశలో ఒక పిల్లవాడి యొక్క పూర్తి సంరక్షణా భాద్యతలను చేపట్టడం పర్యవేక్షణ చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గ్రామ సచివాలయ స్థాయిలో పిల్లలను గుర్తించే భాద్యతను చేపట్టి ఆ మేరకు కార్యచరణ ప్రణాళికతో ముందుకు రావాలన్నారు. శిశు సుధా కింద బిడ్డ యొక్క బరువు, పెరుగుదల, పౌష్టికతత్వం తదితర అంశాలపై కూలం కుషంగా నివేదిక రూపొందించుకోవాలన్నారు. మన ఇంటి పెరటిలోనే ఉన్న ఎన్నో పౌష్టిక విలువలు కూడిన ఆహారాన్ని అందించే విధంగా అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో ఆర్డీవో ఏ. చైత్రవర్షిణి, ఐసీడీఎస్ పీడీ కె. విజయకుమారి, వైద్యఆరోగ్య శాఖాధికారి డా. ఎన్. వసుంధర, ఇతర జిల్లా అధికారులు, ఐసీడీఎస్, మెడికల్ తదితర క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టపోకుండా చర్యలు

**జెసి తేజ్ భరత్**

సేకరణ పై జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది....రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దు. రైతులు మిల్లర్ల వద్దకు వెళ్ళాల్సిన అవసరం లేదు.తూర్పుగోదావరి జిల్లాలో రబీ 2022-2023 సీజన్ లో అంచనా వేసిన వరి సేకరణ 3.32 లక్షల మెట్రిక్ టన్నులు వర్షాలు పడినప్పుడు రైతు నష్టపోకుండా ఎక్కడికక్కడ తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. కళ్లాం వద్ద ఉన్న ధాన్యం దగ్గరలో గల మిల్లుకు తరలించేలా ప్రభుత్వం అఫ్ లైన్ సౌకర్యం కల్పించింది, రైతులు ఆ సౌకర్యాన్ని వినియోగించు కోవలసినదిగా తెలియచేశారు. ఈరోజు నాటికి 30,978 మంది రైతుల నుంచి 2,05,584.300 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు కూపన్ లను జెనరేటు చేయడం జరిగిందని జిల్లాలో ఈ రోజు ఆన్ లైన్ లో 1896.720 మెట్రిక్ టన్నుల ధాన్యం, ఆఫ్ లైన్ లో 2967.500 మెట్రిక్ టన్నుల ధాన్యం మొత్తం కలిపి ఈ రోజు వరకు 18297 రైతుల నుండి 165788.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చెయ్యడం జరిగిందన్నారు. ఇందుకు గాను ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజులలోపే 4776 ఎఫ్.టి.ఓ లకు గాను 65.33 కోట్ల రూపాయలు రైతుల యొక్క బ్యాంకు ఖాతాకు జమ చెయ్యుట జరిగినదని 14889 ఎఫ్ టి ఓ లకు గాను 184.57 కోట్లు రైతుల యొక్క బ్యాంకు ఖాతాకు రాబోయే 2రోజులలోపు జమచేయబ డుతుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని 17% తేమ వరకు ఆరబెట్టుకొవాలని రైతులకు ధాన్యం రవాణాకు సంబంధించి గోనె సంచుల వినియోగ ఛార్జీలు రూ. 3.39 పై., ఒక్కిం టికి, హమాలీ ఛార్జీలు రూ 22/- ఒక క్వింటాకు చొప్పున ప్రభుత్వం చెల్లించబడుతుందని. ఎక్కడా కూడా గోనెసం చులు, హమాలీ రవాణా కొరత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎవరైనా రైసుమిల్లరు డబ్బులు డిమాండ్ చేసినట్లయితే సంబంధిత మండల అధికారికి లేదా కలెక్టరేటు కంట్రోల్ రూము నందు గల టోల్ ఫ్రీ నంబరుకు తెలియచేయాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయమై సందేహాలు మరియు ఫిర్యాదుల కొరకు జిల్లా కలెక్టరు వారి కార్యాలయం వద్ద కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కంట్రోల్ రూమ్ ఉదయం 8.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు అందుబాటులో కలదు. కంట్రోల్ రూమ్ నంబర్- 8309487151 అని తెలిపారు.


## అగ్నిప్రమాదంలో రెండు లారీలు దగ్ధం



చిన సూర్యనారాయణరాజు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబాజీపేటలో గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న శ్రీ పట్టాభిరామ లారీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసు(డైలీ పార్సెల్ సర్వీస్) కు విజయవాడ నుండి ఫ్యాన్సీ, టింబర్, కిరాణా, వస్త్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర వాటితో లోడు లారీ ఈ నెల 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు లారీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసుకు వచ్చిందన్నారు. గురువారం అర్ధరాత్రి 1 గంట ప్రాంతంలో లారీ నుండి మంటలు ఎగిసిపడి,భయంకరంగా పేలుడు శబ్దాలు రావడంతో స్థానికంగా ఉన్న వారు ఉలిక్కి పడి ట్రాన్స్పోర్ట్ సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించారన్నారు. స్థానికులతో పాటు ఆఫీస్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాదంలో లోడుతో ఉన్న లారీతో పాటు పక్కనే కాళీగా ఉన్న మరో లారీ అగ్నికి ఆహుతయ్యాయి. అమలాపురం, కొత్తపేట అగ్నిమాపక అధికారులు కె. మురళీ కొండబాబు, బి.ప్రభాకరరావులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ. 65 లక్షలు విలువైన వివిధ రకాల వస్తువులు, పరికరాలు, పి.విజయలక్ష్మికి చెందిన రూ. 35 లక్షలు విలువ చేసే రెండు లారీలు పూర్తిగా కాలిపోయాయి. అయితే ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సిఉంది. సంఘటనా స్థలాన్ని ఎస్సై ఎ.చైతన్యకుమార్ పరిశీలించి ట్రాన్స్పోర్ట్ ఆఫీసులో ఉన్న సీసీ పుటేజ్లను పరిశీలించారు. లారీ ట్రాన్స్పోర్ట్ యజమాని చినసూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ట్రాన్స్పోర్ట్ యజమాని చిన సూర్యనారాయణరాజు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా అంబాజీపేటలో ట్రాన్స్పోర్ట్ ఆఫీసు నిర్వహిస్తున్నామని, ఎప్పుడూ ఇటువంటి ఘటన జరిగిన సందర్భం లేదని, శు క్రవారం ఉదయం వ్యాపారులకు వస్తువులు అందించాల్సి ఉందని, ఈ లోపుగా అగ్ని ప్రమాదం జరగడంతో భారీ నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. పోలీసుల సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. సంఘటనా స్థలానికి జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ, సైనికులు ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ యజమాని చిన సూర్యనారాయణరాజును పరామర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## టిడ్కో ఇళ్ల నాణ్యత పై.. బిజెపి ఛార్జ్ షీట్ ఫైల్

**అమలాపురం టౌన్, మే 12 ప్రభాతవార్త** : రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో భాగంగా అమలాపురం అసెంబ్లీ కన్వీనర్ అయ్యల భాషా ఆధ్వర్యంలో అమలాపురం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు బిజెపి నాయకులు ఛార్జ్ షీట్ ఫైల్ చేసే కార్యక్రమాన్ని వివరించారు.ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రీ చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు పాల్గొని ఛార్జిషీట్ కాపీని సిఐ కు అందించారు . ఈ ఛార్జ్ షీట్ లో ప్రధానంగా బోడసకుర్రు గ్రామం లో అమలాపురం మున్సిపాలిటీ నిర్మించిన టిడ్కో ఇల్లు నాణ్యతా లోపాల వల్ల స్లాబుల నుంచి వర్షపు నీరు లీకు అయ్యి ఇబ్బందులు పడుతున్నారని అక్కడి ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లో మున్సిపాలిటీ విఫలం అయ్యిందన్నారు. అక్కడి ప్రజలకు కనీస ప్రభుత్వ వైద్యం అందించడంలో సదుపాయాలు కల్పించడం లో ప్రభుత్వం విఫలం అయ్యినందున కేసు నమోదు చేసి బాద్యులను చట్టపరం గా శిక్షించాలని వారు ఛార్జి షీట్ లో పేర్కొన్నారు. అమలాపురం టౌన్ చుట్టూ వున్నా మూడు వంతెనలు ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న కారణంగా ఇప్పటి వరకు ఆ సమస్య ను తీర్చడం కొసం క్రొత్తగా వంతెనలు నిర్మించాలిసిన ప్రభుత్వం , ఇప్పటి వరకు క్రొత్త వంతెనలు నిర్మించకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి



చేస్తున్నందున ఈ నిర్లక్షా నికి కారణమైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఛార్జి షీట్ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకుడు ఆర్ వి నాయుడు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, బిల్డింగ్ వర్కర్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వీరబాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలకమర్రి కస్తూరి, అల్లవరం మండలం బిజెపి అధ్యక్షుడు సుంకర సాయి, అమలాపురం రూరల్ మండలం అధ్యక్షుడు గుమ్మల రెడ్డి నాయుడు, అమలాపురం టౌన్ యువమోర్చా అధ్యక్షుడు నందూరి శ్రీరామ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దాకే వెంకటరరావు, అమలాపురం పట్టణ ఉపాధ్యక్షుడు అరిగెల తేజ వెంకటేష్ , అమలాపురం రూరల్ యువమోర్చా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కాళ్లకూరి గోపి, ఈ బి స్వామి పాల్గొన్నారు.



## యనమల జన్మదిన వేడుకల్లో ప్రత్తిపాడు తెదేపా నాయకులు..

**ప్రత్తిపాడు మే 12 ప్రభాతవార్త:** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పార్టీ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సత్య ప్రభ రాజా వరుపుల ఆదేశాల ప్రకారం మాజీ డిసిసిబి డైరెక్టర్ ముదునూరి మురళి కృష్ణంరాజు, జల్లిగంపల ప్రభాకర్ రావు, జల్లిగంపల మూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై యనమలకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపి భారీ ఎత్తున మురళి రాజు ఏర్పాటుచేసిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రజాసేవకే తమ జీవితాన్ని అంకితం చేసేందుకు నిర్ణయించుకున్నారని యనమల ఈ సందర్భంగా తెలిపారు. అలుపెరుగని రాజకీయ సేవలో నాలుగు దశాబ్దాల కాలంగా నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందిస్తూ తన నమ్మిన క్యాడర్ను నాయకులను పార్టీ శ్రేణులను అందరికీ న్యాయం చేస్తూ ప్రజాసేవకే అంకితం చేయడం వల్లనే నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు యనమల ఈ సందర్భంగా తెలిపారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానాన్ని అందిస్తామని చెప్పారు. పార్టీలో ఎనలేని సేవలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తూ పార్టీ క్యాడర్కు అందలాన్ని ఎక్కిస్తూ చిరునవ్వుతో స్నేహశీలిగా జీవించి అందరూ మనసు దోచుకునే మెట్ట ప్రాంత ప్రముఖ రాజకీయ నేత యనమల రామకృష్ణుడు అని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


## వివాహానికి ఎన్నారై ఆర్థిక సాయం



**ఆలమూరు మే 12, ప్రభాత వార్త:** ఆలమూరు చెందిన నాగమణి వివాహానికి ఎన్నారై ఆర్థిక సాయం అందించారు. పేద కుటుంబానికి చెందిన నాగమణి వివాహం నిమిత్తం నెదర్లాండ్ లో ఉద్యోగరీత్యా స్థిరపడిన ఆలమూరు మండలం గాంధీనగర్ చెందిన ఎన్నారై యర్రం శెట్టి రవి కృష్ణ ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా గంగుల నాగమణి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తాళ్ల డేవిడ్, చల్లా వెంకటేశ్వరరావు, చల్లా బాబి,ఉండమట్ల బాలాజీ,కట్టా రాజు, సిరిగినేడి పట్టాభి, పడమట గణేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.నాగమణి కుటుంబసభ్యులు ఎన్నారై యర్రంశెట్టి రవి కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠ్యపుస్తకాల పరిశీలించిన ఎంపిడిఓ

**ఆత్రేయపురం, మే 12, ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలను మండల అబివృద్ధి అధికారి నాతి బుజ్జి పరిశీలించారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 48739 పుస్తకాలు అవసరమై ఉండగా, మొదటి దశలో 12356 పుస్తకాలు వచ్చాయన్నారు. మిగిలినవి త్వరలో వస్తాయన్నారు. కాగా ఈ విద్యా సంవత్సరం (2023-24) లో 9వ తరగతి విద్యార్థులకు సి.బి.ఎస్.సి. సిలబస్ ఉంటుందన్నారు. ఆ పాఠ్యపుస్తకాలు కూడా త్వరలోనే వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో.. మండల విద్యాశాఖాధికారి పి.వి. ప్రసాదరావు, మండల వ్యవసాయ శాఖాధికారి పట్టాబి రామయ్య, ఆఫీసు సిబ్బంది బాబీ తదితరులు పాల్గొన్నారు.



## విజయ కనకదుర్గాలయంలో అన్నదానం



**శంఖవరం, మే 12 ,ప్రభాతవార్త :** మండలంలోని విజయ కనక దుర్గ అమ్మవారీ ఆలయం అన్నదానం నిర్వహించారు. కత్తిపూడి బ్రిడ్జి సమీపంలో గల ఆలయంలో అన్నదానం నిర్వహించారు. శు క్రవారంసందర్భంగా అమ్మవారిని ఆలయ పూజారి ద్వివేదుల నాని సుందరంగా అలంకరించి అష్టోత్తర పూజ కుంకుమ పూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారినీ దర్శించుకున్నారు. దేశిలింక రాములు , చక్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు దేశిలింక వెంకటరమణ , కేళంగి శ్రీను లు ఆర్థిక సహాయంతో అన్నదానం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలయనిర్వహకులు గౌతు అర్జుబాబు వెలగా బుల్లి పాపారావు సత్యం బుజ్జి కృష్ణ నిర్వాహకులు పాల్గొన్నారు

## అప్పడా వైస్ చైర్మన్ వడ్డి కోనసీమ పర్యటన



**అమలాపురం, మే12,ప్రభాతవార్త :** అప్పడా వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం కోనసీమలో పర్యటించారు.అమలాపురం విచ్చేసిన ఆయన అమలాపురం పురపాలక సంఘ అతిథిగృహంలో మత్స్యశాఖ అధికారులు, ఎఫ్డివోలు,ట్రాన్స్ కో అదికారులు, రైతు సంఘ ప్రతినిధులతో సమావేశమయ్యారు. కోనసీమ జిల్లా ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు రుద్రరాజు నాని రాజు,యాళ్ళ వెంకటానందం, నాగభూషం, రమేష్ రాజు, మేడిద శంకరం తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. విద్యుత్ సబ్సిడీ విషయంపై పది ఎకరాలు లోపు ఉండి ఆక్వా జోన్ పరిధిలో ఉన్నటువంటి రైతులందరికీ కూడా న్యాయం చేయాలని అన్నారు. గతంలో పొరపాట్లు ఏమైనా ఉంటే సరిచేసి అర్హులందరికీ కూడా తప్పకుండా సబ్సిడీ అందాలి అని ఆదేశించారు. సానుకూలంగా స్పందించి పరిశీలన చేసి అర్హులందరికీ కూడా సబ్సిడీ అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. పర్యటనలో భాగంగా ఉప్పలగుప్తం మండలం సరిపల్లె గ్రామంలో ఉన్న అల్లూరి ఆక్వా బయో సెక్యూర్ సీడ్ నర్సరీలు కూడా సందర్శించడం జరిగింది. నర్సరీ సీడ్ లో ఉన్నటువంటి ఉపయోగాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ సీడు రైతులకు ఉపయోగంగా ఉంటుందంటే దానికి కావలసినటువంటి సాంకేతిక సహకారంలో ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని రఘురాం తెలియజేశారు

## రాజమహేంద్రవరంలో ఘనంగా ఎంపీ మార్గాని భరత్రామ్ జన్మదిన వేడుకలు

**- అన్ని డివిజన్లలో వైసీపీ శ్రేణుల సేవా కార్యక్రమాలు**



**రాజమహేంద్రవరం సిటీ, మే 12, ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని అన్ని డివిజన్లలో పార్టీ ఇన్చార్జులు, నేతలు, కార్యకర్తలు, ఎంపీ అభిమానులు ఎవరికివారుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటారు. రూరల్ పిడింగొయ్యిలో వైసీపీ నేత, సచివాలయ కన్వీనర్ తీగి రెడ్డి శ్రీను ఆధ్వర్యంలో సుమారు 300 మంది పేదలు, వృద్ధులకు బిర్యానీ ప్యాకెట్లు, క్వారీ మార్కెట్ సెంటర్ లో వైసీపీ నేత బర్రె కొండబాబు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, డెల్టా ఆసుపత్రి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో కొనసాగిన ఈ శిబిరాన్ని రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి ప్రారంభించారు. 300మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. క్వారీ మార్కెట్ సెంటర్ లో, నగరంలో ఈఎస్ఐ హాస్పిటల్స్ సమీపంలో, వాటర్ ట్యాంకర్స్ వద్ద, స్థానిక పుష్కర ఘాట్ ఎదురుగా గౌతమి జీవ కారుణ్య సంఘం వద్ద, విద్యుత్ కార్యాలయం సమీపంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

## ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వ వేధింపులు ఆపాలి

**ఈనెల 17న మెడికల్ క్యాంపు :యుటిఎఫ్**



**అమలాపురం ,మే12,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జ్యోతిబసు అన్నారు. శుక్రవారం అమలాపురం యుటిఎఫ్ హోం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పిల్లలకు పాఠాలు బోధించే కార్యక్రమం కాకుండా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఇతర కార్యక్రమాలకి సమయం అంతా వెచ్చించాల్సి వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు కష్టపడి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం వారిని పని భారంతో వేధింపులకు గురి చేయడం బాధాకరమని ఆయన అన్నారు. జిల్లాలో అనేకమంది ఉపాధ్యాయులు పని ఒత్తిడి పెరిగి ఆందోళనతో మరణించిన సంగతి తెలిసిందే అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం టీచర్లు పై వేధింపులు అపకపోతే భవిష్యత్తులో యుటిఎఫ్ తరపున బలమైన ఉద్యమం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెంకె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన అమలాపురం సివి రామన్ పాఠశాలలో పెద్ద ఎత్తున మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, పాత్రికేయులు, ప్రజాసంఘాల నాయకులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈమెగా మెడికల్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కే సురేష్ కుమార్ ,జిల్లా కార్యదర్శి జివి రమణ, వై.మురళీమోహన్, దుర్గాప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.శ్రీనివాసరావు, పెన్నాడా శ్రీనివాస్ ,వైవిఎస్ ఎన్ బాలాజీ, పి మురుగేశ్వరరావు, కెవి రమణ, బిఎన్ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికీకరణకు సహకారం

**• 8వ జిల్లా స్థాయి పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమావేశంలో • జిల్లా కలెక్టర్ మాధవిలత**



**రాజమండ్రి బ్యూరో మే 12 (ప్రభాతవార్త) :** ఔత్సాహిక పారిశ్రామికీకరణకు జిల్లాలో అనుకూలమైన వాతావరణం ఉందని ఆదిశలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను లక్ష్యాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో 8వ జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమావేశంలో 9 అంశాల అజెండాగా పరిశ్రమలు, బ్యాంకింగ్, ఇతర అనుబంధ శాఖలతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో 3783 వివిధ స్థాయిల్లోని పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా రూ. 630.76 కోట్ల తో 15,200 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు జిల్లాలో కల్పించామన్నారు. ప్రస్తు ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 230 కోట్ల తో 194 పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా 516 మందికి ఉపాధికల్పించామన్నారు. జిల్లాలో మరో 3 భారీ పరిశ్రమలు ఏర్పాటును రూ.1660 కోట్లతో ఏర్పాటుచేయడం జరుగుతుందని, తద్వారా 2691 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. త్రివేణి రెన్యూవబుల్ పరిశ్రమ ద్వారా 2600 మందికి, జాగృతి బయోటెక్ ద్వారా 81 మందికి అస్గాగో పరిశ్రమ ద్వారా 210 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా 67 పరిశ్రమలకు కేవీఐసీ ద్వారా 15 పరిశ్రమల స్థాపన కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో ఇప్పటి వరకు 45 పరిశ్రమలుకు మంజూరు ఉత్తర్వులు జారీ చేసామన్నారు. సింగిల్ విండో విధానంలో 646 ప్రతిపాధనలు గాను ఇప్పటి వరకు 591 కి అనుమతులు జారీ చేయాసామని కలెక్టరు మాధవీలత తెలిపారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ 27 పరిశ్రమలకు సంబందించి రూ. 3.28 కోట్ల మేర ప్రోత్సాహకం అందించేందుకు ఈ రోజు కమిటీ సమావేశంలో సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధి దిశలో 294 యూనిట్లను గుర్తించి 241దరఖాస్తులను బ్యాంకులకు సిఫార్సు చేసామన్నారు. వాటిలో 143 యూనిట్స్ కు సంబందించి బ్యాంకులు రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డి ఐ వో కే. వేంకటేశ్వర రావు, జిల్లా సూక్ష్మ పరిశ్రమల అధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా ఫుడ్ కార్పొరేషన్ అధికారి, ఎస్. రామ మోహన్, గ్రౌండ్ వాటర్ అధికారి వై.శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి డిగోపాల రావు, కేవీఐబీ బ్యాంక్ ఏడీ ఏ. సుబ్బారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ మీరా సుభాన్ షేక్, డిప్యూటీ కమీషన్ సేల్స్ ట్యాక్స్ పి. పుల్లయ్య, సహాయ హర్టికల్చర్ అధికారి డి సుధా కుమార్, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచి మేనేజర్ జి.కే. రావు, ఎస్సీఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్. వెంకటేశ్వరరావు, పరిశ్రమల తనిఖీ అధికారి ఏ. శ్రీనివాసరావు, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టరు కే. మల్లేశ్వరి, డిఆర్డీఏ తరపున బి. హేమంతు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 1 కొట్టివేత పై టిడిపి హర్షం



**అమలాపురం టౌన్, మే 12 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వహ కార్యదర్శి మెట్ల రమణబాబు అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1 ను హైకోర్టు కొట్టు వేయడంపై టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేస్తూ, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో కేకు కట్టింగ్ చేసి సంబరాలు చేసుకోవడం శుక్రవారం జరిగింది. అమలాపురం తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మెట్ల రమణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 1 హైకోర్టు కొట్టువేయడం శుభ సూచకమని,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ని అమలు చేయకుండా, రాజారెడ్డి రాజ్యాంగ అమలు చేయడం చాలా దుర్మార్గమని, నాడు ప్రతిపక్షనేతగా పాదయాత్ర చేసిన నువ్వు, మీ అమ్మ,మీ చెల్లి కి నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత కల్పించి రక్షణ కల్పించారు, కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షాల నుంచి వేయడానికి అడుగడుగునా పోలీసులతో నిర్బంధించి, సభలు సమావేశాలు పెట్టకూడదని వింత పోగడతో ప్రవర్తిస్తున్నాడని, దానికి అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం వల్ల నేడు ప్రజాస్వామ్యం ఇంకా బతికే ఉందని నేడు కోర్టు తీర్పు వల్ల ప్రజలకు నమ్మకం కలిగిందని సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి అల్లాడ సోంబాబు,టౌన్ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ,అరిగేళ్ళ నాన్నజి,తెలుగు రైతు నియోజకవర్గం అధ్యక్షులు వేగిరాజు వెంకటరాజు,కడలి వెంకటేశ్వరావు,మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మి నారాయణ, చోల్లంగి సాయిబాబు, లంకె బీమరాజు, కౌన్సిలర్ బొర్రా ఈశ్వరరావు, కుసుమే సూర్యమోహనరావు,కైరం రాము,కాశిన జయనాధ్,పేమ్మిరెడ్డి సత్యనారాయణ,పెయ్యాలా దుర్గారావు, చిక్కం కాసు,ఆకుల రమణ, పేమ్మిరెడ్డి సురేష్, పట్నాల రమణ,ముత్తాబత్తుల రమణ, నక్క కృష్ణ,ఆకుల రాంబాబు, మామిడిశెట్టి శ్రీరామ్, గిడ్ల వెంకటేష్,పోతుల నాగరాజు,నామాడి తారక్,కాట్రు శ్రీను బాబు,మధుర రాజేష్, శ్రీనివాస్,రాయుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగల పట్ల అప్రమత్తంగా ఉండండి... ఇళ్లకు నిఘానేత్రం

**• పోలీస్ కనుసన్నల్లో కెమెరా • వార్త కథనానికి స్పందన**



**అమలాపురం రూరల్, మే12, (ప్రభాతవార్త):** దొంగల పట్ల అప్రమత్తంగా ఉండండి... అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వండి...ఇళ్లకు తాళాలు వేసుకుని ఊర్లు వెళితే పోలీసులకు చెప్పండి.. ఆ ఇళ్లకు నిఘానేత్రం ఏర్పాటు చేస్తాం... పోలీస్ కనుసన్నల్లో ఆ కెమెరా పనిచేస్తుందంటూ అమలాపురం రూరల్ సీఐ వీరబాబు వివరించారు. వరుస దొంగతనాలు అంటూ వార్త దినపత్రిక జిల్లా ఎడిషన్ లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి పోలీసులు స్పందించారు. రూరల్ ఎస్ఐ అందే పరదేశి ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పంచాయితీలో షాపుల యజమానులకు, స్థానికులకు అవగాహన సదస్సుకు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ వీరబాబు మాట్లాడుతూ దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే కుటుంబ సభ్యులు ఇళ్లకు తాళాలు వేసుకుని ఊర్లు వెళితే అప్పుడు కూడా పోలీసులకు తెలియజేయలన్నారు. పోలీసులకు తెలియజేయడం వల్ల ఆ ఇళ్లకు మోనిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామని సీఐ చెప్పారు. ఈ కెమెరా పోలీసుల కనుసన్నల్లో ఉంటుందన్నారు. ఎవరైనా వ్యక్తులు ఆ ఇళ్లల్లోకి చొరబడేందుకు ప్రయత్నిస్తే అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ద్వారా పోలీసులకు వెంటనే సమాచారం అందుతుందని, దాంతో పోలీసులు అప్రమత్తమై చోరీకి పాల్పడే వ్యక్తులను అతి సులువుగా పట్టుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. తాలూకా ఎస్సై పరదేశి మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తుల పట్ల నిఘా ఉంచాలని, వారి కదలికలపై అనుమానం వస్తే పోలీసులకు ఫోన్ చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ తిరుగుతుందని, ఆ గస్తీని మరింత పెంచుతామన్నారు. ఈ సదస్సులో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, రాజులపూడి విష్ణు, షాప్ యజమానులు పాల్గొన్నారు.

## డ్రీమ్స్ పై అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు

**యానాం, మే 12,ప్రభాత వార్త:**

యానాం నియోజకవర్గం యానాం డ్రీమ్స్ ఫౌండేషన్ హైస్కూల్ (డ్రీమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ) పై కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మవద్దనిఆ సంస్థ చైర్మన్ శేరు వెంకటరమణ కోరారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ దుష్ప్రచారంను మేము తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. కొంత మంది కావాలని చేసే అసత్య ప్రచారాన్ని, పుకార్లను విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మవద్దని కోరుచున్నాము. మా పాఠశాలలో చదువతున్న విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని, అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. తమ సంస్థపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు.

## నాయకులు సహకరించాలి



**కోరుకొండ మే12(ప్రభాత వార్త) :** కోరుకొండ మండల సర్వసభ్య సమావేశానికి నాయకులు అధికారులు సహకరించాలని ఎంపీపీ ఉల్లి సూరి కుమారి బుజ్జిబాబులు కోరారు. శుక్రవారం నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశానికి ఎంపీపీ ఉల్లి సూర్యకుమారి బుజ్జిబాబులు పాల్గొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. మద్యం అమ్మకాలు ఎక్కడికక్కడ యథేచ్ఛగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని, వాటిపై ఆయా గ్రామాల్లో ఎవరైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేసినా దానిని గోపియంగా ఉంచకుండా మరల అమ్మకం దారులతో మీ ఊరు నుండే కంప్లైంట్ వచ్చిందని చెప్పడంతో గ్రామంలో తగాదాలు మొదలవుతున్నాయని గాదరాడ సర్పంచ్ దూది కాంతారావు ఎక్సైజ్ శాఖ అధికారులను ప్రశ్నించారు. అలాగే ఏబీఎన్ జయంత్ రాజ్ మాట్లాడుతూ ఆసరా డబ్బులు లబ్ధిదారులకు కొంతమందికి పడ్డాయని, ఇంకా కొంతమందికి పడాలని, అయితే మొదటి విడతగా వేసిన సొమ్ము బ్యాంకుల్లో చూపెడుతుంది కానీ సొమ్ములు వారికి రావని మొత్తం అందరికీ వేసిన తర్వాతే సొమ్ము రిలీజ్ అవుతుందనితెలిపారు. ప్రతి నెల జరగవలసిన మండల సాధారణ సమావేశం షెడ్యూల్ లో పెట్టిన సమయానికి కొంతమంది అధికారులు, నాయకులు, రాని కారణం చేత రెండు నెలలకు ఒకసారి జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించేందుకు చర్యలుతీసుకుంటున్నామని ఎంపీడీవో పిఎస్ నరేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నక్కా రాంబాబు, సీనియర్ నాయకులు ఉల్లి బుజ్జి బాబు, సర్పంచుల సమైక్య అధ్యక్షులు కడియాల పాపారావు, సర్పంచ్ లు,ఎంపీటీసీలు, వివిధ మండలశాఖాధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జే కొత్తూరు ముత్యాలమ్మ జాతర



**జగ్గంపేట మే 7 ప్రభాతవార్త జగ్గంపేట :** మండలం జే కొత్తూరు గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్స ములు ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో గరగనుత్యాలతో వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా జరిగిన ఈ జాతర మహోత్సవానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ వారు ఆలయ మర్యాదలతో జ్యోతుల నెహ్రూకు స్వాగతం పలికారు. అనంతరం సాంప్రదాయ బద్ధమైన గరగతో అమ్మవారి ఉయ్యాల ఊగి అమ్మవారి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రామ్మూర్తి,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల కన్నారావు, కేసిరేడ్డి శ్రీనునకిరెడ్డి శివ, నకిరెడ్డి చిన్నోడు,నకిరెడ్డి సూర్యవతి, తిప్పన సత్యవతి, అడపా తాతాజీ, గంగాధర్, గూడుపు అప్పారావు, కొఠారి దుర్గ,అప్పారావు, ఎన్. రాంబాబు,గుంట ముక్కల మధు పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## హెూంగార్డుపై కేసు నమోదు

**ముమ్మిడివరం మే 12 ప్రభాత వార్త :** నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం అక్రమ విక్రయదారులకు యానం నుండి సరఫరా చేస్తున్న ఓ హెూంగార్డు అతని బావమరిదిని ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు శుక్రవారం అరెస్ట్ చేశారు ఇటీవల ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లి నల్లా వారి పేటలో నాన్ డ్యూటీ పెయిడ్ మధ్య%శీ% విక్రయిస్తున్న బండారు నాగరాజు సుంకర రామకృష్ణ లను గురువారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే ఈ కేసులో లోతుగా దర్యాప్తుగా ముమ్మిడివరం మొబైల్ హైవే వాహనం డ్రైవర్ గా పనిచేస్తున్న అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి గ్రామానికి చెందిన కురసా రాము సాకుర్రు గున్నేపల్లి కి చెందిన అతని బావమరిది పమిడికొండల వెంకట అరవిందులు అక్రమ విక్రయదారులకు యానం నుండి నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం అక్రమంగా సరఫరా చేసినట్టు తేలింది దీంతో శుక్రవారం వారిపై కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు

## సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే




**రాజమహేంద్రవరం, మే 12, ప్రభాతవార్త:** సంగీత ప్రముఖులలో 14వ సీజన్ ప్రారంభమైన సరిగమప ఛాంపియన్షిప్ తుది పోరుకు సిద్ధమైంది. మే 14వ తేదీ ఆదివారం ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలే విజేతలు ఎవరు అనేది తేలిపోనుంది. ఛాంపియన్స్ జరుగుతున్న పోరులో టైటిల్ విన్నర్ ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ ను తప్పక చూడాలని జీ తెలుగు ఛానల్ యాజమాన్యం కోరారు. ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్, పంబ్లు, ముగ్గురు జడ్జిల కామెంట్స్, మెలోడీ బ్రహ్మ మణిశర్మ, కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్నమంచి సకినముల్, ఉగ్రం చిత్ర బృందాలు పాల్గొన్నారు.హృదయాలను హత్తుకునే పాటతో సాగే సంగ్రామంలో నెగ్గి విజేతగా నిలిచిన సరిగమప ఛాంపియన్షిప్ టైటిల్ విన్నర్ ను మణిశర్మ ప్రకటిస్తారు.

## వైద్య రంగానికి నర్సులు వెన్నుముక...



**అమలాపురం రూరల్, మే 12, (ప్రభాతవార్త):** వైద్య రంగానికి నర్సులు వెన్నుముక లాంటివారని సీఈవో డాక్టర్ బాలాజీ కొనియాడారు. యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ సమయంలో నర్సులు ప్రాణాలకు తెగించి నిరంతరం రోగులకు వైద్య సేవలు అందించారని గుర్తుచేశారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో శుక్రవారం జరిగిన సదస్సుకు కిమ్స్ మానవ వనరుల విభాగం జనరల్ మేనేజర్ రాధా మనోహర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఈఓ డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ వైద్య రంగంలో నర్సింగ్ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది ప్రాణాలు కాపాడరన్నారు. మెడికల్ సూపరిండెండెంట్ డాక్టర్ పి సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం నర్సులపై ఆధారపడి ఉందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నర్సులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శిరీష్మ జార్జ్, డిజిఎం బైజు థామస్ తదితరులు పాల్గొన్నారు అలాగే నర్సులందరికీ కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు, ఎండి రవికిరణ్ వర్మ, డీన్ డాక్టర్ ఆనందాచార్యులు శుభాకాంక్షలు తెలిపారు.

CLASSIFIEDS

**SITUATION VACANT**

★ WE FUSION GROUP OF COMPANIES Are Recruiting Sales And Marketing Officer For Location Rajahmundry. Walk in Interviews On 17th of May.Venue-Padmashala Hotel,shyamala Centre, Opposite The Jetty Grand.Timings-11:00 to 3:00.Contact No-9390500927 Email Id-fbmvizagsales@gmail.com.

(Ro.No. 5793)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## మండుతున్న ఎండలు...
# వడగాలులు తో జనం విలవిల

**అయినవిల్లి మే 12 ( ప్రభాత వార్త ) :** కొద్దిరోజుల ముందు అకాల వర్షాలు కురిసి ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో వాతావరణం చల్లబడింది. కానీ గత మూడ్రోజులుగా వాతావరణం మారిపోయింది. ఎండలు మండిపోతున్నాయి.పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. దీనికి తోడు వడగాలులు తోడయ్యాయి. మరికొన్ని రోజులు ఇదే రకమైన వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. మధ్యాహ్నం బయట కాలు బయటపెట్టాలంటే ప్రజలు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, ఉదయం 11 నుంచి 3 గంటల వరకు ప్రజలు బయటకు రాకపోవడమే మంచిదని సూచించింది.వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజల్ని హెచ్చరించింది. వడగాల్పులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఎండ నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరిగి జనాలు తల్లడిల్లుతున్నారు. ఉదయం 9 నుంచే భానుడి ప్రతాపం మొదలై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతోంది. పనుల మీద మధ్యాహ్నం వేళలో బయటకు వెళ్లాలంటే జనాలు ఎండ వేడిమికి జంకుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చూసుకుంటున్నారు. మధ్యాహ్నం వేళలో ఎండ వేడిమికి జనాలు ఇళ్లకే పరిమితం కావడంతో గ్రామాల్లోని ప్రధాన చౌరస్తాలు వెలవెలబోతున్నాయి. ఎండ వేడిమికి దాహార్తిని తీర్చుకోవడానికి జనాలు జ్యూస్‌లు, కూల్ డ్రింక్స్ తాగుతూ తాత్కాలిక ఉపశమనం పొందుతున్నారు.



## సంస్కరణలతోనే ప్రభుత్వ
# బడుల పిల్లలకు మొదటి స్థానం

**జగ్గంపేట మే 12 ప్రభాతవార్త :** ఫ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యలో తీసుకువచ్చిన సంస్కరణలతోనే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చక్కటి ప్రతిభ కనపరిచి రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించారని ప్రముఖ విద్యావేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం రావడం ఇదే మొదటిసారి అన్నారు. గత ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తే జగనన్న పేదల పక్షం నిలిచి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు బంగారు భవిష్యత్తు అందిస్తున్నారు అన్నారు. నాడు - నేడు ద్వారా అభివృద్ధితో పాటు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి పేద పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కల్పించారు అన్నారు. రాజపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో చక్కటి ప్రతిభ కనపరిచిన విద్యార్థులను జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు వారి స్వగృహంలో సత్కరించారు. నియోజకవర్గ స్థాయిలో 585 మార్కులతో మొదటి స్థానం సంపాదించి నంగన అక్షయను సలువాతో సత్కరించారు. రాజపూడి పాఠశాలలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు,సర్పంచ్ బూసాల విష్ణు మూర్తి ముఖ్య అతిథు లుగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. పిల్లలకు ఏ అవసరమైన సహకరిస్తామన్నారు. స్కూల్ కు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు.



## జీవో నెంబర్ 1 రద్దు పై సిఐటియు హర్షం

**కాకినాడ రూరల్ ,మే 12(ప్రభాతవార్త):** ఏపీ ప్రభుత్వం జనవరి 2 న ప్రవేశపెట్టిన జీవో నెంబర్ వన్ రద్దు పై హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల సిఐటియు జిల్లా కోశాధికారి ఎంవి రమణ, సిఐటియు కాకినాడ నగర ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ రోడ్ షోలు బహిరంగ సభలను కట్టడి చేస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ వన్ హైకోర్టు తీర్పు ఏపీ ప్రభుత్వానికి షాక్ ఇచ్చింది అన్నారు. ఈ జీవో వల్ల పౌరుని ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే విధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోరాటాలు చేసేవారిని అణిచివేయాలని చూసిందని ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని అది రుజువైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ జీవోలను తీసుకురావడం మానుకోవాలని హితవు పలికారు.



## జీవో నెంబర్ 1 రద్దు వైసీపీ
# ప్రభుత్వానికి చెంపపెట్టు

### - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

**రావులపాలెం, మే 12 (ప్రభాతవార్త) :** ప్రతిపక్షాల గొంతు నొక్కేలా వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ ఒకటిని హైకోర్టు కొట్టి వేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ ఒకటి విషయంలో ప్రజలు, ప్రతిపక్షాల భయాందోళనలు నిజమే అని రుజువు చేసేలా కోర్టు తీర్పు రావడం హర్షణీయమని అన్నారు. ఇరుకు రోడ్లలో సభలు, రోడ్ షోలు నియంత్రించేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటి ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా ఉందని, కోర్టు కూడా ఇదే అభిప్రాయంతో జీవోను కొట్టివేసిందని అన్నారు. అప్రజాస్వామికంగా, నిరంకుశ వైఖరితో జారీచేసిన పలు జీవోలను కోర్టులు కొట్టివేస్తున్నా చలించని ప్రభుత్వం ఇదేనని ఆయన ఎద్దేవా చేసారు. సిగ్గులేని వైఖరితో పాలన చేస్తున్న ఈ వైసీపీ నాయకులకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని, మళ్ళీ ప్రజారంజక పాలన అందించే తెలుగుదేశం ప్రభుత్వం రావటం ఖాయమని సత్యానందరావు ధీమా వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, జక్కంపూడి వెంకటస్వామి, కంఠంశెట్టి శ్రీనివాసరావు, కరుటూరి నరసింహారావు, పడాల బులి కొండారెడ్డి పాల్గొన్నారు.



# వాట్స్ అప్ సందేశానికి స్పందించిన జేసీ

- అనాధ బాలుడు వైద్య ఖర్చుల చెల్లింపునకు హామీ
- మానవత్వం చాటుకున్న జెసి తేజ్ భరత్
- వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా వైద్య సేవలు



**రాజమండ్రి బ్యూరో మే 12 (ప్రభాతవార్త) :** నామవరం కు చెందిన అనాధ బాలుడు ఎమ్ చరణ్ కుమార్ గురువారం ఆడుకుంటూ ప్రమాదవసాత్తు కాలువిరిగిన విషయం తెలుసుకుని రక్షణ వైద్య సేవలు అందించడం జరుగుతోందని , ఆరోగ్యశ్రీ ద్వారా అండగా నిలిచినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు.శుక్రవారం దానవాయిపేట లోని విజయ్ హాస్పిటల్ కు చేరుకొని బాబును జెసి పరామర్శించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ వివరాలు తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద మెరుగైన వైద్యం అందించడం జరుగుతోందని అన్నారు. కొందరికి సరైన అవగాహన లేకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ కార్డు పొందలేక పోతున్నారని తెలిపారు. నామవరము కి చెందిన ఎం. చరణ్ కుమార్ తల్లిదండ్రులను కోల్పోయి, తన అమ్మమ్మ వద్ద ఉంటున్నట్లు తెలిపారు. ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ కాలు విరిగిపోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో వైద్యం కోసం ప్రవేటు ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా ఆరోగ్యశ్రీ కార్డు లేనందున ఆరోగ్యశ్రీ కింద హాస్పిటల్ వారు బాబుకు ఆపరేషన్ చేయలేమని తెలిపారు. బాబు సీరియస్ కండిషన్ చూసి దానవాయిపేట లోని విజయ్ హాస్పిటల్ లో బాబుకు వైద్య సేవలు కోసం ఆరోగ్య శ్రీ ట్రస్ట్ కు ధరఖాస్తు చెయ్యడం జరిగింది. వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ బాబు పేరు నమోదు కు చర్యలు తీసుకుంటామని, వైద్య సేవలు పరంగా అయిన ఖర్చు మొత్తం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేస్తామని ఆసుపత్రి వర్గాలకు హామీ ఇవ్వడం జరిగింది. తక్షణం స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందించడానికి అనుమతి ఇచ్చినట్లు జిల్లా వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డా. పి. ప్రియాంక జాయింట్ కలెక్టర్ కు వివరించారు. అంతకు ముందు అయితే మూడు రోజులలో అప్రూవల్ వస్తే ఆపరేషన్ చేస్తామన్నారని ఆసుపత్రి వర్గాలు చెప్పిన విషయాన్ని డి సి పి సి సభ్యులు అనంతరావు మెసేజ్ ద్వారా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ కి తెలిపారు. ఆ మెసేజ్ లో సదరు బాబు తల్లి తండ్రి లేని అనాధ అని చాల పేదరికంలో ఉన్నారని తెలియ చేశారు. సదరు బాబు పరిస్థితికి చలించిన జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ వెంటనే తన ఉదారతను చాటుకున్నారు. వెనువెంటనే బాబుకు హాస్పిటల్ లో చికిత్స చేయించమని , ఆరోగ్యశ్రీ రాకపోయినా అందుకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని మెసేజ్ లో తెలిపారు. వెంటనే అనంతరావు హుటాహుటిన విజయ హాస్పిటల్ కు వెళ్లి అక్కడ ఏర్పాట్లు చేసి రాత్రికి ఆపరేషన్ పూర్తిచేయించారు. వై ఎస్ ఆర్ రోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. డిసిపిసి మెంబర్ గొట్టిముక్కల అనంతరావు, ఆరోగ్యశ్రీ డీసీ పి. ప్రియాంక, హాస్పిటల్ ఎండి డాక్టర్ రామారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి

### ఎంపిపి మార్గాన గంగాధర్

**కొత్తపేట, మే 12 (ప్రభాత వార్త) :** పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ మండల అభివృద్ధికి సహకరించాలని కొత్తపేట ఎంపీపీ మార్గాన గంగాధర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంగాధర్ మాట్లాడుతూ కాలువ నీటిని విడుదల చేయకముందే ఇరిగేషన్ ఛానల్ల మరమ్మత్తులు పూర్తి చేసి, తూటుతుక్కు పూడికతీత తదితర పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఇరిగేషన్, ఉపాధి హామీ అధికారులకు ఆదేశించారు. జడ్పీ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు గ్రామపంచాయతీల తీర్మానం అవసరమని అయితే ప్రతిపక్ష సర్పంచులుగా ఉన్న పంచాయతీలు తీర్మానాలు ఇవ్వడానికి జాప్యం చేస్తున్నాయని, దాని ద్వారా అభివృద్ధికి వెనుకబడి పోతున్నామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మండలంలో జరిగే అభివృద్ధి పనులకు సహకరించాలని ఎంపీపీ గంగాధర్ కోరారు. మండల పరిషత్ ప్రతిపక్ష నాయకుడు టిడిపి ఎంపీటీసీ రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చిన నిధులన్నీ కేవలం వైసీపీ ఎంపీటీసీలకు కేటాయించటం మాపై విపక్షత చూపడమేనని ఆరోపించారు, జనసేన ఎంపీటీసీ పల్లి శాంతి మాట్లాడుతూ డ్వాక్రా రుణమాఫీ ప్రభుత్వం ప్రకటించినా ఇంతవరకూ గ్రూపులకి అందని పరిస్థితి నెలకొంది, యానిమేటర్ ను అడుగుతుంటే సంబంధం లేని కారణాలు చెబుతున్నారని దీనిపై స్పష్టత ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరగా టెక్నికల్ ఇబ్బందుల కారణంగా జాప్యం జరిగిందని త్వరలోనే మాఫీ అవుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గూడపాటి రమాదేవి ప్రవీణ్,వైస్ ఎంపీపీలు బండారు సత్యమంగ తాయారు, దంగేటి నాగమణి,ఎంపీడీవో మహేశ్వర రావు,తహసిల్దార్ జి.డి కిషోర్ బాబు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




# ఇటుక బట్టీలపై స్పందించిన చిర్లకు కృతజ్ఞతలు

### ఇటుక బట్టి యూనియన్ సభ్యులు

**ఆలమూరు మే 12, ప్రభాత వార్త:** ఇటుక బట్టీలు మైనింగ్ తనిఖీల నిర్వహణపై స్పందించిన ప్రభుత్వ విప్,శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డికి ఆలమూరు బట్టి యూనియన్ అధ్యక్షులు, పిఠాపురం నియోజకవర్గ పరిశీలకులు,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో బట్టి యూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల ఇటుక బట్టీలలో మైనింగ్ తనిఖీలు మినహాయింపుగా ఏర్పాట్లు చేయాలని యూనియన్ సభ్యులు చిర్లకు వినతి పత్రం అందజేశారు.అయితే చిర్ల తక్షణమే స్పందించి బట్టి యాజమాన్యం సభ్యులకు నేనున్నానంటూ గురువారం రావులపాలెం సి.ఆర్.సిలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గతంలో మట్టిని తరలించే వాహనాలకు సుమారు 2000 రూపాయలను మైనింగ్ తనిఖీల ద్వారా అపరాధ రుసుమును వసూలు చేసేవారని, ఇప్పుడు రైతుల పొలంలో సేకరించే మట్టిని మినహాయింపుగా దానిని 1000 రూపాయలు మాత్రమే అపరాధ రుసుమును ఏర్పాటు చేయాలని చిర్ల ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం చల్లా స్వగృహం వద్దకు ఇటుక బట్టి యాజమాన్యం సభ్యులందరూ చేరుకొని పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డు పరిస్థితుల్లో ఉన్న ఇటుక బట్టి పరిశ్రమలను ఆదుకున్న చిర్లకు అలాగే సహకరించిన మేడపాటి శ్రీనివాస్ రెడ్డి( ఎమ్మెస్సార్ ),సి ఆర్ సి అధ్యక్షులు తాడి నాగ మోహన్ రెడ్డి, సెక్రటరీ కర్రీ అశోక్ రెడ్డిలను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బట్టి యూనియన్ ప్రెసిడెంట్లు తోరాటి రాంబాబు, పామర్తి శ్రీను,సత్యనారాయణరెడ్డి, రామానుజుల శేషగిరిరావు, మట్టి శీను, కొత్తూరు సాయి, జగన్నాథ్ రెడ్డి, సంకుమల్ల రాముడు,గంగారావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర కూలర్స్ బహుకరణ

**అమలాపురం, మే12,ప్రభాతవార్త :** అమలాపురం దక్షిణేశ్వర శ్రీ కాలభైరవ శక్తి స్థల్ నందు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నూకల నాగేంద్ర వర ప్రసాద్, కుమారి దంపతులు 24,000 వేల రూపాయల విలువైన వాటర్ కూలర్, పట్టణానికి చెందిన అజ్ఞాత భక్తుడు 40,000 వేల రూపాయల విలువైన వాటర్ కూలర్ బహుకరించారు. జిన్నూరి వెంకటేశ్వరరావు నంగవరం, నిమ్మకాయల రాజేష్ చల్లపల్లి, అన్నంనీడి బాబా వీరేంద్ర, నల్లా కొండబాబులు చలివేంద్రం నిర్వహణకు 3,000 రూపాయల చొప్పున విరాళాలు అందించారు. గోశాల నిర్వహకులు పోతురాజు రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



# రైతు పోరుబాటలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు

**కాకినాడ రూరల్,మే12,(ప్రభాతవార్త):** ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులకు తక్షణం నష్టపరిహారం ఇవ్వాలని వారికి అండగా సంఘీభావం తెలియచేయడానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన రైతు పోరుబాట లో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు పాల్గొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శుక్రవారం తణుకు నియోజకవర్గం ఇరగవరం సెంటర్ నుంచి తణుకు టౌన్ వరకు "చంద్రన్న రైతు పోరుబాట" పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కాకినాడ రూరల్ నియోజకవర్గంలో అకాల వర్షాల వలన నష్టపోయిన రైతుల సమస్యలు గురించి ప్రస్తావించారు. కౌలు రైతులను గుర్తించి వారికి న్యాయం చేయాలని,తమ రూరల్ నియోజకవర్గంలో కూడా చాలా మంది రైతులు,ముఖ్యంగా కౌలు రైతులు నష్టపోయారని,రైతులను ఆదుకుంటున్నామని వైసీపీ నేతలు చెప్పే మాటలు కేవలం ప్రకటనలకే పరిమితమని, రైతు కన్నీరు మున్నీరయ్యి సాయం చేయండి అని గగ్గోలు పెడుతుంటే రైతులను వైసీపీ నేతలు పరిహాసమాడు తున్నారని ఇంతకు మించిన దౌర్భాగ్యం,అవమానం మరొకటి ఉండదన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ తమ నాయకుడు చంద్రబాబు, తాము పోరాటం చేస్తామని వైసిపి ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు.




## కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

**మామిడికుదురు.మే12 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలం లోని పాశర్లపూడి గ్రామపంచాయతీ పరిధిలోని నెల్లి వారి పేటలో ఒఎన్జీసీ నిధులు రూ.10 లక్షలతో కాలువపై నిర్మించనున్న కల్వర్టు పనులను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు శుక్రవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి, ఎంపిటీసీ నెల్లి దుర్గాప్రసాద్,పి.ఎ.సి.ఎస్. అధ్యక్షుడు యూ.వి.వి.సత్యనారాయణ, మాజీ సర్పంచ్లు మొల్లేటి త్రిమూర్తులు,కొనుకు నాగరాజు, పిచ్చుక చిన్న,చిక్కం బుజ్జిబాబు,నక్కా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సిబియస్సీ ఫలితాల్లో సత్తా చాటిన జనిపిరెడ్డి

**అమలాపురం, మే12,ప్రభాతవార్త :** శుక్రవారం విడుదలైన సిబియస్సీ 12వ తరగతి ఫలితాల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన జనిపిరెడ్డి శరవణసాయి తన సత్తా చాటాడు. స్థానిక వ్యాపారవేత్త జనిపిరెడ్డి సురేష్ కుమారుడు శరవణసాయి బైపిసి గ్రూపు నందు 478/500 మార్కులు సాధించి 95.6% పర్సంటేజ్ తో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. రాజమండ్రి షిర్డీసాయి కాలేజీ నందు 12వ తరగతి పూర్తి చేసిన శరవణసాయి నీట్ పరీక్ష రాసి ఫలితాలకోసం ఎదురు చూస్తున్నాడు. ఇతని విజయం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలియ జేశారు.




## చంద్రబాబు పాదయాత్రకు
# మద్దతుగా తెలుగు తమ్ముళ్లు..

**అంబాజీపేట, మే 12, ప్రభాతవార్త :** న్నదాతకు అండగా నిలిచేందుకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు చేపట్టిన పాదయాత్రలో అంబాజీపేట మండల తెలుగు తమ్ముళ్లు పాదం కలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తణుకులో చంద్రబాబు నాయుడు శుక్రవారం చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా అంబాజీపేట మండలం నుండి అధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు తరలి వెళ్లారు. మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరు శ్రీనురాజు, గుడాల ఫణి, గణపతి వీర రాఘవులు, బొంతు గంగాధర రావు, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, దువ్వూరి సురేష్ గంగుమళ్ళ వీరభద్రరావు, గంధం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## యానాం లో ఘనంగా నర్సుల దినోత్సవం

**యానాం మే 12,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం యానాం ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమగ్ర శిక్ష అభియాన్ సమావేశపు హాలో సభను నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పరిపాలన అధికారి మునిస్వామి పాల్గొని మాట్లాడుతూ నర్సులు రోగులకు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందికి పరిపాలన అధికారి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి డి రవిశంకర్,ఏ డి, దాస్, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు పోరుబాట పాదయాత్రకు సంఘీభావం

**జగ్గంపేట మే 12 ప్రభాతవార్త :** స్థానిక టిడిపి కార్యాలయం నుండి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో చంద్రబాబు చేపట్టిన రైతు పోరు బాట పాదయాత్రకు సంఘీభావం తెలపటానికి శుక్రవారం బయలుదేరారు. దీనిలో భాగంగా నియోజకవర్గం లోని జగ్గంపేట గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలం నుంచి అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులు కష్టాలు ఈ ప్రభుత్వానికి కనబడడం లేదని ఈ ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకు మా నాయకుడు చంద్రబాబు రైతు పోరుబాట పాదయాత్ర చేపట్టారని దానికి మద్దతుగా నియోజకవర్గ నుంచి వందలాది మంది కార్యకర్తలు బయలుదేరి వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జు, బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జ్ లు రాష్ట్ర, జిల్లా, మండలం గ్రామాల అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.



## 14 న మోరిలో పూర్వ
# విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సఖినేటిపల్లి,మే12,ప్రభాతవార్త:** మోరిగ్రామంలోని శ్రీమతి జాన సుబ్బమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1979-84 బ్యాచ్ లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 14 వ తేదీ ఆదివారం జరుగుతుందని ఆహ్వాన కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు.40 ఏళ్ళ అనంతరం పూర్వ విద్యార్థులంతా మరోసారి కలిసి వారి విశేషాలను పంచుకోనున్నారు. అప్పటి గురువులను సన్మానించి వారి ఆశీస్సులను పొందనున్నారు.ఆత్మీయ ఆహ్వానాన్ని మన్నించి అలనాటి మిత్రులు అంతా హాజరు కావాలని కమిటీ సభ్యులు శ్రీపాద వెంకటేశ్వర్లు, రాపాక పెద్దిరాజు, ఉప్పుగంటి నాగ మల్లేశ్వరరావు, కామిశెట్టి మాచరమ్మ, పసుపులేటి శ్రీనివాసరావు, గాణాల మోహన వెంకట కృష్ణారావు, బళ్ల మహాత్మాగాంధీ, కాశిన సూరన్న తదితరులు కోరారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'ఏ మాస్టర్ పీస్'

తెలుగులో సూపర్‌హీరోస్ తరహా చిత్రాలు తక్కువే.. కానీ సరిగ్గా హ్యాండిల్ చేస్తే కచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆ చిత్రాలూ ప్రూవ్ చేశాయి.. త్వరలోనే తెలుగులో మరో సూపర్ హీరో సినిమా రాబోతోంది.. ఈసినిమాకు ఏ మాస్టర్ పీస్.. అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. శుక్ర, మాటరాని మౌనమిది. అంటూ బ్యాక్ టు బ్యాక్ కమర్షియల్ హిట్స్‌తో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుకు పూర్వాజ్ డైరెక్షన్‌లో సినిమా బండి బ్యార్‌పై శ్రీకాంత్ కండ్రాగుల ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రెండో చిత్రమిది.. మొదటి చిత్రం సైఫై ..ఇతివృత్తంగా షూటింగ్ జరుపుకుంటుంది.. ఇపుడు లేటెస్ట్‌గా ఈ బ్యానర్ నుంచి వచ్చే రెండో మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఏ మాస్టర్ ఫీస్ అనేటైటిల్‌కు తగ్గట్టుగానే ఓ మాస్టర్ పీస్ లాంటి సూపర్ హీరో సినిమా రాబోతోందని ఈ పోస్టర్‌ను చూడగానే అర్ధమవుతోంది.. ఇప్పటి వరకు హాలీవుడ్‌లో వచ్చిన సూపర్ హీరోస్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా ఉంది లుక్. ఇప్పటి వరకు విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకున్న అరవింద్ కృష్ణ సూపర్‌హీరోగా నటిస్తున్నారు. ఈ మూవీని పోస్టర్‌లోనే అనేక విశేషాలు కన్పిస్తున్నాయి.. టైటిల్ లోని ఏ అక్షరం నిప్పులు చిమ్ముతూ వలయాకారంలో ఉంది. ఆ వలయం లోని శక్తి హీరోకూ ఉందనే అర్థం వచ్చేలా అతని కుడిచేతికి సైతం అదే కన్పిస్తుంది.. అతని వెనుక శివలింగంతో పాటు, నెలవంక నుంచి పౌర్ణమి వరకూ చంద్రుడి పరిణామక్రం, కూడ ఉంది.. పోస్టర్‌లో ఎక్కువ ఆసక్తి కల్గిస్తున్న అంశంకూడ ఇదే. సిం పుల్‌గా కన్పిస్తున్నా.. చాలా పవర్‌ఫుల్ పాత్రనే డిజైన్ చేసినట్టున్నారు దర్శకుడు.. హాలీవుడ్ రేంజ్ కంటెంట్‌తో వస్తున్నారని అర్ధం అవుతోంది. పెద్దలతోపాటు పిల్లలకు కూడ నచ్చేలా ఈ సూపర్‌హీరో పాత్రను డిజైన్ చేశారు. అరవింద్‌కృష్ణ, అషరెడ్డి, స్నేహగుప్తా, జ్యోతిరాయ్, అర్చనా అనంత్, జయప్రకాష్



# 'అన్‌స్టాపబుల్' త్వరలో రాబోతోంది

'పిల్లా నువ్వులేని జీవితం', 'ఈడోరకం, ఆడోరకం' వంటి హాస్యభరిత ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలోరూపొందుతున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'అన్‌స్టాపబుల్'.. బిగ్‌బాగ్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లు.. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో




రిజత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన అన్‌స్టాపబుల్ టీజర్,పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను ఖరారుచేశారు. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు. జూన్ 9న ఈచిత్రం విడుదల కానుంది.. హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. బ్లాక్‌బస్టర్ ధమాకా కంపోజర్ బీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు..

# నిఖిల్ నేషనల్ థ్రిల్లర్ 'స్పై'

నిఖిల్ పాన్-ఇండియన్ మూవీ, నేషన్‌థ్రిల్లర్ 'స్పై'.. (మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను) అనే నినాదం ఇచ్చిన సుభాష్ చంద్రబోస్ యొక్క రహస్యాల ఆధారంగా రూపొందించబడిందని మేకర్స్ ఇటీవల విడుదల చేసిన వీడియో ద్వారా సూచించిన సంగతి తెలిసిందే.. ఢిల్లీలో చారిత్రా త్మకం ఈవెంట్ చోటుచేసుకో నుంది. స్పై టీజర్ మే15న కర్తవ్య పథ్ (రాజ్‌పథ్)లో విడు దల కానుంది.. ఈ ఐకానిక్ ల్యాండ్ మార్క్‌లో మూవీ టీజర్ లాంచ్ కావటం ఇదే తొలిసారి.. కౌంట్ డౌన్ ఇపుడు ప్రారంభమవుతున్నందున మీ క్యాలెండర్‌లను మార్క్‌చేసుకోండి. అందరితోపంచుకోండి.. అద్భుతమైన ఘట్టం ఒకటి తెరపైకి రాబోతోందని అందరికీ తెలియజేయండి అంటూ మేకర్స్ ప్రకటించారు.. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు . ఈ చిత్రాన్ని ఈడీ ఎంటర్‌టైన్ మెంట్స్ పై కె.రాజశేఖర్‌రెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి నిర్మించారు.. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా కన్పించనుంది.. సన్యా ఠాకూర్ సెకండ్ ఫీమేల్ లీడ్‌లో పవర్‌ఫుల్ రోల్ పోషి స్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈ ఏడాది జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.





స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ దర్శకురాలు నందినిరెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ నటించిన కంప్లీట్ ఫ్యామిలీ మూవీ అన్నీ మంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. మే 18న ఈచిత్రం విడుదల కానుంది.. చిత్రంలో కీలకపాత్రలో నటించిన ప్రముఖ సీనియర్ నటి **గౌతమి** మీడియాతో మాట్లాడారు.

# గౌరవంగా భావిస్తున్నా

**ఇది మీకు సెకండ్ ఇన్నింగా?.. థర్డ్ ఇన్నింగా?**

ఎలా అయినా అనుకోవచ్చు.. ఇన్నింగ్ ఉండటమే సంతోషం (నవ్వుతూ)

**ఇప్పటికీ షూటింగ్, సినిమాను ఎంజాయ్ చేయగలుగుతున్నారా?**

ఎంజాయ్ చేయగలుగుతున్నాను కాబట్టే ఇంకా చేయగలుగుతున్నాను.. ఈ విషయంలో సంతోషపడుతున్నాను. ఒక రకంగా గర్వపడతున్నాను.. సినిమా నా ఫస్ట్ లవ్ అనే అనొచ్చు... సినిమా అనేది ఎండ్ లెస్.. నటిగా కాకుండా సినిమాకు సంబంధించిన చాలా విభాగాల్లో పనిచేశాను.. కానీ ఇప్పటికీ అదే ఎక్స యిట్‌మెంట్ .నేర్చుకోవటానికి చాలా ఉంది. ఇపుడు ఫిల్మ్ మేకింగ్ ఇంకా ఆసక్తికరంగా ఉంది.. యంగ్‌స్టర్స్ చాలా ఇంపాక్ట్ ఫుల్ సినిమాలు చేస్తున్నారు.



నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి..

**'అన్నీ మంచి శకునములే' చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు మీనాక్షి... చాలా లవ్లీ క్యారెక్టర్. ఒక డ్రీమ్ మదర్.. వైఫ్, ఫ్రెండ్ ఎలా ఉండాలని ఉంటుందో మీనాక్షి పాత్ర అలా ఉంటుంది. తను ఫ్యామిలీని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా చెప్పాల్సింది నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి

**ఈచిత్రంలో మీ ప్రయాణం ఎలా మొదలైంది.?**

స్వప్నగారు ఫోన్‌చేశారు. గౌతమిగారు ఇందులో ఒక పాత్ర ఉంది. మీరు తప్ప ఎవరూ కన్పించటం లేదు. ఒకసారి వింటారా? అని అడిగారు. విన్నాను.. చాలా నచ్చింది. అలా జర్నీ మొదలైంది.

**మహిళా దర్శకురాలు మహిళా నిర్మాత, అంతా ఫీమేల్ డామినేషన్ కన్పింసుంది కదా?**

మంచిదే కదండి.. (నవ్వుతూ).. నేను ఎపుడూ జెండర్‌ని బట్టి ప్రతిభ, సామర్థ్యాన్ని జడ్జ్ చేయను.. ఒక లక్ష్యం ఉంటే దాని కోసం ఎవరైనా ప్రయత్నించాల్సిందే.. ఈ విషయంలో అయితే అద్భుత మైన ప్రొడ్యూసర్, అద్భుతమైన డైరెక్టర్ నందినిరెడ్డి గోల్డెన్ హార్ట్ డైరెక్టర్.. తను ఎపుడూ ప్రశాంతంగా ఉంటుంది. స్వయం నియంత్రణ ఉన్న దర్శకురాలు..స్వప్నగారు విషయానికొస్తే. ఒక గొప్ప నిర్మాతకు ఉండాల్సిన లక్షణాలన్నీ తనలోకన్పించాయి.. నేను ఎక్కడో చెన్నైలో ఉంటే వెదికి పట్టుకుని మరి కథని ఆపాత్రని చెప్పించారు.. ఒక దర్శకుడి విజన్‌కి తగ్గట్టు పనిచేసే, వారికి ఏం సమకూర్చాలో తెలిసి నిర్మాత ప్రియాంక.. స్వప్న ఇద్దరూ వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్.. ఈ విషయం లో అశ్వనీదత్ గారికి నిజంగా హ్యాట్సాఫ్ . ఇద్దరు పిల్లల్ని ఎంతో చక్కగా ప్రోత్సహించి ఇంత గొప్ప స్థితికి తీసుకొచ్చారు.

**కొత్త సినిమాల గురించి?**

బోయపాటిగారి సినిమా చేస్తున్నాను. అలాగే ఒక వెబ్‌సిరీస్ పూర్తయింది.. అలాగే మరోఅమెజాన్ వెబ్‌సిరీస్ చేస్తున్నాను. ఇంకా కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి..

**మీ ప్రాజెక్టులు చూస్తుంటే వచ్చిన గ్యాప్‌ను ఫిల్‌చేయటానికి ప్రయత్నిస్తున్నారని అనుకోవచ్చా?**

నేను వర్క్ హాలిక్ . ఏదో పని ఉండాల్సిందే.. ఇన్నాళ్ల తర్వాత కూడా ఇలాంటి మంచి పాత్రలు వెతుక్కుంటూ రావటం ఒక గౌరవంగా భావిస్తున్నాను.

**మీ అమ్మాయికి నటనపై ఆసక్తి ఉందా?**

మా అమ్మాయి ఫిల్మ్ మేకింగ్ చదువుతోంది..తనకు కెమెరా వెనుక ఉండటం ఇష్టం.

# సత్యదేవ్ 'జీబ్రా'



టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జీబ్రా.పద్మజ ఫిలింస్ ప్రై.లి ,ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ సినిమాలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలకపాత్రలో కన్పించనున్నారు. సత్య, సునీల్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ 80 శాతం పూర్తయింది.. మేకర్స్ తాజాగా శుక్రవారం పోస్ట్‌ప్రొడక్షన్ పనులను ప్రారంభించారు. త్వరలోనే ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఇదివరకు ఎన్నడూ చూడని ఆర్థిక నేరాల నేపథ్యంలో యదార్ధ సంఘటన స్ఫూర్తితో ఈచిత్రం రూపొందనుంది.. ఈచిత్రానికి కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. సుమన్ ప్రసార బాగే సహనిర్మాతగా ఉన్నారు. ఈచిత్రం తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది.

# 'నేను స్టూడెంట్ సార్' రిలీజ్ డేట్



'స్వాతిముత్యం' సినిమాతో సక్సెస్‌నుల్‌గా అరంగేట్రం చేసిన యంగ్ హీరో బెల్లంకొండ గణేష్. ఇపుడు 'నేను స్టూడెంట్ సార్' తో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నారు.. ఈచిత్రానిక రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై 'నాంది' సతీష్ వర్మ నిర్మించారు. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్‌పై మంచి అంచనాలు నెలకొల్పాయి.. ఫస్ట్ సింగిల్‌కు మంచి ఆదరణ లభించింది.. కాగా, ఈచిత్రం కొత్త విడుదల తేదీకి సంబంధించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. నేను స్టూడెంట్ సార్ జూన్ 2న విడుదల కానుంది.. జూన్ రెండో వారంల తర్వాత విద్యాసంస్థలకు వేసవి శెలవులు ముగుస్తాయి కాబట్టి ఇది అనువైన డేట్‌గా తెలిపారు. గణేష్, అవంతిక దస్సాని సహా ప్రముఖ తారాగణం ఉన్న ఈ పోస్టర్‌ద్వారా మేకర్స్ అనౌన్స్‌చేశారు. రిలీజ్ డేట్ ఎంతోదూరంలో లేదు కాబట్టి ప్రమోషన్స్ జోరు పెంచ నున్నారు. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో కన్పించనున్నారు. కృష్ణచైతన్య కథ అందించారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

# 'సుడిగాలి' సుధీర్ కొత్త చిత్రం

సుడిగాలి సుధీర్, దివ్య భారతి హీరోహీరోయిన్లుగా 'పాగల్' ఫేమ్ దర్శకుడు నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తున్న చిత్రం ఎస్ఎస్4.. నిర్మాతలు చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల , బెక్కం వేణు గోపాల్.. లక్కీమీడియా , మహారాజా క్రియేషన్స్ బ్యానర్స్ ఈచిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. శుక్రవారం ఈసినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ నిర్మాతలు డి.సురేష్‌బాబు, కెఎస్ రామారావు, సూర్యదేవర రాధాకృష్ణ, కెఎల్ దామోద ప్రసాద్ ఈ




పూజాకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. చదలవాడ శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు. జెమిని కిరణ్ కెమరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత చంద్ర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమా స్క్రిప్టు ఏడాది క్రితం ఫైనల్ అయ్యిందని, 4,5 నెలల నుంచి ప్రీప్రొడక్షన్ గట్టిగా చేశామన్నారు.. ఈసినిమాకు సంబంధించి బెక్కం వేణుగోపాల్‌గారే కర్త,కర్మ, క్రియ అన్నారు. ఈసినిమాకు లియో మ్యూజిక్ అందిస్తున్నారని తెలిపారు. మాచిత్రాన్ని అందరూ సపోర్ట్‌చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు నరేష్ కుప్పిలి మాట్లాడుతూ, సుధీర్‌గారికి ఈ కథను ఒక గంట నెరేట్ చేయగానే ఆయనకు బాగా నచ్చి ఒప్పుకున్నారని అన్నారు. మా ప్రొడ్యూసర్స్ ఈసినిమా విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అన్నీ చేసి పెట్టారన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్, హీరో సుడిగాలి సుధీర్ తదితరులు మాట్లాడారు.

# 'చక్రవ్యూహం' టీజర్ రిలీజ్

విలక్షణ పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు అజయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'చక్రవ్యూహం'.. చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్నారు. సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తున్నారు. ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్ 2న విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా టీజర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈచిత్ర దర్శకుడు మధుసూధన్ మాట్లాడుతూ, మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దివంగత సూపర్‌స్టార్ కృష్ణగారు విడుదల చేశారని



గుర్తుచేసుకున్నారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. యూనిట్ బాగా సహకరించిందన్నారు. ప్రముఖ నటుడు అజయ్ ఈచిత్రంలో పవర్‌ఫుల్ పోలీసు రోల్‌లో కన్పించనున్నారని తెలిపారు. విడుదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. అద్భుతమైన విజువల్స్ చాలా బాగున్నాయి.. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని జూన్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. అజయ్,జ్ఞానేశ్వరి, వివేక్‌త్రివేది, ఊర్వశి పరదేశి, ప్రజ్వా నయన్, శుభలేఖ సుధాకర్, రాజీవ్‌కనకాల, ప్రియ, శ్రీకాంత్ అయ్యంగార్, కిరీటి, రాజ్ తిరందాసు, రవితేజ, మోహన్ తదితరులు నటిస్తున్నారు.

# పవన్ చరిత్ర హీనుడుగా నిలిచిపోతాడు

## రాష్ట్ర జలవనరుల మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర స్దాయిలో సిద్దాంతమంటూ లేకుండా, ఎవ్వరో ఇచ్చే ప్యాకేజీ కోసం రాజకీయాల పేరుతో జనంలోకి వచ్చిన జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ చరిత్రహీనుడిగా నిలిచిపోతాడని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. అధికార వైకాంగ్రెస్ పార్టీపై జనసేన నేత ఎందుకు కక్ష కట్టాడంటే కేవలం చంద్రబాబు కోసం అన్నారు. మంగళగిరిలో పవన్ కల్యాణ్ శుక్రవారం చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా తీవ్ర స్దాయిలో అంబటి రాంబాబు ఆరోపణలు చేసారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తనయునిగా వైఎస్ జగన్ రాజకీయాల్లో వచ్చాడన్నారు. తాను గెలిసిస్తే ఏమీ చేస్తానో చెప్పారనా న్నరు. జగన్ గెలుస్తాడని చంద్రబాబు అప్పుడు భయపడ్డారన్నారు. ఫ్యాకేజీ స్టార్‌ను రాజకీయాల్లోకి దింపాడన్నారు. ఆ ప్రభావంతోనే 2014లో పవన్ కల్యాణ్ జగన్‌కు వ్యతిరేకించాడా? అని ప్రశ్నించారు. బలంలేక అప్పుడు ఎన్నికల్లో పోటీ చేయలేదని పవన్ చెప్పాడన్నారు. 2019లో చంద్రబాబు ఫ్యాకేజీ కోసం మళ్ళీ ఎన్నికల్లో విడిగా పోటీ చేసాడు. అప్పటి అధికార పార్టీ టీడీపీపై గెలవడానికి దృష్టి కేంద్రీకరించక తమ పార్టీపై విమర్శలకు దిగాడన్నారు. అంటే తాను గెలవడానికి పవన్ రాజకీయాల్లోకి రాలేదన్నాడు. ఓట్లు చీల్చి చంద్రబాబును గెలిపించాలని ప్రయత్నించి బొక్కబోర్లాపడ్డాడన్నారు. అతను రాజకీయాల్లో ఏదీ చేసినా చంద్రబాబు కనుసన్నల్లో చేస్తున్నాడన్నారు. కాపులకు తాను ముఖ్యమంత్రిని అవుతానని నమ్మించి, చదువుకునే ,మంచి ఉద్యోగాలు చేసే వారి జీవితాలు బజారున పడే విధంగా చేసాడన్నారు. ఎందరు వీర నారీమణలు ఇతను కోసం పని చేసారో ఆలోచించాలన్నారు. కాపు వర్గాన్ని నమ్మించి. వారి ఆత్మగౌరవాన్ని చంద్రబాబు దగ్గర తాకట్టు పెట్టాలని దొంగ ఆలోచనలు చేస్తున్నాడన్నారు. ఎందుకంటే తాను ముఖ్యమంత్రి కాలేనని, ఎన్నికల్లో ఒంటరిగా పార్టీని నిలపలేనని చేతులు ఎత్తేసాడన్నారు. ఆయన వ్యూహాలు చేస్తాడంటా, ఏదీ చేసిన చంద్రబాబు నిర్దాక్షిణ్యంగా తన పరిపాలనా కాలంలో కాపులతో సహా దళిత, బహుజన వరా గ్గలను ఎన్ని వేధింపులకు గురి చేసాడో, ఆయన కుమారుడు ఎంత చులకనగా వ్యవహరించాడో కాపు జాతి మరిచిపోలేదన్నారు. వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించిందన్నారు. ఆ కేసులన్ని తమ ప్రభుత్వం తీసివేసిందన్నారు. కొన్ని ప్రశ్నలకు పవన్ సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో తాను గెలవలేను, టీడీపీని గెలిపిద్దామని చెప్పడానికి పవన్ చంద్రబాబు ఎంత ఫ్యాకేజీ తీసుకున్నాడో చెప్పాలన్నారు. నాకే కాదు, యావత్తు రంగా అభిమాన వర్గాలు తెలిసిన నగ్న సత్యం రంగాగారికి టీ, కాఫీ తాగరని, అటువంటి రంగాగారికి తాను టీ ఇచ్చానని పవన్ చెప్పడం ఎంత అబద్ధమో అన్నారు. ఈ మాట విని రంగాభిమానులు ముక్కున వేలేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర నేరుగా చెప్పినట్లు పోలవరంను చంద్రబాబు ఏటీఎం మాదిరిగా వాడుకున్నాడన్నారు. ఆ పరిస్ద్దితి తమ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రాజెక్టును తమ ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు. ఒక పత్రికాధిపతి వియ్యంకుడు కంపెనీ పోలవరంలో దోచుకోవాలని ప్రయతి న్నస్తే తమ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ ద్వారా ఆ ప్రయత్నాలు అడ్డుకుందన్నారు. అందుకే ఆ పత్రికాదిపతి ప్రాజెక్టు నిర్మాణంపై అక్కసు కకు ్కతున్నాడన్నారు. న్నారు. దొంగలకు ఎందుకు పవన్ అండగా నిలుస్తున్నాడో చెప్పాలన్నారు, తాను సీఎం కాలేనని, ఎన్నికల్లో ఒంటరిగా ఎదుర్కోలేని పవన్ చెప్పాడన్నారు. ఎంత మంది పొత్తుకట్టి ముందుకు వచ్చినా మళ్ళీ జగన్ నాయకత్వంలో ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

# పవర్‌స్టార్ కాదు.. ప్యాకేజీ స్టార్

- జనసేనను బాబు కూలీ సేనగా మార్చేశాడు - బాబు వద్ద సంచి సర్ధేసి సాకుల కోసం పవన్ వెంపర్లాట
- 2024లో టిడిపి, జనసేన పార్టీలు కనుమరుగు

: మంత్రి గుడివాడ అమర్నాథ్



**విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త :** రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పవర్‌స్టార్ కాదు... పా ్యకేజీ స్టార్ రెండు రోజులుగా పొలిటికల్ టూరిస్ట్ ఏపీకి విచ్చేసి వారి పార్టీ విధానాన్ని చెప్పాడని 2024 ఎన్నికల్లో ఆయన ఆలోచనల్ని చాలా వివరంగా చెప్పారు. ఇకరాజకీయంగా నావల్ల కాదు... నేను పార్టీని నడపలేనని పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒంటరిగా పోటీ చేయలేను... నాకు ఎవరి తోడో కావాలని పవన్‌కళ్యాణ్ చెప్తున్నాడని నాకు తెలిసిన ఇప్పుడున్న 26 జిల్లాలకి అధ్యక్షులు లేరని, కనీసం ఉమ్మడి జిల్లాలైన 13 జిల్లాలకి అధ్యక్షులు లేరని అన్నారు. జిల్లా అధ్యక్షులే లేనప్పుడు ఈ మండలాధ్యక్షులు ఎక్కడి నుంచి వచ్చారని నా విధానం ఇది ... దీన్ని మీరందరూ అంగీకరించాలని చెప్పేందుకు ఈ రోజు సమావేశం పెట్టినట్టుందని మేం దాదాపు ఏడాది క్రితం నుంచి ఈయన పవర్‌స్టార్ కాదు... ప్యాకేజీ స్టార్ అని చెప్తూనే ఉన్నామని ఈయన పార్టీ పెట్టిందే చంద్రబాబు కోసం అని మొదటి నుంచి చెప్తూనే ఉన్నామని అన్నారు. మేం ఆ వాస్తవాన్ని చెప్తే ఓ రోజు కాలు చూపించాడని మరో సారి చెప్పు చూపించాడని ఇప్పుడేం చూపిస్తాడని అన్నారు. ఇప్పుడు ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తఉల ఆయనకు చెప్పులు చూపించాలని రాజకీయంగా పూర్తిగా సిగ్గు శరం వదిలేసి బట్టలొదిలేశాడని ఎవరేమనుకున్నా పర్లేదు... నేను చంద్రబాబుకు అమ్ముడుపోతానని తేటతెల్లం చేశాడన్నారు. ఇంకా ఎవరైనా అపోహలేమైనా ఉన్నాయా ఏమోనని నిన్నా, ఇవాళ నివృత్తి చేశాడని ఆయన ఎద్దేవా చేశారు. 140 స్థానాల్లో 2019లో పోటీ చేస్తే సుమారు 120 స్థానాల్లో డిపాజిట్లు కూడా రాలేదని... లింగులింగుమంటూ ఒకచోట గెలిచాడని తాను పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయాడని అప్పట్లో ఆయన ఓటింగ్ పర్సంటేజ్ 6.9 శాతం మాత్రమే వచ్చిందన్నారు.

## జూన్ 2 నుండి తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

10 రోజులపాటు నిర్వహణ

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రం అవతరించి ఈ ఏడాదితో పదేళ్ల వుతున్న సందర్భంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించింది. మరి కొద్ది రోజుల్లో పదవ సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది. దీన్ని పురస్కరించుకుని జూన్ 2వ తేదీ నుండి 10 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా రాష్ట్ర ఆవిర్భావం నుండి ఇప్పటి వరకూ జరిగిన ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ ప్రగతిపై విస్తృతంగా ప్రచార కార్య క్రమాలను నిర్వహించనుంది. ప్రధానంగా దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా ఎదగడం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అవసరం ఉందనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేయడంపై నిమగ్నమయ్యారు.

# దిద్దుబాటు చర్యలకు దిగిన వైఎస్సార్సీ

## రంగంలోకి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి - నియోజకవర్గాల వారీగా సమీక్షలు - సెల్‌ఫోన్లకు అనుమతి నిల్



జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో వైసీపీ నేతపై మధుసూధన్‌రెడ్డి, ఆయన తమ్ముడు కుమారుడు నిఃల్ తదితరులు భేటి

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాల వారీగా వైసీపీ నేతల్లో అసంతృప్తులను, వర్గ విబేదాలను పోగొట్టేందుకు ఇంకా ఐక్యంగా వైసీపీ క్యాడర్ పని చేసే విధంగాచర్యలు తీసుకునేందుకు ఆ పార్టీ అధిష్టాన వర్గం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో ట్రబుల్ షూటర్‌గా పోరుపొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైసీపీ అధిష్టాన వర్గం రంగంలోకి దింపింది. సరికొత్త రీతిలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు వైసీపీ అధిష్టాన వర్గం శ్రీకారం చుట్టడం విశేషం. శుక్రవారం అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, రాయదుర్గం, ఉరవకొండ శాసనసభ స్థానాల్లోని నాయకులతో నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించారు. అనంతపురం శివారులోని నాగిరెడ్డిపల్లి వద్ద నూతనంగా నిర్మించిన ఒక ఫాం హౌస్‌లో కట్టు దిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య సమీక్షలు నిర్వహించారు. అసమ్మతి వాదులు గ్రూపుల వారీగా వచ్చి జిందాబాదులు, వ్యతిరేక నినాదాలు చేయకుండా పరిమిత సంఖ్యలోనే ముఖ్య మైన నాయకులను సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిసింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారిని కూడా ఆ దరిదాపుల్లోకి రాకుండా నిర్వహకులు నిషేదం విధించారు. సమీక్షలకు హాజరయ్యే నాయకులు, వారి అనుచరులు సెల్‌ఫోన్లు సమావేశ మందిరంలోకి తీసుకురానివ్వకుండా నిర్వహకులు కట్టడి చేశారు. ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పార్టీ పరిశీలకులు శ్రీనివాస్ మాత్రమే అన్ని సమీక్ష సమావేశాల్లో పాల్గొన్నారు. ఉరవకొండ శాసనసభ నియోజకవర్గం వైసీపీ సమీక్షలో ఒకరినొకరు ఫిర్యాదులు చేసుకున్నట్లు టికెట్లు తమమే కావాలని, పలానా వారికి టికెట్లు కూడా ఇవ్వకూడదని ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలియ వచ్చింది. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఆయన తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి తదితరులతో ప్రత్యేకంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమావేశమయ్యారు. అదే విధంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వైసీపీ నేత మధుసూధన్‌రెడ్డి ఆయన తమ్ముడి తనయుడు నిఃల్‌రెడ్డిలు ప్రత్యేకంగా ఇన్‌చార్జ్ మంత్రితో సమావేశమయ్యారు.

ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి గ్రూపుల వారీగాపెద్దఎత్తున జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిని కలవాలని ప్రయత్నంచేసినప్పటికీ నిర్వహకులు మాత్రం ఒక్కొక్కగ్రూపు నుంచి 20 మందికి మంచి సమీక్ష సమావేశానికి అనుమతి ఇవ్వలేదని తెలియవచ్చింది. ఈ సమీక్షలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను తెలియజేయడంతోపాటు నియోజకవర్గంలోకొందరు పార్టీకి వ్యతిరేకంగా పని చేయడాన్ని ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. వై.మధుసూధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డిలు తమకే టికెట్లు కావాలని అడిగినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల మధ్య అసంతృప్తులను, అభిప్రాయ బేదాలు తొలగించేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చినట్లు మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను చేసుకునేందుకు బేదాలు వీడనాడి పని చేయాలని సూచనలు చేసినట్లు తెలియ వచ్చింది. ఇదే విధంగా రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి వైసీపీ పరిస్థితిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డితోపాటు ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డితోపాటు వివిధ మండలాల వైసీపీ నాయకులు, మున్సిపల్ చైర్మన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేకాపు రామచంద్రారెడ్డిపై పలువురు మండల నాయకులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. నియోకవర్గంలో తమని పట్టించు కోవడం లేదని, పేరుకే పదవులు ఇచ్చారని, అంతా ఎమ్మెల్యేనే చక్రం తిప్పుతున్నాడని కొందరు మండల నాయకులు మంత్రికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ సమయంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కూడా కొందరు పార్టీ నాయకుల తీరుపై మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ నాయకులకు గట్టిగా క్లాస్ ఇచ్చి పార్టీ అభ్యర్థి గెలుపే దేయంగా అంతా కలిసి పని చేయాలని సూచనలుచేసినట్లు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాలని సూచనలు చేసినట్లు తెలియవచ్చింది. ఇదే విధంగా తాడిపత్రి శాసనసభ స్థానానికి సంబంధించి వైసీపీ నాయకులతోనూ ఎమ్మెల్యేతోను చర్చలు జరిపారు. పార్టీలో స్థబ్దతగా ఉన్న వైవి.రామిరెడ్డి తదతర నాయకులతో ఇన్‌చార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించినట్లు తెలియవచ్చింది. తాడిపత్రి నియోజకవర్గంలోని మండల నాయకులు బొంబాయి రమేష్, వెంకటరామిరెడ్డి, నగరూరు బ్రహ్మానందరెడ్డి, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి తదితర నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు.

తాడిపత్రి నియోజకవర్గంలో గట్టి పోరాటం చేసి వైసీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందరికీ దిశ నిర్దేశం చేసినట్లు తెలియవచ్చింది. తాడిపత్రిలో జేసి సోదరుల ఓటమే ధ్యేయంగా వైసీపీ నాయకులు పని చేయాలని, పార్టీలో ఏం ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి నాయకులకు సూచనలు చేసినట్లు తెలివచ్చింది. ఈ సమీక్షలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, పరిశీలకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శనివారం రోజు శింగనమల, అనంతపురం తదితర నియోజకవర్గాల నాయకులతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలియవచ్చింది.

# ఖమ్మం జిల్లా ఆసుపత్రికి బిఎఫ్‌హెచ్ఐ గుర్తింపు

**రాష్ట్రంలో 6వ దవాఖానగా గుర్తింపు**

**దేశంలోనే అత్యధిక అక్రెడిటేషన్లతో తెలంగాణ జాతీయ రికార్డు**

**వైద్య సిబ్బందికి మంత్రి హరీశ్‌రావు అభినందనలు**

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా దవాఖానకు బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్ గుర్తింపు దక్కింది. ముర్రుపాలు అందించడం, 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించేలా అవగాహన కల్పించే దవాఖానలకు బేబీ బెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్ ఇనిషియేటీవ్ (బీఎఫ్‌హెచ్ఐ)లో భాగంగా ఈ సర్టిఫికెట్‌ను అందజేస్తారు. ఖమ్మం ఆసుపత్రితో కలిసి రాష్ట్రంలో 6 హాస్పిటల్స్ బీఎఫ్‌హెచ్ఐ గుర్తింపును పొందాయి. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి బీఎఫ్‌హెచ్‌ఐ అక్రిడేషన్ రావడం హర్షణీయమని, దవాఖాన సిబ్బందికి వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 6 ప్రభుత్వ దవాఖానాలు ఈ గుర్తింపు సాధించడం గొప్ప విషయమన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని చెప్పడానికి ఇది మరో నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి ప్రత్యేక కార్యాచరణ ఫలితంగా రాష్ట్రంలో నవజాత శిశు మరణాలు, ఐదేండ్లలోపు పిల్లల మరణాలు తగ్గుముఖం పట్టాయని మంత్రి తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బాన్సువాడలోని ఎంసీహెచ్ మొదటి బీఎఫ్‌హెచ్ఐ సర్టిఫికెట్‌ను సాధించింది. తరువాత జనగాం ఎంసీహెచ్, గజ్వేల్ ఏరియా హాస్పిటల్, సూర్యాపేట ఎంసీహెచ్, జహీరాబాద్ ఏరియా హాస్పిటల్స్ ఈ గుర్తింపును పొందాయి. ఇప్పుడు ఖమ్మం ఆసుపత్రి కూడా బీఎఫ్‌హెచ్ఐ గుర్తింపు లభించింది. దీంతో దేశంలోనే అత్యధిక బీఎఫ్‌హెచ్ఐ అక్రిడేటెడ్ ప్రభుత్వ దవాఖానాలున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించింది. బిడ్డ పుట్టిన అరగంటలోపే ముర్రుపాలు తాగించాలని, బిడ్డకు 6 నెలలపాటు తల్లిపాలు మాత్రమే తాగించాలని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. తద్వారా ఐదేండ్లలోపు పిల్లల మరణాలను 22 శాతం నివారించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తల్లిపాల వినియోగం, శిశు మరణాల నివారణకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది.

## పాల రేట్లు ఇప్పట్లో తగ్గవు

ఇండియన్ డెయిరీ అసోసియేషన్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** దేశంలో పాల రేట్లు ఇప్పట్లో కిందికి దిగివచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఇండయన్ డెయిరీ అసోసియేషన్ వెల్లడించింది. ఈ మేరకు అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు రూపేందర్ సింగ్‌సోధీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తగినంత దాణా దొరక్కపోవడంతో పాల ఉత్పత్తిలో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ఇదే సమయంలో పాలు ఇచ్చే పశువుల సంఖ్య కూడా వివిధ కారణాలతో తగ్గిపోయిందని చెప్పారు. పాల రేట్లు తగ్గడానికి బహుశా దీపావళి వరకూ వెయిట్ చేయాల్సిందేనన్నారు.

# రాష్ట్రంలో గాలివాన బీభత్సం

- ధాన్యం, మొక్కజొన్న నీటిపాలు
- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, విరిగిపడిన చెట్లు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** తెలంగాణలో గాలివాన బీభత్సం సృష్టించింది. వివిధ జిల్లాల్లో వర్షంతో కూడిన గాలి వానతో విద్యుత్ స్తంభాలు నేలకొరకగా, చెట్లు విరిగిపడ్డాయి. పలు చోట్ల పిడుగులు పడ్డాయి. భారీ వృక్షాలు రోడ్ల మీదకు పడిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆరబోసిన వరి ధాన్యం, మిర్చి, మొక్కజొన్న రాశులు నీటి పాలయ్యాయి. కల్లాలు, రోడ్లు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. గురువారం రాత్రి నుండి శుక్రవారం తెల్లవారు జాము వరకూ వీచిన గాలులు, వర్షానికి రాష్ట్రంలోని ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో పలు చోట్ల భారీగా గాలి దుమారంతో కూడిన వర్షం కురిసింది. రఘునాథపాలెం మండలంలో కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొచ్చిన మొక్కజొన్న పూర్తిగా తడిసిపోయింది. కొత్తగూడెం జిల్లా లో పలు చోట్ల భారీగా వర్షం కురిసింది. చర్ల, కరకగూడెం, దుమ్ముగూడెం, అశ్వారావుపేట్, చంద్రుగొండ మండలాల్లో గాలి వాన విరుచుకుపడింది. రంగారెడ్డి జిల్లా యాచారం, ఆమనగల్లు తదితర మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. భారీ వర్షానికి ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసిన వరి ధాన్యం నీటిపాయింది. నల్లగొండ జిల్లా డిండి మండలంలో వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. పలు గ్రామాల్లో మామిడి కాయలు నేలరాలి రైతులు నష్టపోయారు. రంగారెడ్డి జిల్లా తక్కళ్లపల్లి, నానక్‌నగర్ తదితర గ్రామాల్లో ఆరబోసిన వడ్లు నీటిలో కొట్టుకు పోయాయి. ఖమ్మం వ్యావసాయ మార్కెట్‌లో దాదాపు 5 వేల మిర్చి బస్తాలు నీటి పాలయ్యాయి. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి.

## ఒక్కరి పోరాటం వల్లే తెలంగాణ రాలేదు..

# సకల జనుల భాగస్వామ్యం వల్లే సాకారం

## ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 12, ప్రభాతవార్త:** ఒక వ్యక్తి పోరాటం వల్ల తెలంగాణ రాలేదని, సకలజనుల భాగస్వామ్యం వల్లే సాకారమైందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి(విఆర్‌ఏ జేఏసీ) ఆధ్వర్యంలో ఉద్యోగ, కార్మిక, సామాజిక సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జేఏసీ సెక్రటరీ జనరల్ ఎస్‌కె.దాదేమియా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ విఆర్‌ఏలకు అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత ఉన్న వారికి పదోన్నతులు, 80 రోజుల సమ్మెకాలం వేతనం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలా ప్రభుత్వం స్పందించకుంటే తెలంగాణ పోరాటంలో విస్తృత ప్రజామద్దతుతో తెలంగాణ సాధించుకున్నట్లు విఆర్‌ఏలు కూడా గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమంగా విఆర్‌ఏలు మరో పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. మే 18న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కుటుంబ సభ్యులతో ప్రదర్శనలు చేసి, స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని, మే 25న అన్ని కేంద్రాల్లో భారీ ప్రదర్శనలు చేసి కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించాలని, అన్ని ఉద్యోగ, ప్రజా, సామాజిక, కార్మిక సంఘాలను ఆహ్వానించాలని, మే 30న ఛలో హైదరాబాద్ సీసీఎల్‌ఏ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని, అన్ని జిల్లాల్లో ఉన్న విఆర్‌ఏలంతా పెద్దసంఖ్యలో హాజరు కావాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఏఐటీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, సిఐటీయు ఉపాధ్యక్షుడు భూపాల్, జేఏసీ కోకన్వీనర్ వంగూరు రాములు, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎం.ప్రసాద్, ఏఐయుటియుసి రాష్ట్ర నేత ఆంజనేయులు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శోభన్‌నాయకలన, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సుధాకర్, విఆర్‌ఏ కోకన్వీనర్‌లు మాధవ్ నాయుడు, రఫీ, వెంకటేశ్‌యాదవ్, బి.రాములు, చందు, వెంకటేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

# భార్య గొంతుకోసి హత్య చేసిన కసాయి

- నిందితుడు ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్

**హైదరాబాద్ (వనస్థలిపురం), మే 12, ప్రభాతవార్త:** మరో యువతితో వివాహేతర సంబంధం పెట్టుకుని, విడాకుల పత్రంపై సంతకం పెట్టమని భార్యను వేధింపులకు గురిచేస్తూ.. చివరకు కొడుకుల ముందే ఆమెను కత్తితో గొంతుకోసి హత్య చేశాడు ఓ కసాయి కానిస్టేబుల్. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గౌతమినగర్‌లో శుక్రవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మునగాల మండలం, నరసింహులుగూడేనికి చెందిన కుంచపు రాజ్‌కుమార్ (41) ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్. నగరంలోని హైకోర్టులో విధులు నిర్వర్తిస్తూ గౌతమినగర్‌లో నివాసముం టున్నాడు. 17 సంవత్సరాల క్రితం జనగామ జిల్లా దేవరుప్పలకు చెందిన శివరాత్రి ఇంద్రయ్య కుమార్తె శోభ (38)ను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు సాత్విక్(14), నితిన్(9). శోభ ఇంట్లో టైలరింగ్ చేసుకుంటూ భర్తకు చేదోడుగా ఉండేది. కొంతకలాంగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగు తున్నాయి. రాజ్‌కుమార్ భువనగిరిలో విధులు నిర్వహిస్తున్న సందర్భంలో శోభ కుటుంబసభ్యులు రాజ్‌కుమార్ ప్రవర్తన సరిగాలేదని, తమ కుమార్తెను విడా కులు ఇవ్వమని వేధింపులకు గురి చేస్తున్నాడని కోర్టును ఆశ్రయించారు. అల్లుడు రాజ్‌కుమార్ ప్రవర్తనపై ఎస్‌పిఎస్ డిజిపికి సైతం ఫిర్యాదు చేసారు. అయినప్పటికీ రాజ్‌కుమార్ ప్రవర్తనలో మార్పు రాలేదు. రెండు రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాజ్‌కుమార్ గురువారం రాత్రి విధులు ముగించుకుని శుక్రవారం ఇంటికి వచ్చి పిల్లల ముందే భార్య శోభను ముఖంపై గుద్దాడు. దాంతో ఆమె భయపడి మొదటి అంతస్తు నుండి మెట్లపైనుండి కిందకు వస్తుండగా గేటువద్దకు రాగానే భర్త రాజ్‌కుమార్ ఆమె మెడపై కాలుపెట్టి కత్తితో గొంతు కోసాడు. ఆ సమయంలో పెద్దకొడుకు సాత్విక్ అడ్డురావడంతో అతనిపై కూడా కత్తితో దాడికి పాల్పడగా స్వల్పగాయాలతో అతడు వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన సంఘ టనను గురించి పోలీసులు తెలిపాడు. సంఘటనా స్థలాన్ని వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి పరిశీలించారు. కొనఊపిరితో ఉన్న శోభను అంబులెన్స్‌లో ఎక్కించగా ఆమె అప్పటికే మృతి చెందింది. మృతురాలి కుమారుడు సాత్విక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు గురైన శోభ (ఫైల్)

## మైనింగ్‌పై స్టార్టప్‌లు దృష్టి సారించాలి

మైనింగ్ శాఖ కార్యదర్శి భరద్వాజ్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** స్టార్టప్‌లు మైనింగ్ రంగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మైనింగ్ మంత్రిత్వ శాఖ వివేక్ భరద్వాజ్ తెలిపారు. మైనింగ్ రంగంలో అధికంగా వ్యాపారానికి మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తొలిసారిగా ఈ నెల 29వ తేదీన ముంబైలో నిర్వహించనున్న స్టార్టప్ సమ్మిట్‌కు సంబంధించిన లోగోను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా భరద్వాజ్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో సాంకేతికంగా పలు సవాళ్లు ఉన్నాయని, ఇది స్టార్టప్‌లకు మంచి అవకాశం అవుతుందన్నారు.

# లక్నోతో కీలకపోరుకు ఆరెంజ్ ఆర్మీ రె'ఢీ'

## నేడు ఉప్పల్‌లో ఎల్ఎస్‌జి వర్సెస్ సన్‌రైజర్స్



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలకపోరుకు సిద్ధం అవుతోంది. శనివారం ఉప్పల్ వేదికగా లక్నోసూపర్ జెయింట్స్‌తో ఆరెంజ్ ఆర్మీ ఢీకొనేందుకు సిద్ధం అయింది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లో చివరి బంతికి నోబాల్‌తో ఓటమిని తప్పించుకున్న సన్‌రైజర్స్ అదేజోరు కొనసాగించేపట్టుతో ఉంది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే సన్‌రైజర్స్ ఆడే చివరినాలుగు మ్యాచ్‌ల్లో ప్రతీదీ గెలవాలి. ఈ క్రమంలోనే లక్నో సూపర్‌జెయింట్స్‌తో మ్యాచ్ సన్‌రైజర్స్‌కు చాలా కీలకం.

మరోవైపు లక్నో సూపర్‌జెయింట్స్ సైతం ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే చివరిమూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు భారీ విజయాలందుకోవాలి. దాంతో ఉప్పల్‌వేదికగా జరిగే పోరు హోరాహోరీగా ఉంటుంది. రాజస్థాన్‌తో మ్యాచ్‌కు జట్టులోకీలక మార్పులుచేసిన ఆరెంజ్ ఆర్మీ అదే కాంబినేషన్‌తో లక్నోతో పోటీకి వస్తోంది. అయితే బ్యాటింగ్ బలోపేతం చేయాలనుకుంటే 13.25 కోట్ల హ్యారీబ్రూక్‌కు మరో అవకాశం ఇస్తే ఓవర్‌సీస్‌బౌలర్ మార్కొ జాన్సెన్‌పై వేటుపడుతుంది. గత మ్యాచ్‌లోబ్రూక్‌స్థానంలో బరిలోకి దిగిన గ్లెన్‌ఫిలిప్స్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఏడు బంతుల్లోనే మూడు సిక్సర్లతో 25 పరుగులుచేసి విజయానికి బాటలువేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బరిలోకివచ్చిన అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ గత మ్యాచ్‌లోసత్తాచాటాడు. అభిషేక్‌శర్మకు తోడుగా మంచి ఆరంభం ఇచ్చాడు. మరోసారి ఇదే ఓపెనింగ్‌కాంబినేషన్ కొనసాగించే అవకాశం ఉంది.

వన్‌డౌన్‌లో రాహుల్‌త్రిపాటి మిడిలార్డర్‌లో హెన్రిచ్‌క్లాసెన్, ఎయిడెన్ మార్క్‌రమ్, గ్లెన్‌ఫిలిప్స్ రానున్నారు. అబ్దుల్ సమద్‌ఫినిషర్‌గా వస్తాడు. బ్రూక్‌జట్టులోకివస్తేమాత్రం మార్కోజాన్సెన్‌తోపాటు వివ్రాంత శర్మపై వేటుతప్పదు. భువనేశ్వర్ కుమార్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా మాయాంక్ మార్కండే స్పిన్నర్‌గా ఆడనున్నాడు. నటరాజన్‌కు ఇంపాక్ట్‌ప్లేయర్‌గా ఉంటాడు. ఇక జట్టులో అన్‌మోల్‌ప్రీత్‌సింగ్, అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, హెన్రిచ్ క్లాసెన్, ఎయిడెన్‌మార్క్‌రమ్, గ్లెన్‌ఫిలిప్స్, అబ్దుల్‌సమద్, మార్కో జాన్సెన్, హ్యారీబ్రూక్, వివ్రాంత్‌శర్మ, ఉమ్రాన్‌మాలిక్ మయాంక్ మార్కడే భువనేశ్వర్‌కుమార్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా నటరాజన్ వ్యవహరిస్తాడు



# హిట్‌మ్యాన్ సిక్సర్ల రికార్డు

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హిట్‌మ్యాన్ రోమిత్‌శర్మ అరుదైన రికార్డుసాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌ను ముంబయి ఇండియన్స్ దూకుడుగా ఆరంభించింది. రోహిత్‌శర్మ సీజన్‌లో తొలిసారి కాన్ఫిడెంట్‌గా బ్యాటింగ్‌చేస్తున్నాడు.

పవర్‌ప్లే ముగిసేసరికి ముంబయి ఇండియన్స్ స్కోరు 61 పరుగులు దాటింది. ఈ క్రమంలోనే హిట్‌మాన్ మరోరికార్డుసాధించాడు. చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదుచేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్‌శర్మ రెండోస్థానానికి చేరాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో షమీ వేసిన చివరి బంతిని కవర్స్ దిశగా సిక్సర్‌కొట్టాడు. రోహిత్‌కు ఇది ఐపిఎల్‌లో 252వ సిక్సర్‌కావడం విశేషం. ఈనేపథ్యంలో డివిలియర్స్ 251 సిక్సర్ల రికార్డును రోహిత్ అధిగమించాడు. ఇక అత్యధిక సిక్సర్లు బాదిన జాబితాలోక్రిస్‌గేల్ 357 సిక్సర్లతో టాప్‌లో నిలిచి ఎవరికి అందనంత ఎత్తులో ఉన్నాడు.

252 సిక్సర్లతో రోహిత్‌శర్మ, 251 సిక్సర్లతో ఎబిడివిలియర్స్, 239 సిక్సర్లతో మహేంద్రసింగ్ ధోనీ టాప్‌ఐదుస్థానాల్లో ఉన్నారు. ఇక ముంబయి ఇండియన్స్ తరపున రోహిత్ శర్మ 200 సిక్సర్లు పూర్తిచేసుకుని మరో రికార్డు తనఖాతాలో వేసుకున్నాడు.

# దిగ్గజాలనుంచి ఎంతో నేర్చుకున్నా

## ఆటతీరుపై రాజస్థాన్ బ్యాటర్ యశస్వి జైస్వాల్



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌పేరే ఇపుడు క్రికెట్‌లో ఎవరినోటఅయినా వినిపిస్తోంది. అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్న ఈయువ కిశోరం కోల్‌కత్తాతో జరిగిన మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. బ్యాట్‌తో వీరవిహారం చేసాడు ఐపిఎల్ చరిత్రలో వేగవంతమైన అర్థశతకం నమోదుచేసాడు. ఇక ఆట తీరు మెరుగుపరుచుకునేందుకు కోహ్లీ రోమిత్‌శర్మ, ధోనీలాంటి దిగ్గజాలే కారణ మని చెపుతూ తన వినయవిధేయతలు కూడా చాటుకున్నాడు. నాచుట్టూ ఎంతోమంది దిగ్గజ ఆటగాల్లు ఉన్నారు. నాకు ఛాన్స్‌దొరికినపుడల్లా ధోనీభాయ్, విరాట్ భాయ్, రోహిత్ భాయ్, సంజూశాంసన్‌భాయ్, జోస్‌బట్లర్లనుంచే నేర్చుకుంటా అని చెప్పాడు. నామన సును ఎలాప్రశాంతంగా ఉంచుకోవాలి. ఎలా ఆలోచించాలి అనే విషయాలపైనే వారితో మాట్లాడతానని యశస్విచెప్పాడు. నేను ఎప్పుడూ నేర్చుకోడానికేప్రాధాన్యం ఇస్తానని, ఎక్కడ మెరుగుపడాలో అక్కడ మెరుగవుతానని, ఎలా కంట్రోల్‌లో ఉండాలోకూడా నేర్చుకుంటానని, ఈ ఆటభౌతికం కంటే పూర్తిగామనసుకు సంబంధించినదని, ఆజోన్‌లో ఉండేందుకు మనమెప్పుడూ ప్రయత్నించాలని జైస్వాల్ అన్నాడు. కాగాజైస్వాల్ ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాట్‌మన్ జాబితాలో రెండోస్థానంలో ఉన్నాడు. 575 పరుగులుచేసాడు. ఈసీజన్‌లో నాలుగుసార్లు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచన అందుకున్న ఏకైక క్రికెటర్ జైస్వాల్.



# గురువు రికార్డు సమం చేసిన చాహల్

**జైపూర్:** ఐపిఎల్ టోర్నీలో రాజస్థాన్ బౌలర్ యుజ్వేంద్రచాహల్ తన గురువురికార్డును సమంచేసాడు. ఐపిఎల్ గురవౌఐన లసిత్‌మలింగపేరిట ఉన్న ఓరికార్డును చాహల్ సమంచేసాడు. అత్యధికసార్లు అంటే ఏడుసార్లు నాలుగు వికెట్లచొప్పున తీసిన బౌలర్లలో మలింగ రెండోస్థానంలో ఉంటే కోల్‌కత్తా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో చాహల్‌ప్రదర్శనతో గురువుసరసనచేసాడు. ఐపిఎల్ చరిత్రలో అత్యధికాసర్లు నాలుగు వికెట్లు తీసిన రికార్డు కెకెఆర్ స్పిన్నర్ సునీల్‌నరైన్‌పేరిట ఉంది. ఎనిమిదిసార్లు ఆతడు నాలుగు వికెట్లుచొప్పున తీసాడు. ఈసీజన్‌లో అన్నీ అనుకూలిస్తే చాహల్‌మరో ఐదు మ్యాచ్‌లు ఆడతాడు. దీంతో చాహల్ మరెన్ని రికార్డులు బ్రేక్‌చేస్తాడో చూడాలి. చాహల్ ఫామ్‌నుచూస్తే ఈసీజన్‌లోనేఎవరికీ సాధ్యంకాని 200 వికెట్ల క్లబ్‌లోకిచేరే అవకాశం ఉంది. కెకెఆర్‌తో నిన్న జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన కెకెఆర్ చాహల్ ధాటికి నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెటన లనష్టానికి 149 పరుగులకే పరిమితం అయింది. ఈ మ్యాచ్‌లో చాహల్ 25 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. నిన్నటిమ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసిన చాహల్ క్యాష్‌రిచ్ లీగ్‌ల్లో అత్యధికవికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డుసాధించాడు. 143 మ్యాచ్‌ల్లో 187 వికెట్లు తీసాడు. ఈ సీజన్ టాప్ వికెట్‌టేకర్‌గా 12 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసి మరో రికార్డునుసాధించాడు.

# ఆసియాకప్ టోర్నీపై పాకిస్థాన్ బెదిరింపులు!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 ఆతిథ్యంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆతిథ్య హక్కులు ప్రస్తుతం పాకిస్థాన్‌వద్ద ఉండగా భారత్‌జట్టుని పాక్‌గడ్డపైకి పంపేందుకు బిసిసిఐ విముఖంగా ఉంది. దాంతో తొలుత బుజ్జగించినా పాకిస్థాన్ ఆ తర్వాత బెదిరింపులకు దిగుతోంది. చివరికి ప్రత్యామ్నాయంగా భారత్‌తో ఆడే మ్యాచ్‌లను పాకిస్థాన్‌లోకాకుండా యుఎఇలో నిర్వహిస్తామని చెప్పింద.ఇ కానీ బిసిసిఐ మాత్రం ఆసియాకప్ 2023ని పాకిస్థాన్ వెలుపలే నిర్వహించాలని పట్టుబట్టింది. ఈమేరకు ఆసియాలోని మిగిలిన క్రికెట్‌దేశాల మద్దతును కూడా కూడగట్టింది. ఆసియా క్రికెట్‌కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆసియాకప్ జరగనుండగా ఇటీవల జరిగిన ఎసిసి సమావేశంలో ఆసియాకప్ 2023ని శ్రీలంక వేదికగా నిర్వహించాలని నిర్ణయించారని వినికిడి. భారత్‌కి మద్దతుగా ఆప్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాల క్రికెట్‌బోర్డులు నిలిచాయి. దాంతో ఏకాకి అయిన పాక్‌బోర్డు ఇపుడు మళ్లీ బెదిరింపులకు దిగుతోంది. ఆసియాకప్ ఆతిథ్యాన్ని తమకు దూరంచేస్తే ఏసిసినుంచి వైదొలుగుతామని చెప్పింది. భారత్ ఆడే మ్యాచ్‌లు పాక్ వెలుపల జరిగినా పాకిస్థాన్ వర్సెస్‌నేపాల్, ఆప్ఘనిస్తాన్ వర్సెస్ బంగ్లాదేశ్, ఆప్ఘనిస్తాన్ వర్సెస శ్రీలంక, శ్రీలంక వర్సెస్ బంగ్లాదేశ్‌మ్యాచ్‌లను తమదేశంలోనిర్వహించాలని ఎసిసిని పాక్‌కోరుతోంది. కానీ భారత్‌తో జరిగే మ్యాచ్‌లను యుఎఇలో ఆడేందుకు కొన్ని దేశాలునిరాకరిస్తున్నాయి. సెప్టెంబరులో యుఎఇలో అత్యధిక ఉష్ణోగ్రతలుంటాయని వారు బెదిరిపోతున్నారు. ఈనెలలోనే ఆసియాకప్ ఆతిథ్యంపై ఎసిసి అధికారికంగా ఒకనిర్ణయం తీసుకోనుంది పాకిస్థాన్ స్పందన ఎలా ఉంటుందో చూడాలి.

# కార్ల పంపిణీల్లో 13% వృద్ధి: సియామ్

**న్యూఢిల్లీ, మే 12:** దేశీయంగా ఏప్రిల్ నెలలో ప్రయాణికుల వాహన సరఫరాలు 13శాతం పెరిగాయని వాహన తయారీదార్ల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. గతేడాది అన్ని విభాగాల్లో మెరుగైన డిమాండ్ కారణంగా వృద్ధి నమోదైందని తెలిపింది. 2022 ఏప్రిల్‌లో 2,93,303 యూనిట్ల వాహనాలు సరఫరా అవ్వగా, ఈ యేడాది ఏప్రిల్‌లో ఆ సంఖ్య 3,31,278గా నమోదైందని సియామ్ తెలిపింది. కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఈ యేడాది ఏప్రిల్‌లో 1,37,320 యూనిట్లను డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ పేర్కొంది. కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఈ యేడాది ఏప్రిల్‌లో 1,37,320 యూనిట్లను డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ పేర్కొంది. గతేడాది ఏప్రిల్‌లో ఈ సంఖ్య 1,31,995గా ఉంది. హ్యుండాయ్ కూడా 49,701 వాహనాలను సరఫరా చేసిందని తెలిపింది. టూవీలర్ విభాగంలో కూడా 15శాతం వృద్ధితో 13,38,588 యూనిట్లు డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ వెల్లడించింది. గతేడాది ఈ సంఖ్య 11,62,582 యూనిట్లుగా ఉంది. మోటార్ సైకిల్ విభాగంలో 8,39,274 యూనిట్లు, స్కూటర్ల విభాగంలో



4,64,389 యూనిట్లు సరఫరా జరిగినట్లు తెలిపింది. త్రీవీలర్ సరఫరాలు కూడా 20,987 యూనిట్ల నుంచి 42,885 యూనిట్లకు పెరిగినట్లు సియామ్ పేర్కొంది. కార్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు సంబంధించి అన్ని విభాగాల్లో డిమాండ్ కారణంగా ఏప్రిల్‌లో మెరుగైన వృద్ధి నమోదైందని సియామ్ తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన బిఎస్-4 ఫేజ్-2 నిబంధనలను అందిపుచ్చుకొనే ప్రక్రియ సాఫీగా సాగిందనడానికి సూచికగా దీన్ని పేర్కొనవచ్చునని సియామ్ అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ తెలిపారు. ఏప్రిల్ నెలలో ఈ స్థాయిలో కార్ల విక్రయాలు జరగడం ఇదే తొలిసారి అని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మేనన్ చెప్పారు.

## వాటా విక్రయానికి ఎంజీ మోటార్స్ రెడీ

**న్యూఢిల్లీ, మే 12:** ప్రముఖ వాహన తయారీ సంస్థ ఎంజీ మోటార్ ఇండియా కంపెనీలోని మెజారిటీ వాటాను విక్రయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దానికోసం దేశీయంగా వాటాను కొనేవారి కోసం ప్రయత్నాలు చేస్తోంది. భారత మార్కెట్లో 2028 నాటికి కార్యకలాపాలను విస్తరించడం కోసం రూ.5వేల కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు సిద్ధమవుతోంది.

అందులో భాగంగానే వాటా విక్రయానికి చూస్తోంది. ఇప్పటికే ఎంజీ మోటార్ ఇండియాలో వాటా కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు జెఎస్‌డబ్ల్యూ గ్రూప్, హీరో గ్రూప్, ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ వంటి సంస్థలు పోటీ పడుతున్నట్లు తెలిసింది. అయితే వాటా విక్రయానికి సంబంధించిన చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని, ఈ యేడాది ఆఖరి నాటికి ఒప్పందం పూర్తవనున్నట్లు కంపెనీ ఆశిస్తోంది. ఎంజీ మోటార్ ఇండియా మాతృ సంస్థ చైనాకు చెందిన ఎంజీ మోటార్ మూలధన నిధులను సేకరించడంలో సమస్యలను ఎదుర్కొంటోంది. భారత్-చైనా మధ్య నెలకొన్న సమస్యల కారణంగా భారత్ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను కఠినతరం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా మెజారిటీ వాటా



విక్రయానికి సిద్ధమైంది. రానున్న ఐదేళ్ల కాలంలో కంపెనీ రూ.5వేల కోట్ల పెట్టుబడి ద్వారా 2028 నాటికి యేటా వాహనాల ఉత్పత్తిని 1.2 లక్షల యూనిట్లకు పెంచాలని చూస్తోంది. దీనికి తోడు బ్యాటరీ అసెంబ్లింగ్ ప్లాంట్, సెల్ తయారీ వంటి అవసరమైన టెక్నాలజీ కోసం జాయింట్ వెంచర్లు, థర్డ్ పార్టీ తయారీ ద్వారా ముందుకు సాగాలని చూస్తున్నట్లు ఎంజీ మోటార్ ఇండియా సిఇఒ రాజీవ్ చాబా వెల్లడించారు.

## టెస్లా ఏఐ సాంకేతికతపై ఆపిల్ కో-ఫౌండర్ కౌంటర్..

**వాషింగ్టన్, మే 12:** అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌పై టెక్ ఐకాన్, ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకులు స్టీవ్ వోజ్నియాక్ తీవ్ర విమర్శలు చేశారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల విషయంలో మస్క్ విఫలమైనట్లు ఆరోపించారు. వాటిలో వినియోగించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత ప్రాణాంతకం కావచ్చని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఒక ఇంటర్వ్యూలో వోజ్నియాక్ పలు విషయాలను వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి ఎలాన్ మస్క్ చేస్తున్న ప్రయత్నాలను ఆయన కొనియాడారు. కానీ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను పరిచయం చేస్తానన్న మస్క్ వాగ్ధానం ఇంకా నెరవేర్చకపోవడంపై నిరాశను వ్యక్తం




చేశారు. '2016 నాటికి మాకు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను అందిస్తానని మస్క్ ప్రామిస్ చేశారు. దాని కోసం నేను నగదు కూడా చెల్లించాను. 50వేల డాలర్లు వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేసాను. కానీ అది ఇంతవరకు పూర్తి కాలేదు. ఆయన ఎప్పుడూ వాగ్ధానాలు చేస్తూ ఉంటారు కానీ అవి జరగవు' అని స్టీవ్ వోజ్నియాక్ వెల్లడించారు. టెస్లాకు చెందిన ఎఐ సాంకేతికత గురించి కూడా వోజ్నియాక్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆ కృత్రిమ మేధస్సు ప్రమాదకరమని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బగ్స్, తప్పులను అధ్యయనం చేయాలంటే టెస్లా కార్లను తీసుకుంటే సరిపోతుందన్నారు. ఏఐ విషయమై భయాలు ఉన్నప్పటికీ తాను కొత్త సాంకేతికతకు భయపడనని, దాని దుర్వినియోగం విషయంలోనే కన్సర్న్ ఉన్నట్లు స్పష్టం చేశారు.

# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లకు కేంద్రం ఝలక్

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, మే 12:** దేశంలో కార్యకలాపాలను కొనసాగిస్తున్న అయిదు ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌పై కేంద్ర ప్రభుత్వం కొరడా ఝుళిపించి కీలక ఆదేశాలను జారీ చేసింది. వినియోగదారుల రక్షణ చట్టం ఉల్లంఘించిన కారణంగా నోటీసులను పంపించింది. ఈ మేరకు వినియోగదారులు ఆహారం, ప్రజా పంపిణీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నోటీసులను జారీచేయడానికి గల కారణాలను వెల్లడించింది. కారు సీట్ బెల్ట్ అలారం స్టాపర్ క్లిప్‌లను విక్రయించడాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. ఈ క్లిప్స్ అన్నింటినీ తక్షణమే ఆయా సంస్థల వెబ్‌సైట్ల నుంచి తొలగించాలని వాటి యజమానులను సూచించింది. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అలాంటి వస్తువులను ఆన్‌లైన్ విక్రయించడం సరికాదని స్పష్టం చేసింది. ఇది సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించినట్లుగా భావించినట్లు తెలిపింది. ఈ మేరకు ఇ-కామర్స్ వెబ్‌సైట్లు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్, షాప్‌క్లూస్, మీషోలకు కేంద్రం ఆదేశాలను జారీచేసింది. అమెజాన్-8,095, ఫ్లిప్‌కార్ట్-4000 నుంచి 5000, మీషో-21, స్నాప్‌డీల్-1, షాప్ క్లూస్-1 అలారం స్టాపర్ క్లిప్‌ను విక్రయిస్తోన్నాయి. వాటిని వెంటనే తొలగించాలంటూ కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ చీఫ్




కమిషనర్ నిధి ఖరే ఉత్తర్వులు ఇచ్చారు. సీట్ బెల్ట్ ధరించనప్పుడు అలారం బీప్ చేసే సౌకర్యం దాదాపుగా అన్ని కార్లల్లో ఉంది. ఈ అలారం బీప్ శబ్దం రాకుండా కొన్ని ఇ-కామర్స్ వెబ్‌సైట్లు ప్రత్యేకంగా కొన్ని క్లిప్స్‌ను విక్రయిస్తోన్నాయి. వాహనదారులు వాటిని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోన్నారు. సీట్ బెల్ట్ ధరించనప్పుడు వచ్చే బీప్ శబ్దాన్ని నిలువరించేలా ఈ స్టాపర్ క్లిప్స్ విక్రయించకూడదని కేంద్రం తాజాగా ఆదేశాలు జారీచేసింది. దీన్ని వినియోగించడం వల్ల డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించకుండానే తమ ప్రయాణాలను సాగించే అవకాశం ఉందని, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు మరణాల సంఖ్యను పెంచడానికి ఇది పరోక్షంగా దోహదం చేస్తోందని కేంద్రం భావించింది. సీట్ బెల్ట్ ధరించనప్పుడు బీప్ శబ్దం రావడం వల్ల డ్రైవర్లు అప్రమత్తమవుతారని అభిప్రాయపడింది.

# ఇక నెట్‌ఫ్లిక్స్‌పైనా కేంద్రం పన్ను!

**వాషింగ్టన్, మే 12:** అమెరికాకు చెందిన నెట్‌ఫ్లిక్స్ భారతదేశంలో కూడా తన స్ట్రీమింగ్ సేవలను అందిస్తోంది. అయితే కంపెనీ ఇక్కడ పొందుతున్న ఆదాయాలపై పన్ను విధించాలని భారత దేశం కోరుతోంది. డ్రాఫ్టుఆర్డర్‌లో పన్ను అధికారులు 2021-22కిసుమారు రూ.5.50 కోట్లు ఆదాయాన్ని ఆపాదించినట్లు నివేదిక తెలిపింది. అమెరికాకు చెందిన స్ట్రీమింగ్‌సంస్థ భారత్‌లో సేవలను కొనసాగించేందుకు మద్దతుగా మాతృ సంస్థ సెకండ్‌మెంట్‌లో కొంతమంది ఉద్యోగులను, మౌలిక సదుపాయాలను ఇండియాలో ఏర్పాటు చేసింది. ఇది కంపెనీ శాశ్వత స్థాపన కిందకు వస్తుందని, పన్ను బాధ్యతకు దారితీస్తుందని ఆదాయపు పన్ను అధికారులు చెబుతున్నారు. వినియోగదారులకు ఎలక్ట్రానిక్‌కామర్స్ సేవలను అందించే ఓవర్సీస్‌డిజిటల్ కంపెనీలపై పన్ను విధించడం ఇదే తొలిసారని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు నెట్‌ఫ్లిక్స్ స్పందించలేదు. ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. 2016లో కంపెనీ ఇండియాలో తన సేవలను ప్రారంభించగా, ప్రస్తుతం దానికి 60 లక్షల మంది వినియోగదారులు ఉన్నారు. నెట్‌ఫ్లిక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సర్వీసెస్ ఇండియా 2021లో రూ.1,529.36కోట్ల స్థూలఆదాయ టోప్లర్ నివేదించింది. వినియోగదారుల స్టీమింగ్ సమయం గతంలో కంటే 30శాతం పెరిగినట్లు నెట్‌ఫ్లిక్స్ ఇండియా వైస్‌ప్రెసిడెంట్, కంటెంట్, మోనికా షెర్గిల్ ఇటీవల వెల్లడించారు. అలాగే ఆదాయం 25శాతం పెరిగింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి మళ్లాయి. అక్కడి నుంచి కొనుగోళ్ల మద్దతుతో స్థిరంగా కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 123.38 పాయింట్లు పెరిగి 61,578.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17.80పాయింట్లు పుంజుకొని 18,314.80 పాయింట్ల వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్‌ఫైనాన్స్, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఆదాయం 8శాతం పెరిగి రూ.12,494 కోట్లకు చేరింది. నికర లాభం 9శాతం పెరిగి రూ.2,831 కోట్లకు చేరింది. ఈ షేరు మాత్రం 1.42 శాతం క్షీణించి 2,975.40 రూపాయల వద్ద నిలిచింది.



# వొడాఫోన్‌కు 20 లక్షల మంది గుడ్‌బై!

**ముంబై, మే 12:** ప్రముఖ టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా నుంచి చందాదారుల వలస కొనసాగుతోంది. ఫిబ్రవరిలో ఆ కంపెనీ ఏకంగా 20 లక్షల మంది వినియోగదారులను కోల్పోయింది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ చెరి సగం చందాదారులను కైవసం చేసుకున్నాయి. ఈ మేరకు టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ ఫిబ్రవరి నెలకు సంబంధించిన గణాంకాలను విడుదల చేసింది. ఫిబ్రవరి నెలలో వొడాఫోన్ ఐడియా నుంచే 20 లక్షల మంది వినియోగదారులు చేజారిపోయారని ట్రాయ్ తెలిపింది. అదే నెలలో జియోలోకి 10 లక్షల మంది, ఎయిర్‌టెల్‌లోని 9,82,554 మంది చేరారని పేర్కొంది. అలాగే మొత్తం వైర్‌లెస్ వినియోగదారుల సంఖ్య 10 లక్షల మేరకు తగ్గారని తెలిపింది. ఇక సబ్‌స్క్రైబర్ల పరంగా జియో 37.14 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉండగా, ఎయిర్‌టెల్ 32.39 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. ఇప్పటికీ వొడాఫోన్‌కు 20శాతం మార్కెట్ వాటా ఉందని ట్రాయ్ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.